Vide : consolidated list of approved books, May 13-1953 P. 101

వ్యాకరణ వ్యాస చంద్రిక

మొదటి భాగము - 4వ ఫారము

ఛందో వ్యాకరణాలంకారములు

(1949 నం॥ ప్రభుత్వమువారి ప్రణాళిక ననుసరించి)

సామాన్య ప్రత్యేక పాఠ్యగ్రంథము

★

'ఉభయభాషాప్రవీణ'

ప్రతాప రామకోటయ్య బి. ఓ. యల్.

★

ప్రకాశకులు:

భారత్ పబ్లిషింగ్ కంపెనీ, తెనాలి.

ఎల్లవక్కలు] 1953 [మూల్యము 1—4—0

వ్యాకరణ వ్యాస చంద్రిక

నాల్గవ భాగము

ఛందో వ్యాకరణాలంకారములు

సామాన్య ప్రత్యేక తరగతులకు

(1949 వ సం ప్రభుత్వమువారి ప్రణాళిక ననుసరించి)

ఉభయభాషాప్రవీణ

ప్రతాప రామకోటయ్య బి ఓ యల్

ప్రకాశకులు

భారత్ పబ్లిషింగ్ కంపెనీ తెనాలి

1953



వ్యాకరణ వ్యాసచంద్రిక

నాల్గవ భాగము

వర్ణసమామ్నాయము

వర్ణములు

* 1 భాషింప బడునది భాష రసవృత్తిగలది వాక్కు వాక్కులలో నిండియుండునది వాఙ్మయము

* 2 భాషావాఙ్మయముల స్వరూప స్వభావములను దెలుపునది లక్షణము

* 3 వ్యాకరణము అలంకారము ఛందస్సు లోనగునవి లక్షణ భాగములు

* 4 భాషలో విన బడు ధ్వనులే అక్షరములు
అక్షర మన గా శాశ్వతముగ నుండునది యని భావము
అక్షరములు వర్ణములు సమానార్థకములు

* 5 (1) తెలు గు భాషకు వర్ణంబులు ఏఁబదియాఱు

(2) అందచ్చులు పదునాఱు

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఎ ఏ ఐ ఒ ఓ ఔ

(3) ఉభయములు మూఁడు

ఁ (ఆరనున్న) ం (నిండు నున్న) (విసర్గము)

(4) హల్లులు ముప్పదియేడు

క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ
య ర ఱ ల వ శ ష స హ ళ

[illegible]

ఇతరాంధ్రపదములు తోడ్పాటు లేక విడిగా పూర్ణముగా
ఉచ్చరింపబడి ఆవిర్భవించును.

2 స్వరములు ప్రాణములు అనునవి అచ్చులకు పర్యాయ
పదములు.

3 ఎప్పటివి అచ్చులపై అచ్చురావు

హల్లులు స్వరముల తోడ్పాటు లేక పూర్ణముగా నుచ్చరింప
బడజాలవు.

$$క = క్ + అ$$

ఇందు క్ అనునది మాత్రమే క కారము

మిగిలి అ కారము ఉచ్చారణ సౌకర్యార్థము ఈ
విధముగనే హల్లు లన్నింటిని మిగిలిన అకారమును దొలగిం
చి పొల్లులను మాత్రమే అసలు హల్లులుగ పరిగణించునది

ఙ ఞ ఱ మొదలగు హల్లులపై అకారమును సూచించు
తలకట్టు లేకున్నను అకార మున్నదనియే గ్రహింపవలయును
ఏలయన జ్ జ్ మొదలగు పొల్లు హల్లుల రూపములో
అవి లేవుకావున

(1 వ్యంజనములు ప్రాణులు అనునవి హల్లులకు నామాంత
రములు

(2 స్వరసాహాయ్యము లేక హల్లులకు సంపూర్ణోచ్చారణము
లేదు

* 8 ఉభయములు అనగా అచ్చులయు హల్లులయు అను రెంటి
యొక్క గుణములు గలిగియుండునవి

(1) అచ్చుగుణము – అచ్చుపై అచ్చు రాకుండుట
ఈ గుణము ఉభయములకు గూడ గలదు

అన గా ఎన్నడును అరసున్నపై అరసున్నగాని నిండు సున్నపై నిండుసున్నగాని విసర్గముపైవిసర్గముగానిఉండదు ఈరీతిగా ఇవి అచ్చుగుణము గలిగియున్నవి

(3) హల్లుగుణము -స్వరసాహాయ్యము లేక హల్లులు సంపూర్ణముగా నుచ్చరింప బడజాలవు ఉభయములసు అచ్చుల సాయములేక ఉచ్చరింప బడ జాలవు

కం=క్+అ+ం అచ్చుమీ దనే నిండుసున్న యున్నది క్ం-అను రూపమెపుడును ఉండదు దానిని ఉచ్చరించుట దుర్ఘటము

ఈరీతిగా అవి హల్లుల గుణము గలిగియున్నవి

(1 అరసున్నను అర్ధబిందువనియు అర్ధానుస్వారమనియు నందురు

(2 నిండుసున్నను పూర్ణబిందువనియు పూర్ణానుస్వారమనియు నందురు

అచ్చులవిభాగము

10 (1 అ ఇ ఉ ఋ ఌ ఎ ఒ-అను ఏడును హ్రస్వములు,

(2) ఆ ఈ ఊ ౠ ౡ ఏ ఓ ఐ ఔ అను తొమ్మిదియు దీర్ఘములు

3 ఎ ఏ ఒ ఓ - అను నాల్గును వక్రములు

(4) ఐ ఔ - అను రెండును వక్రేతరములు

హల్లుల విభాగము (1)

*11 (1) క చ ట త ప - అను నాఱును పరుషములు

(పరుషము లన గా కఠినమైన ఉచ్చారణము గలవి

(2 గ జ డ ద బ - అను నాఱును సరళములు

(సరళము లనఁగా మృదువైన ఉచ్చారణము గలవి

(3) ఖ ఛ ర ఠ ఫ
ఘ ఝ ఢ ధ భ } అను పదియు వర్గయుక్తాలు

(4) పరుష సరళముల కంటె ఇతరములైన హల్లు లన్నింటిని స్థిరములందురు

హల్లుల విభాగము (2

* 12 1) క మొదలు మ వఱకు నుండు వర్ణములు స్పర్శములు

ఇవి అయిదు వర్గములుగా విభాగింప బడినవి

క్ర	వర్గము	క ఖ గ ఘ ఙ
చ	వర్గము	చ ఛ జ ఝ ఞ
ట	వర్గము	ట ఠ డ ఢ ణ
త	వర్గము	త థ ద ధ న
ప	వర్గము	ప ఫ బ భ మ

2 ఙ ఞ ణ న మ - అను అయిదు అనునాసికములు

* 13 య ర ల వ - అను నాల్గు అంతస్థములు (Semi vowels)

* 14 శ ష స హ - అను నాల్గు ఊష్మములు

* 15 నకారమును ద్రుత మందురు

గమనిక - 1 బాలవ్యాకరణము నకారము ద్రుతమని తెల్పు చున్నది

2 ప్రౌఢవ్యాకరణము నన్నయరించి ఉత్వముతో గూడిన నకారమె (ను) ద్రుతము

3 ను వర్ణంబునకు ఉల్లోపము గలుగుచుండగా ద్రుత ప్రకృతిత్వము కలుగుచున్నదని ఆహోబలపండితీయము (పుట 209)

4 ద్రుతాశ్చోన - అని చింతామణి సూత్రము.

వర్ణములు

ఈ విధముగా ద్రుతమును ను అని కొందఱును న అని కొందఱును అనుచున్నారు ఉభయవాదములకు సాధక బాధకములు గలవు

ద్రుతము న అను పక్షమున నివ్వడిను లోనగు ప్రయోగంబులు సాధ్యంబులు కావు ద్రుతము ను అను పక్షమున చక్కంబడు లోనగు ప్రయోగంబులు సాధ్యంబులు కా జాలవు కావున ద్రుతము ను అనుట నిర్బాధము.

ఱ కారము

దీనిని వేఱొక వర్ణముగా పరిగణించుట యుక్తము గాదు ఇది రకార షకారముల సంయుక్తము

ఱి కారము

నూరిగారు దీనిని వర్ణసమామ్నాయమున బరిగణనము చేసి యుండలేదు ఎఱ్ఱాప్రెగడ ప్రబంధరత్నము చేసియుండలేదు అప్పకవి ఆహోబలపతి దీనిని వేఱొక్కరముగా పరిగణించి యున్నారు

పరామర్శ

ప్రశ్నలు

1 అచ్చులన నేమి? అవి ఎన్ని? ఎవ్వి?
2 ఉభయోష్ఠ్యము లెన్ని? ఎవ్వి? వాని కా పేరు వచ్చినది?
3 హల్లులన నేమి? వాని విభాగము లెన్ని? ఎవ్వి?
4 ద్రుత ప్లుత నేమి? దాని స్వరూప మెట్లుండును?
5. ఱ కారమును వర్ణాంతరముగ పరిగణింపక పోవుటకును ఱి కారమును వర్ణాంతరముగ పరిగణించుటకును గల కారణము లెవ్వి?

అభ్యాసము

క్రింది వాని యందలి పరుషస్వరములను అంతస్థలములను ఊష్మములను ద్రుతమును ఉభయోష్ఠ్యములను వెలుపరుపుడు

1 రాము డు పాఠములను చదువు చున్నా డు
2. నే నీ దినము పాఠశాలకు రా జాలను
3 వంకాయలు టెంకాయలు మాయింట గలవు
4 అయిదారు విద్యార్థులు వ్రాయుచున్నారు
5 ఈ పనిని చక్క బెట్టి పొమ్ము

సాధకము.

1 ఒక్కొక్క వాక్యమున రెండు ప్రకృతముల నుపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుము.

2. ఒక్కొక్కదానియందు మూడు అంత్యములను ఉపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుము

3 అనుజ్ఞార్థకముల నుపయోగించుచు అయిదు వాక్యములు వ్రాయుము

4. పదుమూడు పదములు నుపయోగించుచు అయిదువాక్యములు వ్రాయుము

———

2 వ పా ఠ ము

వర్ణోత్పత్తి స్థానములు Sound organs)

వర్ణములు పెక్కు స్థానముల నుండి పుట్టుచున్నవి జాగరూకతలో పరిశీలించిన ఆయా యుత్పత్తిస్థానములను మనము కొంతకుఁ గొంత గమనింప వచ్చును ఈ క్రింది పట్టికయందు ఏ యే వర్ణములు ఏ యే స్థానములందుఁ బుట్టినవో తెలుపఁ బడుచున్నవి

కంఠ్యములు Gutturals

అ ఆ క ఖ గ ఘ ఙ హ

ఇవి కంఠమునుండి పుట్టుచున్నవి అనగా కంఠసాహాయ్యముతో బలుక బడుచున్నవి

తాలవ్యములు Palatals

ఇ ఈ చ ఛ జ ఝ ఞ య శ – ఇవి దౌడల నుండి పుట్టు చున్నవి అనఁగా దౌడల సాయముచేఁ బలుక బడు చున్నవి

మూర్ధన్యములు (Cerebrals)

ఋ ౠ ట ఠ డ ఢ ణ ర ష

ఇవి అంగిలి నుండి పుట్టుచున్నవి అన గా అంగిలి సాయ ముచేఁ బలుక బడుచున్నవి

4 దంత్యములు Den a s

ఌ ఌూ త థ ద ధ న ల స –

ఇవి దంతములనుండి పుట్టుచున్నవి అన గా దంతముల సాయముచే బలుక బడుచున్నవి

5 ఓష్ఠ్యములు Lab a s)

ఉ ఊ వ ఫ బ భ మ

ఇవి ఓష్ఠములనుండి పుట్టుచున్నవి అన గా పెదవుల సాయముచే బలుక బడుచున్నవి

6 అనునాసికములు Nasa s

ఁ ఞ ణ న మ ం –

ఇవి నాసిక నుండి పుట్టుచున్నవి అన గా ముక్కు సాయ ముచే బలుక బడుచున్నవి

7 కంఠతాలవ్యములు

ఎ ఏ ఐ – ఇవి కంఠము నుండియు తాలువుల నుండియు పుట్టుచున్నవి అన గా కంఠముయొక్కయు దొడలయొక్కయు సాయముచేఁ బలుక బడుచున్నవి

8 కంఠోష్ఠ్యములు

ఒ ఓ ఔ –

ఇవి కంఠము నుండియు ఓష్ఠము నుండియుఁ బుట్టుచున్నవి అన గా కంఠముయొక్కయు పెదవులయొక్కయు సాయముచే బలుకఁబడుచున్నవి

9 దంత్యోష్ఠ్యము

వ -

ఇది దంత్యము నుండియు ఓష్ఠ్యమునుండియు బుట్టుచున్నది అనగా దంత్యములయొక్కయు పెదవులయొక్కయు సాయముచే బలుకఁబడుచున్నది

వ రా మ ర్శ

ప్రశ్నలు

1 ఫలాని వర్ణములు ఫలాని స్థానములనుండి పుట్టుచున్నవని గా దేవి ?
2 రెండు స్థానములనుండి పుట్టు వర్ణములను మూటిని దెలుపునది.
3 మూర్ధన్యములు తాలవ్యములు కంఠ్యములు - అన గా నేమి ?

అభ్యాసము

ఈ క్రింది పదములయందలి వర్ణముల యుత్పత్తిస్థానములను దెలుపునది

రాముడు దశరథుడు ఉదారహృదయము సీతాఫలము నానావిధములు
ఇక పూర్వము అరుణాచలము గరుడవాహనుడు

సాధకము

కంఠ్యములు గల రెండు పదములను ఓష్ఠ్యములు గల మూడు పదములను ఉపయోగించుము సొంత వాక్యములు వ్రాయుము

3 వ పా ర ము

కళలు - ద్రుతప్రకృతికములు :

ఆంధ్రభాషయందలి పదములు కళలనియు ద్రుతప్రకృతికములనియు రెండు విధములు

1 ద్రుత మంతమందు లేని పదములు కళలు
ద్రుతె మన గా న కారము నుకారమును.

(క) విభక్త్యంతములయందలి కళలు

* 2 డు ము వు లు కూర్చి)కై పట్టి-యొక్క సంబోధనలు కళలు

అన గా రాము డు జలము విష్ణువు వనములు రాముని గూర్చి రామునికై విద్యనుబట్టి విద్యయొక్క రాము డా మొదలగునవి

(చ క్రియల యందలి కళలు

* 3 "ని ను" అనునవి అంతమందు లేని క్రియారూపములు కళలు

1 వండుచున్నాము [ఉ బహు]

2 వండుచున్నా డు [ప్ర ఏక]
వండితిమి [ఉ బహు] వండుచున్నారు [ప్ర బహు]

3 వండితివి – వండుచున్నావు [మ ఏక]
వండితిరి – వండుచున్నారు [మ బహు]

4 వండఁడు [ప్ర ఏక] వండరు [ప్ర బహు]
వండరు [మ బహు] [వ్యతి]

(ట) అవ్యయముల యందలి కళలు

(1) లాక్షణికావ్యయము లందలివి

4	క్త్వార్థకము	వండి చేసి
	వ్యతిరేక క్త్వార్థకము	వండక చేయక
	భావార్థకము	వండుట చేయుట
	వ్యతిరేక భావార్థకము	వండమి – చేయమి

మొదలగునవి కళలు

(2) ప్రతిపదోక్తావ్యయముల యందలివి

5	1	కించిదర్థకము	ఇంచుక కొంచెము కాసంత
	2	ప్రశంసార్థకము	భళి బావురే మజ్జా
	3	ఆశ్చర్యార్థకము	ఔర ఆహా అద్దిర ఓహో

4 సంతాపార్థకము	అక్కటా కటకటా అయ్యో
5 యదార్థకము	ఎప్పుడు
6 తదార్థకము	అప్పుడు
7 సంప్రత్యర్థకము	ఇప్పుడు
8 ఆశీరాద్యర్థకము	కాక
9 కిమర్థకము	ఎది ఏది ఏమి
10 ఏవార్థకము	అ ఎ ఏ
11 ప్రశ్నార్థకము	ఎల ఏలా
12 తూష్ణీమర్థకము	ఊరక మిన్నక
13 కిలార్థకము	కద కదా కాదా

మొదలగునవి కళలు

గమనిక –చేను చేను లోనగు శబ్దముల తుదిని ను కారమున్నను
అవి ద్రుతప్రకృతికములు కానేరవు
అవి ప్రథమాంతములు కాన కళలు
ఇది ద్రుతమా ! లేక సహజమైన ను కారమా అని
కనుగొనుటకు ఒక గుర్తు గలదు
ను తీసివేసినచో అర్థము చెడినచో అది కళయై
చేను – చే (అర్థము చెడినది
ను తీసివేసినను అర్థము చెడనిచో అది ద్రుతము
పోయెను—పోయె (అర్థము చెడలేదు)

ద్రుతప్రకృతికములు

* 6 (1) ద్రుతమంతమందుఁ గలవి ద్రుతప్రకృతికములు

(2) అవసర మగుచో నుండుటయు అవసరము లేనిచో లోపించుటయు ద్రుతలక్షణము

(క) విభక్తుల యందలి ద్రుతప్రకృతికములు

* 7 (2 కళలయందు జూపిన వానిక్రంబె నితరములైనవి.
అనఁగా నిన్ నున్ లన్ చేన్ చేతన్ తోన్ తోడన్
కొఱకున్ వలనన్ కంటెన్ లోన్ లోవలన్ కిన్ కున్,
అందున్ నన్–అను ప్రత్యయాంతములు ద్రుతాంతములు

గమనిక నేను తాను – ఇవి ప్రథమావిభక్తియందున్నను ద్రుతాం
తము లే మహాకవి ప్రయోగంబులే ఇందులకు శరణ్యము
(చ క్రియా విభక్తుల యందలివి

8 (1) ఉత్తమపురుషైక వచనంబులును—
వండుచున్నాను వండితిని వండగలను వండుదును

2) భూతతద్ధర్మార్థక ప్రథమపురుషైక వచనంబులును
వండెను భూత ప్ర పు ఏక)
వండున్ వండెడున్ వండెడిన్ (తద్ధ ప్ర పు ఏక)

(3) ఆశీరాద్యర్థకములగు "ఎడున్–తన్ లును
వండెడున్ వండుతన్ మొదలగునవి ద్రుతాంతములు

(ట) అవ్యయముల యందలివి

(1) లాక్షణిక వ్యయములు

(1 శక్రర్థకము వండుచున్ చేయుచున్
(2 తుమున్నర్థకము వండన్ వండఁగన్
(3) అనంతర్యార్థకము వండుడున్ చేయుడున్
(4) చేదర్థకము వండినన్ చేసినన్
అనునవి ద్రుతాంతములు

(2) ప్రతిపదోక్తావ్యయములు —

ఇఁకన్ ఎట్టకేలకున్ వలెన్ పోలెన్ కైవడిన్ క్రమ్మఱున్,
వావునన్ పిమ్మటన్ మొదలగునవి ద్రుతాంతములు

* 10 సముచ్చయములగు "యు - ను" లతోఁ గూడిన పదములు ద్రుతాంతములు

కవియున్ - పండితుఁడున్

11 అంతాగమంబగు ను అను దానితోఁ గూడిన పదము ద్రుతాంతము

పండితు డను - కవిని మొదలగునవి

బాల వ్యాక కారక 33 34

ప రా మ ర్శ

1 ప్రశ్నలు

(1 ద్రుత మన నేమి ? 2) ద్రుతాంత మన నేమి ? 3 విధక్తులయందలి ద్రుతాంతములను వాల్గింటిని వేర్కొనుము. క్రియలయందలి కళాపదము లను మూ టిని వేర్కొనుము ప్రతిపదోక్తావ్యయముల యందలి కళలను మూ టిని వేర్కొనుము.

2. అభ్యాసము

ఈ ర్రండి వాని యందలి కళలను ద్రుతప్రకృతికములను తెలుపుము

(1) నేను పండితు డను. 2 వారియా రాము డును వచ్చుచున్నారు 3 ఇంచుక విశ్రమించి పొండు (4 నీవు వచ్చుటయు తప్పని కాకపోవుటయునా ? (5 రాముఁడు తాను పీతాలమ్మణులతోఁగూడి యడవులకుఁ బోయెను

సాధకము

కళాపద మపయోగించుచు రెండు వాక్యములను ద్రుతప్రకృతికము లుప యోగించుచు రెండు వాక్యములను వ్రాయుము

4 వ పా ర ము

సిద్ధ సాధ్య బిందువులు

* 1 బిందు వన గా నున్న అనుస్వార మనునది బిందువునకు నామాంతరము బిందు వెవుడను స్వరము (అచ్చు) ను అనుసరించియుండును శాస్త్రున అనుస్వారమను పేరు దాని కెంతయుఁ దగియున్నది అనుస్వార మనఁగా స్వరము ననుసరించి యుండునది

ఈ క్రింది వానిని గమనించునది

ం ఇది పూర్ణబిందువు (నిండునున్న)
ఁ ఇది ఖండబిందువు (అరమున్న)

* 2 పూర్ణము ఖండము అని బిందువు రెండు విధములు

ఈ క్రింది వానిని జూడుఁడు

(1 సిద్ధపూర్ణబిందువు
అన గా శబ్దము తోడనే పుట్టిన నిండునున్న
వంకర వంక డొంక
ఇందలి పూర్ణ బిందువులు శబ్దము తోడనే పుట్టుచున్నవి

(2) సాధ్యపూర్ణబిందువు
అనఁగా శాస్త్రముచే సిద్ధించిన నిండనున్న

ప్ర - చంగలువలు, వచ్చెం గంమఁడు

ఇందలి పూర్ణబిందువులు శాస్త్రముచే లభించినని ఆ బిందువుల మొదటి రూపము ద్రుతము వాని మొదటి రూపములు ( ) పూచెన్ + కలువలు (2) వచ్చెన్ + కంను డు వ్యాకరణశాస్త్రముచే నిట నిండు మున్న వచ్చినది

* 2 సిద్ధము సాధ్యము అని పూర్ణబిందువు రెండు విధములు

ఈ క్రింది వానిని జూడుడు

(1 సిద్ధ ఖండ బిందువు – పడ తి మూ క

ఇందలి ఖండ బిందువు సిద్ధము అన గా శబ్దము తోడనే స్వతస్సిద్ధముగా నున్నది

(2) సాధ్య ఖండ బిందువు

విచ్చే గమలము వచ్చే గంనుఁడు

ఇందలి ఖండబిందువు శాస్త్రముచే సిద్ధించినది స్వతస్సిద్ధము కాదు వాని మొదటి రూపము లిట్లుండును

విచ్చెన్ + కమలము వచ్చెన్ + కనుఁడు

వ్యాకరణ సూత్రముచే ద్రుతమునకు ఖండబిందువు వచ్చినది సిద్ధ సాధ్య భేదముచే ఖండబిందువు రెండు విధములు ఇవుడు బిందు వీ క్రింది విధముగ నుండునని తెలిసికొంటిమి

బిందువు



ఈ క్రింది వానిని జూడుఁడు

పడ తి – పడంతి	అర టి – అరంటి
అడ కువ – అడంకువ	కలఁగు – కలంగు

* 5 హ్రస్వము మీఁదటి ఖండబిందువు వైకల్పికముగా పూర్ణబిందువగు

ఈ క్రిందివానిని జూడుడు

చీకటి కోతి వాడు

దీర్ఘము మీఁది వానికి నిండుసున్న లేదుగదా !

* 6 దీర్ఘముమీఁద సాధ్యపూర్ణములేదు.

ఈ క్రింది వానినిఁ జూడుడు

ఏక	బహు
తేటి	తేంట్లు
కాఁడు	కాండ్లు
పూఁడు	పూండ్లు

7 సమాస పదంబునందు బహువచన సంయోగంబు పరంబగునపుడు దీర్ఘము మీఁదను సాధ్యపూర్ణ మగపడియెడు (సమాస పదం బనఁగా ఏకపదము)

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించుడు

అంబోతు (అవు + పోతు)	}	దీర్ఘము మీఁది
గోంగూర (గోను + కూర)	}	సాధ్యపూర్ణము

8 కొన్ని తెలుగు సమాసముల యందు దీర్ఘము మీఁదను వ్యవహారమున సాధ్యబిందు వగపడుచున్నది

ఈ క్రింది వానిని జాగ్రత్తగా పరిశీలింపుఁడు

అంకిలి	(క)	సంచి	(చ)
అంచే	(చే	వంట	(ట)
ముంత	గ)	రొంప	(ప)
వంగ	ఁ)	గుండి	(జ)
పురోడో	ఁ	పందు	(డ)
అందము	(	కంబము	(బ)

కైవాడవములందు పరుషపరళముల (క చ చే ట త వ
క, చ, చే, ట, త, ప, ద, బ ముందే బిందు వగవడుచున్నది

ఉదాహరణ: కైవాగవ వరుస పరళముల ముందే నిండుసున్నగాని
అరసున్నగాని యుండును
ఈ నియమమునకు విరుద్ధముగా తెలుగున "కంసాలి"
అని రూప మగవడుచున్నది కమసాలి అని యుండుట
నిర్బాధము

ఈ క్రింది వానిని చూడుడు.

సంవత్సరము	(తన్న)	సంశయము	(తన్న)
వంధ్యము	(తన్న)	సంయమము	(తన్న)

* 10 తన్నమ పదములయందు బిందువు పరుష సరళేతరముల
ముంగును ఉండును.

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది
(1) అ ట (2) ఇ క (3) చుఁడు
ఇందు అ ఇ చు అనువవి నుడి తొలిహ్రస్వములు

* 11 తెలుఁగున ఈ మూఁడు శబ్దముల (అఁట ఇఁక, చు డు)
మీ దఁ దవ్ప నుడి తొలిహ్రస్వముమీఁద అరసున్నలేదు

ఈ క్రింది వానిని గమనించునది

మడుఁగు	మడ్గు (సంయుక్త)
మూఁడుచు	మూడ్చు (సంయుక్త)

* 2 సంయుక్తాక్షరమునకుఁగాని ద్విత్వాక్షరమునకు గాని ముందు
బిందువసమాసంబున నుండదు

గమనిక (1) తలఁబ్రాలు నేసఁబ్రాలు మొదలగునవి
సమాసములు కావున బిందువున్నను తీతలేదు

(2) అమ్మ అన్న ఈ రీతిగా వ్రాయుట తప్ప పరుష సరళ ములకు ముందే బిందు వుండవలయునుగదా ద్విత్వా క్షరములకు ముందు బిందు వుండరాదుగదా ఆ రూప ములు అమ్మ అన్న అనియే యుండవలయును

వ రా మ ర్శ

1 ప్రశ్నలు

బిందువన నేమి? అనుస్వార మను నామము బిందువున కెట్లు తగి యున్నది? సిద్ధ సాధ్య బిందువు లన నేమి? అవి ఎన్ని విధములు? అవి యెవ్వి? దృష్టాంతము లిచ్చుచు వివరించునది.

అచ్చు) తెలుగు పదముల యందు బిందు వెచట నగపడుచున్నది? "సంయోగము సంహారము సంస్కృతము" ఈ రూపములు సాధు వులా? ఎందువలన?

2 అభ్యాసము .

ఈ క్రింది వాని యందలి బిందువులను నిర్ణయించి అవి సిద్ధములో సాధ్యములో వివరించునది.

( ) రాముడు పాఠశాలకు బోవుచున్నా డు (2 నీవు లెక్కలం జేసితివా?
(3) నేను పుస్తకమును జూచితి (4 నీవు పాఠముల జదివితివి
(5) కృష్ణు డు ఊరికి బోయినా డా? (6 ఆ కోతి తోటలో నడుచున్నది.

3 సాధకము

సిద్ధపూర్ణ ముపయోగించుము రెండు పదములు వ్రాయునది సిద్ధఖండ ముపయోగించుము రెండు పదములు వ్రాయునది

సాధ్యపూర్ణము సాధ్యఖండ ముపయోగించుము, నాల్గు పదములు వ్రాయునది

5వ పా ర ము

ప ద వి భే ద ము లు

తత్సమ తద్భవ దేశ్య అన్యదేశ్యములు – ఈ పదములను గు ర్తించు పద్ధతి

తత్సమము లేర్పడు రీతి

మన దక్షిణాపథమునఁ జిరకాలము నుండియుఁ దెలు గు, అరవము కన్నడము తులువ మళయాళము అను భాషలు వాడుక భాషలై మిక్కి లి ప్రఖ్యాతి వహించియున్నవి

కారణాంతరములచే సంస్కృత ప్రాకృత భాషలతో తెలు గు భాషకు సన్నిహితత్వ మేర్పడినది పెక్కు పదములు ఆ రెండు భాషలనుండియు తెలు గులోనికి వచ్చినవి ఆట్లు వచ్చుటలో కొన్ని తత్సమములుగాను కొన్ని తద్భవములుగాను రూపొందినవి

తదుపరి మహమ్మదీయులతోడను ఇటీవల ఆంగ్లేయులతోడను మన భాషకు ప్రబలమగు సంబంధ మేర్పడినది వారి భాషలగు హిందూస్థాని ఆంగ్లము అను వాని నుండి కొన్ని పదములు మన భాషలోనికి వచ్చినవి దక్షిణాపథ భాషాపదములు కొన్ని పరస్పరము కలిసి మన భాషలో వాడుకలోనికి వచ్చినవి

ఇట్లు మూ డు విధములుగా వచ్చినవి అవి అన్యదేశ్యము లుగా రూపొందినవి మన దేశమందు ప్రవాహరూపమున వాడఁబడు పదములు దేశ్యములై పెలసియున్నవి ఈ రీతిగా మన భాషయందలి పదములు పెక్కు విభేదముల నందియున్నవి

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

సంస్కృతము	తత్సమము
రామ	రాము డు
కవి	కవి
శంభు	శంభువు
సీతా	సీత
వధ్	వధించు

* 1 సంస్కృతభాషలోని పదములకుఁ దెలుఁగు విభక్తి ప్రత్యయములను శాస్త్రసమ్మతముగాఁజేర్చి వాడుచో ఆ శబ్దములు తత్సమములు

గమనిక (తత్సమము అనగా తత్ =ఆ సంస్కృతములో సమము= సమానమైనది అని భావము)

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

సంస్కృతము	తెదృవము	(వి)
తామరసమ్	తామర	[లోప]
రథ	అరదము	[ఆగమ]
అంకణమ్	అంగణము	[ఆదేశ]
శుచి	చిచ్చు	[వ్యత్యయ]

* 2 (వర్ణలోప వర్ణాగమ వర్ణాదేశ వర్ణవ్యత్యయములను శాస్త్ర సమ్మతముగ నండి తెలుగున వాడంబడు శబ్దములు తద్భవములు

గమనిక తెలుఁగు దెశమున ప్రాకృతవాఙ్మయమున కివుడంతగా వాడుకలేమి ప్రాకృతసమములు ప్రాకృతభవములు నగు తెలుగు శబ్దములను సంస్కృతభవములనుటలో తప్పులేదు కావున ప్రాకృతసమములు ప్రాకృత భవములు నిట ఉదాహరింపఁబడలేదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

పాలు పెరుగు తూర కాయ

ఈపదములు తెలుఁగుదేశమున బుట్టి ప్రవాహరూపమున వాడఁబడుచున్నవి

* 3 తెలుగు దేశవ్యవహార సిద్ధంబగు భాష ధ్యేయము

గమనిక ఆంధ్రవిషయ పురస్థాయులైన సకల
జనములకును మఱుంగు లేశంబులేక
తేటతెల్లంబుగా బల్కు మాటలెల్ల
నవని శుద్ధాంధ్రదేశ్యంబు లనఁగ బడును
[అప్పకవీయము]

ఈ క్రింది పదములను జాగ్రత్తగా గమనించునది

రావు రవర గాడి (హిందూస్థాని)
కోర్టు స్టేమను టిక్కెట్లు (ఆంగ్లపదములు)
తాయి తిరుమూర్ణము (అరవపదములు)
చిడారు (కన్నడపదము)

ఈ రీతిగా అన్యదేశ భాషాపదములు తెలుగు భాషయందుఁ జేరి కావ్యములయందు కవులచే వాడ బడుచున్నవి

4. (అన్యభాషల నుండి గ్రహింపఁబడి తెలుఁగున వాడఁబడు శబ్దములు అన్యదేశ్యములు)

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

దిన వెచ్చము, కఱకయఁడు
జీవగట్ట ప్రాణగొడ్డము
} ఇందు కేవల సంస్కృత పదములు తెలుగుపదములతో సమసించుచున్నవి

ఇవి లక్షణవిరుద్ధములైన సమాసములు అయ్యును మహాకవి ప్రయుక్తములు కావున గ్రాహ్యములు

5 మహాకవుల ప్రయోగములు లక్షణవిరుద్ధములయ్యు అనింద్య గ్రామ్యములై ప్రయోగార్హము లగుచున్నవి

6 తద్భవ దేశ్య అన్యదేశ్యములు మూఁడును కలిసి అచ్చ తెనుఁగు అనఁబడును

తత్సమములను గుర్తించుట

7 (1) ఋ ౠ ఌ ౡ ఖ ఘ ఙ ఛ ఝ ఞ
ర ఢ థ ధ ఫ భ శ ష – అను 19 వర్ణములతోఁ
గూడియుండు పదములు తత్సమములే యగును
ఋణము అంత పురము ఖగము ఘంటిక ఛత్రము
ఝంకారము మరము ఢంక అర్థము ధనము ఫలము
భావి శంప షండము—మొదలగునవి

(2) "ప్ర పరా అప సమ్ ని, అవ, నిర్ దుర్ వి అధి
ను ఉత్ పరి ప్రతి అభి, ఉప, అపి అజ్ అతి
అను ప్రాదులు మొదట నిల్చియుండు పదములు తత్స
మములే యగును
ప్రతాపము పరాఙ్ముఖము అపవాదము సమర్థన
నివాసము అవహితము నిర్గుణము దుర్వాసన
మొదలగునవి

(3) అప్రేరణంబున "ఇంచు తోఁగూడి యుండు ధాతువులు
సాధారణముగా తత్సమములే యగును
వధించు భజించు భుజించు త్యజించు – మొదలగునవి

అచ్చ తెలుఁగు పదములను గుర్తించుట

(4) ఎ ఒ ఁ చే డే ఱ – అను ఆఱక్షరములతోఁ గూడి
యుండు పదములు అచ్చతెలుఁగు పదములై యుండును
ఏట ఒగటి అరఁటి చేలి జేన్నము – మొదలగునవి

తత్సమము లేర్పడు రీతి

1 అజంతములు

ఁడు ప్రత్యయము

ఈ క్రింది రూపములు గమనింపుఁడు
రాముఁడు (అకారాంత తత్సమ శబ్దము) మహత్తు
శంభుఁడు (ఉకారాంతము మహత్తు)
మగఁడు (పుంలింగసమము–మహత్తు) అచ్చతెలుఁగు శబ్దము.

* 8 డు అనువది మహత్తులై పుంలింగములైన అకారాంత తత్సమ శబ్దంబులకును మహత్తులై ఉకారాంతములగు తత్సమ శబ్దములకును మహత్తులై పుంలింగసమములైన అచ్చులెలు గు- శబ్దములకును జేరును

ము ప్రత్యయము

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

వృక్షము (అకారాంతము - అమహత్తు - తత్సమము)
జలము (అకారాంతము - నపుంసకము - తత్సమము)
అందము (అకారాంతము - నపుంసకసమము - అచ్చులెలుగు)

* 9 ము ప్రత్యయము అకారాంతములును అమహద్వాచక ములు నగు తత్సమశబ్దములకును అకారాంత నపుంసక లింగములగు తత్సమశబ్దములకును అకారాంత నపుంసక లింగసమములైన అచ్చులెలుగు శబ్దములకును చేరును

వు ప్రత్యయము

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

గురువు (పుం లిం మహత్తు) వధువు (స్త్రీ లిం)
తరువు (పుం లిం అమహత్తు) మధువు న లిం)

* 10 ఉకారాంతములగు తత్సమ శబ్దము లకు వు ప్రత్యయము చేరును

ఈ క్రింది రూపములను గమనించువది

గురుడు - గురువు (మహత్తు
శంభుడు - శంభువు (మహత్తు

* 11 ఉకారాంతములగు మహద్వాచకంబులకు "డు" బహు శేముగా నగు.

గమనిక వు వర్ణకము రాని పక్షమున "డు" వర్ణకము వచ్చు నని భావము

ఇకారాంతములు

ఈ క్రింది రూపములను గమనించునది

కవి హరి గిరి మతి

* 8 ఇకారాంత శబ్దములకు ప్రథమైకవచన లోపంబగు

గమనిక కవులు కవిని కవులను లోనగు ప్రథమైకవచనేతర విభక్తులు మామూలుగనే విభక్తి ప్రత్యయములతో నుండునని తెలియునది

ఋకారాంతములు

ఈ క్రింది రూపములను గమనించునది

పితృ – పిత మాతృ – మాత

కర్తృ – కర్త భర్తృ – భర్త

* 13 ఋకారాంతశబ్దములు అదంతములును స్త్రీ సమంబులు నగు

గమనిక ఋకారాంతములు అదంతములై పిత మాత కర్త భర్త రూపంబులంది స్త్రీ సమంబులై ప్రత్యయములు లేక యుండును

స్త్రీ లింగములు

* 14 (1) స్త్రీ లింగముల ప్రథమైకవచనమునకు లోపంబగు

(2) నామంబుల తుది దీర్ఘమునకు హ్రస్వంబగు

సీతా – ఇది ఆకారాంతము స్త్రీ లింగము

దీని దీర్ఘమునకు హ్రస్వముగా ప్రథమైకవచనమునకు లోపముగా – సీత యని రూపము

ఇట్లే లక్ష్మి గౌరి వనిత రమ మతి – మొదలగు వాని రూపంబు లెఱుంగునది

(3) ఏకాచ్చుగల శబ్దంబులకు హ్రస్వంబులేదు

శ్రీ స్త్రీ మా – మొదలగునవి

గమనిక ఉకారాంత స్త్రీ లింగ శబ్దములకు మాత్రము 10 వ సూత్రము ననుసరించి ప్రథమైక వచన లోపము లేదని యెఱుంగునది

2 హలంతములు

* 15 (1) సంస్కృతప్రథమైక వచన తుల్యము ఆంధ్రమున ప్రాతిపదికమగును

రుక్ దిక్ మొదలగునవి సంస్కృత ప్రథమైకవచనములు ఇవి లెలు గన ప్రాతిపదికము లగును

(2) హ్రస్వముమీ ది హల్లునకు ఉత్వము ద్విత్వము నగు
రుక్ - రుకు (ఉత్వము) రుక్కు (ద్విత్వము)
దిక్ - దికు దిక్కు

(3) దీర్ఘంబుమీఁది హల్లునకు ద్విత్వము బహుళము
స్వరాట్ - స్వరాటు - స్వరాట్టు

16 'న' కారాంత శబ్దములు ప్రథమైక వచనతుల్యంబు లగు
కర్మన్ శబ్దము నకారాంతము

ప్రథమైకవచనము కర్మ ఇది ఆంధ్రమున ప్రాతిపదికము కాఁగా అజంతములకు వలెనే ప్రత్యయము చేరఁగా కర్మము అని రూపము

మహత్తగు పుంలింగంబున దేవకర్మన్ - అనునది
దేవకర్ముఁడు అగును

* 17 (1) మతుబ్ధికము ద్వితీయైకవచనాంతతుల్యం బిందు ప్రాతిపదిక యగు

శ్రీమంతమ్ - గుణవంతమ్ - ఇవి మతుప్ ప్రత్యయాంతములు

ద్వితీయైకవచనాంతములు ఇవిలెలు గున ప్రాతిపదికలగును

(2) మతుబాదికంబు తుది మకారంబునకులోపంబగు అగుచో నజంతములకువలె ప్రత్యయాదులు చేరును
శ్రీమంతమ్ – తుది మకారమునకు లోపమురాగా శ్రీమంత అగును అజంతములకువలె ప్రత్యయాదులు చేరగా శ్రీమంతుడు, శ్రీమతి శ్రీమంతము అను రూపంబులు సిద్ధించును

* 18 ఋత్విగాదులకు ప్రథమా ద్వితీయైక వచనాంతములు రెండును ప్రాతిపదికంబులగు

(1 ఋత్విక్ – ఇది ప్రథమైకవచనము ఇది ప్రాతిపదిక కాగా ఋత్విక్కు అను రూపము సిద్ధించుచున్నది

(2 ఋత్విజమ్ – ఇది ద్వితీయైకవచనము ఇది ప్రాతిపదిక కాగా అంతిమ మకారమునకు లోపమురా గా ఋత్విజు డు అను రూపము సిద్ధించుచున్నది

పరామర్శ

1 ప్రశ్నలు

ఆంధ్రభాషయందలి పదములు ఎట్టి విభేదముల నంది యున్నవి? అవి యెవ్వి? తద్భవము లెట్లు ఏర్పడుచున్నవి? జ్ఞేయములు అన్యజ్ఞేయములు అన నెవ్వి? దృష్టాంతము లిచ్చుచు వివరించునది శ్రీమంతుడు ఋత్విక్కు ఋత్విజు డు ఈరూపము లెట్లు సిద్ధించు చున్నవో తెలుపునది అచ్చు తెలు గు పదములన నెవ్వి? అనిందగ్రామ్యములను దృష్టాంతము లిచ్చుచు వివరించునది

2 అభ్యాసము .

ఈ క్రిందివాని యందలి తత్సమ తద్భవ జ్ఞేయ అన్యజ్ఞేయములను వేరి చూపునది

(1) రాముడు పాఠశాలకును నేను గృహమునకును బోవుచున్నాము
(2 ఆ రామరూపులు విరసించి మనోహరముగా నున్నవి
(3 పుస్తకములు జాగ్రత్తగా పెట్టుకొనవలయును

(4) మాయింట బాలు పెరుగు సమృద్ధిగాఁ గలవు
(5) ఋత్విజులు రాఁగానే ఈ యజ్ఞకార్యములు సెఱవేఱు జాలవు
6 టిక్కట్టు కొనక రైలుప్రయాణము చేసినచో అవమానము తప్పదు
(7 తిరుచూర్ణము నామమును నలంకరించు చున్నది
(8) గుమస్తా చేఁజేలచే పనులు సెఱవేఱుకున్నవి
(9 రాముడు రావణుని వధించెను
(10 వాడు దేవుని భజించెను

3 సాధకము

ఒక్కొక్కచాటిలో రెండు తెల్సిన పదము లుపయోగించుము రెండు వాక్యములు వ్రాయునది తద్భవపదము లుపయోగించుము రెండు వాక్యములు వ్రాయునది దేశ్యముల నుపయోగించుము రెండు వాక్యములు వ్రాయునది ఆన్యదేశ్యముల నుపయోగించుము రెండు వాక్యములు వ్రాయునది అచ్చతెలుగు పదములతో రెండు వాక్యము వ్రాయునది

6వ పారము

నామవాచకములు - విభక్త్యంత రూపములు

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగా గమనించునది

1 రాముఁడు పారములను జదువుచున్నాఁడు

2 ఆతఁడు అన్నమును భుజించుచున్నాఁడు

ఇందు ఁడు ము అనునవి విభక్తిప్రత్యయములు ఇవి వాక్యమున పదముల సంబంధమును దెలుపుచున్నవి

1 (1) నామవాచకములు గాని సర్వనామములుగాని ఇతర పదములతోఁ జేరునపుడు వాని సంబంధమును దెలుపునవి విభక్తు లనఁబడును

[2] విభక్తులయందు విధింప బడు వానిని ప్రత్యయము లం
దుగు ప్రత్యయమునకు వర్ణకము అనునది నామాం
తరమ్ము

2 తెలుఁగున విభక్తులు ఎనిమిది గలవు ఎనిమిది విభక్తుల
యందును ప్రత్యయములు విధింపఁబడి యున్నవి

అవి ఈ క్రిందఁ జూపఁబడుచున్నవి

	ప్రత్యయములు	విభక్తులు
1	డు ము వు లు	ప్రథమావిభక్తి
2	నిన్ నున్ లన్	ద్వితీయావిభక్తి
3	చేతన్ చేన్ తోడన్ తోన్	తృతీయావిభక్తి
4	కొఱకున్ కై	చతుర్థీవిభక్తి
5	వలనన్ కంటెన్ పట్టి	పంచమీవిభక్తి
6	కిన్ కున్ యొక్క లోన్ లోపలన్	షష్ఠీవిభక్తి
7	అందున్ నన్	సప్తమీవిభక్తి
8	ఓ ఓయి ఓరి ఓసి	సంబోధన ప్రథమావిభక్తి

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది
రాముఁడు (ఏక) వనము (ఏక) గురువు (ఏక)
జలమునన్ (ఏక)

ప్రత్యయములందు "డు ము వు నన్ అనునవి ఏక
వచనంబున మాత్రము వచ్చును

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది
వనములు (బహు) గురులు (బహు) నదులు (బహు)

లు వర్ణకంబు బహువచనంబున వచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

ఏక	బహు
రాముని చేతన్	రాముల చేతన్
రాముని కొఱకున్	రాముల కొఱకున్
రాముని యొక్క	రాముల యొక్క
రాముని యందున్	రాముల యందున్

* ర "డు ము వు నన్ అనునాని కంటె ఇతరము లైన ప్రత్యయములు ఏకవచన బహువచనములందు వచ్చును

గమనిక ఓ ఓయి ఓరి ఓసి అను వానియందు విశేషముకలదు తక్కిన ప్రత్యయములు పదముల తుదిని వచ్చుచుండ గా ఇవి పదముల మొదటనే వచ్చుచున్నవి

అసలివి ప్రత్యయములగునా కాదా? అను సందే హముకూడ గలదు సంబోధన ప్రథమావిభక్తిని చేర్చి వ్రాయ కొందఱు విభక్తులు ఏడనియె చెప్పుదురు అది అట్లుండె

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

నీరు నిప్పు నేల గాలి బల్ల చెట్టు పుట్ట

ఈ పదముల తుదిని ఎట్టి ప్రత్యయములులేవు ఇవి ప్రథమావిభక్తులుగనే పరిగణింప బడు చున్నవి

ఇవి స్త్రీవాచకములు కావు అను విషయమును ముఖ్య ముగా గమనింపవలయును నీరులు నిప్పులు అను రీతిగా వీనికి ప్రథమా బహువచన రూపంబులును నీటిని నీటి యొక్క నీరులయందు అనురీతిగా ద్వితీయైకవచన బహు వచనాది ప్రత్యయములు చేరిన రూపంబులును ఉండును

ప్రథమైక ప్రత్యయము లోపించి స్త్రీవాచకము లుగాక యుండు శబ్దములు స్త్రీసమము లనఁబడును

8

సంబోధన ప్రత్యయంబులు

పిలుచుటను దెలుపునది సంబోధనా ప్రథమావిభక్తి

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

(ఓయి రాము డా	ఓయి) రాము డ
(ఓ రామా	ఓ రామ
హరీ	హరి

* 8 1 సంబోధనంబున "డు" ప్రత్యయము వికల్పముగ లోపించును అగుచో పదముతుది ఉకారము అకార మగును

(2) పదము తుదినుండు అ కారమునకు ఇ కారమునకును దీర్ఘము వికల్పముగా వచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

ఓ రాములార	ఓ రాములారా
ఓ హరులార	ఓ హరులారా
ఓ సీతలార	ఓ సీతలారా

* 10 బహువచన సంబోధనము నందు పదము తుదిని "అర "ఆరా" అను నవి చేరును

* 11 సంబోధనమున పదము మొదట ఓ ఓయి ఓరి ఓసి అను వానిలో నేదైనను యథోచితముగా జేరును

(1) ఓయి అనునది పురుషుని పిలుచుట యందగు

ఓయి రాముడ

(2 ఓరి అనునది మైత్రియందును నీచపురుషుని పిలుచుట యందు నగు ఓరి రామా ఓరి దుర్మార్గు డా

(3) ఓసి అనునది మైత్రియందును నీచస్త్రీని పిలుచుట యందు నగు

ఓసి బాలా ఓసి దాసీ

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది
(స్త్రీలింగ కమల దళాక్షీరో వినవుగా – రమణిరో భృత్యులందు (స్త్రీసమ) అన్నరో

12 (1) సంబోధనంబును స్త్రీ లింగముల తుదిని రో అనునది యాగమముగా వచ్చును దీనికి హ్రస్వంబును గానం బడియెడు

(2) ఇది స్త్రీ సమంబుల మీ దను గానఁబడియెడు

ఁడు ప్రత్యయము
రాముఁడు గోవిందు డు మగ డు తమ్ము డు

13 ఁడు అనునది చేరంబగు వానిని డు మంతము లందురు
ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది.

తవ్వు గోడు

ఈ పదముల తుదినుండు డు అనునది ప్రత్యయము కాదు అవి తీసినవ్వుడు అర్థము చెడిపోవుచున్నది గాన అన గా తవ్వు గో అనునవి ప్రాతిపదికలు కావు గావున

ము ప్రత్యయము
ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

వనము పొలము
వీనికి వనమ్ము – వనంబు పొలము – పొలమ్ము పొలంబు అను రూపంబులును గలవు

* 14 ము ప్రత్యయమునకు ద్విత్వంబు కాని "ంబు" అనునది కాని విభాష నగు

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది
వనమును వనము కొఱకు వనముయొక్క

ఇందు ను కొఱకు యొక్క అనునవి ప్రత్యయములు కదా వాని ముందుండు "ము" ఆగమము కాని ప్రత్యయము కాదు తెలు గున ప్రత్యయముపై ప్రత్యయము రాదు

* 15 ము ప్రత్యయము చేరు పదములకు ము వర్ణకేతరంబైన విభక్తిపరంబగునవుడు ము వర్ణము ఆగమముగా నగు

గమనిక (1) తెలు గున ప్రత్యయమునపై ప్రత్యయ ముండదు
(2) ము వర్ణకేతరంబు (15 సూ) అగు విభక్తి యన గా ప్రథమా బహువచనము మొదలు సప్తమీ బహు వచనము వఱకు అని భావము

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

వనము – వనమ్మును – వనంబును
పొలమువలన – పొలమ్మువలన – పొలంబువలన

* 16 ము వర్ణమునకు విధించు కార్యము ము అను ఆగమ మునకు జెల్లును

గమనిక ము వర్ణకము అన గా ము ప్రత్యయము వనము–ఇందలి ము ప్రత్యయము ము ఆగమము అన గా వనమును వనమునందు – ఇందలి ము వర్ణము

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

పొలములు	పొలాలు	అచ్చు తెలు గు
పొలములన్	పొలాలన్	1 ము వర్ణమునకు లోపము
పొలమునన్	పొలానన్	2 పూర్వస్వరంబునకు దీర్ఘము
వనములు	వనాలు	తత్సమము
వనములన్	వనాలన్	1 ము వర్ణకమునకు లోపము
వనమునన్	వనానన్	2 పూర్వస్వరంబునకు దీర్ఘము

* 17 లు ల న లు పరంబగునవుడు ము వర్ణమునకు లోపం బును తత్పూర్వ స్వరంబునకు దీర్ఘంబును విభాష నగు

ఈ క్రింది రూపములన జాగ్రత్తగా గమనించునది

రామలు కవులు గురులు గురువులు పితలు మగలు స్త్రీలు

* 18 ఎల్లశబ్దములకును బహువచనమున లు ప్రత్యయముచేరును

ద్వితీయా ప్రత్యయములు

ఈ క్రిందివానిని జాగ్రత్తగా గమనించునది

సీతను వనమునన్ రాముని

* 19 ము ప్రత్యయమును విభక్తుల తుదినుండు నకారమును ద్రుతములు కావున వాని స్థానమున ద్రుతాకారములగు న్ ను ని అనువానిలో నొకటి నిల్చుచుండును

ని – ల అనునవి

రామున్ – రామునిన్ – రాములన్

రాము కొఱకున్ – రామునికొఱకున్ – రాములకొఱకున్

* 20 దుమంతముల ద్వితీయాది విభక్తి ప్రత్యయములకు ముందు ఏకవచనంబున ని అనునది వైకల్పికముగను బహువచనమునం దెల్లశబ్దములకు ల అనునది నిత్యముగను జేరును

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

మగనిని – మగనిచేత

* 21 ఉదంతములు కాని తెలుగు దుమంతములకు ద్వితీయాద్యేకవచనము పరంబగునపుడు ని అనునది నిత్యముగానగు

కొన్ని సామాన్య శబ్దముల విభక్త్యంత రూపములు

రామ శబ్దము

అకారాంతము తత్సమ మహదాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	రాము డు	రాములు
ద్వితీయ	రామునిన్ / రామున్	రాములన్

తక్కిన విభక్తులు ఊహించుకొనగను

హరి శబ్దము

ఇకారాంతము – తత్సమము మహద్వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	హరి	హరులు
ద్వితీయ	హరిన్ హరిని	హరులను

శంభు శబ్దము

ఉకారాంతము తత్సమ మహద్వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	శంభువు / శంభుడు	శంభువులు / శంభులు
ద్వితీయ	శంభువున్ / శంభున్	గురువులన్ / గురులన్

సీతా శబ్దము

ఆకారాంతము – తత్సమ మహతీ వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	సీత	సీతలు
ద్వితీయ	సీతన్ – సీతను	సీతలన్ – సీతలను

గౌరీ శబ్దము

ఈకారాంతము – తత్సమ మహతీ వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	గౌరి	గౌరులు
ద్వితీయ	గౌరిన్ – గౌరిని	గౌరులన్ – గౌరులను

వధూశబ్దము

ఊకారాంతము – తత్సమ మహతీ వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	వధువు	వధువులు
ద్వితీయ	వధువున్ – వధువును	వధువులన్ – వధువులను

పితృశబ్దము

ఋకారాంతము తత్సమ మహద్వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	పిత	పితలు
ద్వితీయ	పితన్ - పితను	పితలన్ - పితలను

మాతృశబ్దము

ఋకారాంతము తత్సమ మహతీవాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	మాత	మాతలు
ద్వితీయ	మాతన్ - మాతను	మాతలన్ - మాతలను

గోడశబ్దము

అకారాంతము - అచ్చతెలుగు - అమహద్వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	గోడ	గోడలు
ద్వితీయ	గోడన్-గోడను	గోడలన్ - గోడలను

చెట్టుశబ్దము

ఉకారాంతము - అచ్చతెలుగు - అమహద్వాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	చెట్టు	చెట్టులు
ద్వితీయ	చెట్టున్ - చెట్టును	చెట్టులన్ - చెట్టులను

వదినెశబ్దము

ఎకారాంతము అచ్చతెలుగు మహతీవాచకము

విభక్తి	ఏక	బహు
ప్రథమ	వదినె	వదినెలు
ద్వితీయ	వదినెన్ - వదినెను	వదినెలన్ - వదినెలను

కొన్ని విశేష శబ్దములు విభక్త్యంత రూపములు

తత్సమములు

ఏక	బహు
పీచుడు, పీచు	పీచులు
వృద్ధుడు, వృద్ధు	వృద్ధులు
రాహు	
రాహుడు, రాహువు	రాహువులు
భద్రువ	భద్రువలు
విధాతృడు	విధాతృలు
శైలి రో శైలిన్ రోన్	శైలులు–రోలులు ప్ర శైలాన్–రోలన్ ద్వి
గ్లా గ్లో – గ్లాలు – గ్లోలు	
విశ్వకర్మ్మడు – విశ్వకర్మ్ములు	
విశ్వకర్మ – విశ్వకర్మలు	
అశ్వత్థామ – అశ్వత్థామలు	
నిగమశర్మ – నిగమశర్మలు	
నిగమశర్మ్మడు – నిగమశర్మ్ములు	
ఆత్మ – ఆత్మలు	
ఆత్మ్మడు – ఆత్మ్ములు	

ఏక	బహు
ఆత్మము – ఆత్మములు	
గుణవంతుడు – గుణవంతులు	
గుణవంతము – గుణవంతములు	
వేధ – వేధలు	
రాజ్ఞి – రాజ్ఞులు	
భూరాజము – భూరాజములు	
ఆపత్తు — ఆపత్తులు	
ఆపద — ఆపదలు	
జగత్తు – జగత్తులు	
జగము – జగములు	
భగవంతుడు, భగవాముడు	భగవంతులు, భగవాములు
హనుమంతుడు, హనుమానుడు	హనుమంతులు, హనుమానులు
హనుమ	హనుములు
అణిమ	అణిమలు
అణిమము	అణిమములు
మనస్సు, మనసు, మనము	మనస్సులు, మనసులు, మనములు

అచ్చు తెలుగు శబ్దముల విభక్త్యంత రూపములు

ఏక	బహు	ఏక	బహు
మగడు	మగలు		
పగతుడు	పగతురు	తోమటి	తోమటులు, తోమట్లు
అల్లుడు	అల్లురు		
తేడు	తేడులు, తేండ్లు	చోటు	చోటులు, చోట్లు

పందిరి	పందిరులు పందిళులు పందిళ్ళు	గుమ్మడి	గుమ్మడులు గుమ్మళులు గుమ్మళ్లు
బండి	బండులు బండ్లు		
విల్లు	విండులు విండ్లు		
కూతురు	కూతులు		
గోడు	గోతులు		
కోడలు	కోడండ్రు		
కొడవలి	కొడవలులు కొడవళులు కొడవండ్లు కొడవండులు		

పరామర్శ

1 ప్రశ్నలు

విభక్తులవ లేమి? ప్రత్యయములవ లేమి? ప్రత్యయములందు ఏకవచనము నను బహువచనమునను ఉభయవచనములను వచ్చున వెవ్వి? స్త్రీసమంబు లవ వెవ్వి? డు మంతములవ వెవ్వి? డు ము వు అను ప్రత్యయములు ఏ యే శబ్దములకు లేదను? క్ష ను వి అనువి ఏ విభక్తియందు విధింప బడినవి? రమణిరో–అన్నరో ఇని ఏ విభక్తులు వి – ల అనువి ఎపుడు ఏ శబ్దములకు అగమములుగా వచ్చును?

2 సాధకము

తొ ల్లింది ప్రత్యయములను సరియైన విభక్తులయందు విధించి సాంతవాక్య ములు వ్రాయునది తక్కిన మహాద్వాచకములను ఆకార ఇకార ఉకా రాంతశబ్దములకును ఎల్లవిభక్తిరూపములను వ్రాయునది అచ్చులెలు గుపదము లగు తలుపు వదివె అనువాని ద్వితీయా షష్ఠీ సప్తమీ రూపములు వ్రాయునది

7 వ పా ర ము

సర్వనామములు - విభక్త్యంత రూపములు

ఈ క్రింది వాక్యములను గమనించునది

1 రాము డు చదువుచున్నా ఁడు వా డు మంచివా ఁడు సీత అలంకరించుకొనుచున్నది ఆమె గుణవంతురాలు
ఇంను వా డు అనునది రామునకును ఆమె అనునది సీతకును బదులుగా ఉపయోగింప బడినవి

1 నామవాచకములకు పునరుక్తి లేకుండుటకై వానికి బదులుగా నుపయోగింప బడు పదములు సర్వనామము లన బడును

గమనిక సర్వనామములకు సంబోధన రూప ముండదు
కొన్ని సర్వనామముల విభక్త్యంత రూపములు

నే ను

	ఏక	బహు
ప్రథమ	- నేను ఏను	మేము ఏము
ద్వితీయ	- నన్నున్ ననున్ నన్	- మమ్మున్ మమున్ మమ్ములన్

నీ వు

ప్రథమ	- నీవు ఈవు	- మీరు మీరలు ఈరు
ద్వితీయ	- నిన్ను నినున్ నిన్	- మిమ్ము మిమున్ మిమ్ములన్

తా ను

ప్రథమ	- తాను	తాము తారు తమరు
ద్వితీయ	- తన్నున్ తనున్ తన్	- తమ్మున్ తమున్

మనము "నీవు నేను" అను నర్థమున

ప్రథమ	- మనము	ద్వితీయ - మనలన్

గమనిక నా నీ తా - మన - ఇవి వాచకములచే రూపభేదంబు లందక యుండును

వాడు వగైరా (మహత్తు

	ఏక	బహు
ప్రథమ	వాడు అతడు	ఆతడు - వారు వారలు వాండ్రు
ద్వితీయ	వానిన్ అతనిన్	అతనిన్ - వారిన్ వారలన్ వాండ్రన్

అది - ఆమె మహతి

ప్రథమ	అది ఆమె	- వారు వారలు వాండ్రు
ద్వితీయ	దానిని దానిన్	ఆమెన్ ఆమెను - వారిన్ వారలన్ వాండ్రను

అది - అద్ది అమహత్తు)

ప్రథమ	అది అద్ది	అవి అవ్వి
ద్వితీయ	దానిన్ అద్దానిన్	[1] వానిన్ అవ్వానిన్
తృతీయ	దానన్ అద్దానన్	[2] వానిచేతన్

వీడు వగైరా మహత్తు)

ప్రథమ	వీడు ఇతడు	ఈతడు - వీగ వీరలు వీండ్రు
ద్వితీయ	వీనిన్ ఇతనిన్	ఈతనిన్ - వీరిన్ వీరలన్ వీండ్రన్

ఇది - ఈమె (మహతి

ప్రథమ	ఇది ఈమె	వీరు వీరలు వీండ్రు
ద్వితీయ	దీనిన్ ఈమెన్	వీరిన్ వీరలన్ వీండ్రను

ఇది ఇద్ది (అమహత్తు

ప్రథమ	ఇది ఇద్ది	ఇవి ఇవ్వి
ద్వితీయ	దీనిన్	[3] వీనిన్
తృతీయ	దీనన్	[4] వీనిచేతన్

---

1 వాటిన్ - అవి కాలుతు సాధారణముగా ప్రయోగింతురు
2. వాటిచేతన్ - అవి అసాధురూపము లని ఎఱుగునది
3 వీటిని
4 వీటిచేత } 40 4 పుటలలో చూప బడిన 1 2 3 4 రూపములు సాధువులు

ఎవ డు వగైరా (మహత్తు

	ఏక	బహు
ప్రథమ	ఎవ డు ఎవ్వ డు	ఎవరు ఎవ్వరు
	ఎవ్వా డు ఏ డు	ఎవ్వారు ఏరు
ద్వితీయ	ఎవనిన్ ఎవ్వనిన్	ఎవరిన్ ఎవ్వరిన్
	ఎవ్వానిన్ ఏనిన్	ఎవ్వారిన్ ఏరిన్

ఎవతె వగైరా (మహతి

ప్రథమ –	ఎవతె ఎవ్వరితె ఎవర్తె	ఎవరు ఎవ్వరు
ద్వితీయ –	ఎవ్వరిత ఎవర్త ఎవరిత	ఎవ్వారు ఏరు

ఏది వగైరా – అమహత్తు

ప్రథమ	ఏది ఏఁ ఎద్ది	ఏవి ఎవి ఎయ్యవి
ద్వితీయ	దేనిన్ –	* వేనిన్

అన్ని ఇన్ని ఎన్ని కొన్ని (అమహత్తు

ప్రథమ	అన్ని	
ద్వితీయ	అన్నిటిన్	బహువచన రూపంబులు
	అన్నించిన్	లేవు

అందఱు (మహత్తు + మహతి

ప్రథమ		అందఱు
ద్వితీయ	ఏకవచన రూప	అందఱిన్
	ములులేవు	అందఱన్

ఒక డు వగైరా (మహత్తు

ప్రథమ	ఒకఁడు ఒక్కఁడు	ఒకరు ఒక్కరు
	ఒకరు డు ఒక్కరుఁడు	ఒక్కండ్రు ఒకండ్రు

* "శన్" అనునది అసాధు రూపము

ద్వితీయ	ఒకనిన్ ఒక్కానిన్ ఒకరిని ఒక్కరిని	ఒకండ్రన్	

ఒకరిత వగైరా మహాతి

	ఏక	బహు
ప్రథమ	ఒకర్త ఒకతె ఒకరితె ఒకర్తె ఓర్తు	ఒకరు
ద్వితీయ	ఒకర్తను ఒకతెను ఒకరితెను ఒకర్తెను ఓర్తును	ఒకరిన్

ఒకడు వగైరా అమహత్తు

ప్రథమ	ఒకడు ఒకటి ఒండు ఒక్కఁడు	ఒకళ్లు ఒక్కరు

గొన్ని సంఖ్యావాచక విభక్త్యంత రూపములు (రెండు వగైరాలు)

అమహత్తులు		మహత్తులు
ఏక	బహు	
రెండు	రెండులు	- ఇద్దఱు
మూఁడు	మూండ్లు	- ముగ్గురు
పది	పదులు	- పదుగురు పదుండ్రు
ఇరువది	ఇరువదులు	- ఇరువండ్రు
నూఱు	నూఱులు	- నూఱుగురు
వంద	వందలు	- * 1 వందమంది
వేయి	వందలు	- వేఁగురు

"మంది" అను దానిని సాధారణముగా సంఖ్యావాచకముల కెల్ల చేర్చుట గలదు

పదిమంది, ఇరువదిమంది నూరుమంది వందమంది వేయిమంది వెయ్యి-మంది మొదలగునవి.

వరామర్శ

1 ప్రశ్నలు

సర్వనామములవ లెవ్వి ? "మనము" అను సర్వనామము ఏ సందర్భమువ
ఉపయోగపడును ?

2 అభ్యాసము

క్రింది శబ్దముల ప్రథమా ద్వితీయారూపములు వ్రాయుడు
తాన మానుమంతుడు భగవానుడు
అన్ని అందఱు ఎవరుక జగము
కళత్రము వధువు గ్లో మహిమ
రాహువు వృద్ధు, గుణవంతురాలు

3 పూరణము

గీతలు గలచోట్ల సరియైన పదములు వాడి పూర్తిచేయుడు
— ద్రోణుని కుమారుడు
— పాఠశాలకు బోవుదము

4 సాధకము

ఈ క్రింది పదములను సొంత వాక్యములయందు ఉపయోగించుపది
తాన ఎవ్వరితె అందఱును వేగుర అద్దావన్ మంది

8వపారము

ఔపవిభక్తిపదములు

విభక్తియన నేమియో మనము తెలిసికొంటిమి
ఉపవిభక్తియన గా విభక్తికి సాయముగా వచ్చునది
ఉపవిభక్తియందు విధింపబడు ప్రత్యయములు ఔపవిక్తిక
ములు అన బడును

* 1 "ఇ టి తి" అను మూడిను చొప్పవిభక్తికములు
ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది
డూపిని (డూరు + ఇ + ని జడవాచకము
నాగటిచేత (నాగ (లి) + టి + చేత)
గోతిలో (గో (యి + తి + లోన్)
అన్నిటిన్ అన్ని + టి + ని

* 2 ఇవి జడవాచకములగు నామవాచకములకు కొన్ని సర్వనామములకును ద్వితీయాద్యేకవచనంబు పరంబగు నపుడు చేరును

ఇ

ఈ క్రింది వానిని జూడుడు
ప్రథమ డూరు ద్వితీయ డూరు+ను=డూరు+ఇ+ని=డూపిని
ప్రథమ కాలు తృతీయ కాలు+చే=కాలు+ఇ+చే=కాలిచే

3 డూరు లోనగు వానికి ఇత్వంబువచ్చును

టి

ఈ క్రింది వానిని గమనించునది
ప్రథమ అన్ని ద్వి)అన్నిటిని తృ) అన్నిటిచే (చ) అన్నిటికై
తొమ్మిది చ తొమ్మిదిటికొఱకు ష)తొమ్మిదిటియొక్క

* 4 అన్ని లోనగువానికి టి అనునది అంతాగమంబగు
ఈ క్రింది వానిని గమనించునది
ప్ర) ఏరు (ద్వి ఏటిని పం ఏటివలన (స) ఏటియందు
(ప్ర) తాబేలు తృ) తాబేటిచే ష) తాబేటియొక్క

* 5 ఏరు లోనగు వానికి "టి" అనునది ఆదేశముగా వచ్చును
ఈ క్రింది వానిని గమనించునది
ప్ర) వగలు ద్వి) వగటిని (ఆదేశము)
ప్ర) వగలు (ద్వి వగలిటిని (ఆగమము)

* 6 పగలు లోనగువానికి టి అనునది పర్యాయంబున ఆదేశము గాను ఆగమముగాను జేరును

ఈ క్రిందివానిని గమనించునది

పగలు పగలిటిని – పగలింటిని

అన్ని అన్నింటిని – అన్నింటిని

* 7 హ్రస్వముమీ ది టి అనుదానికి ముందు నిండునున్న బహుళ ముగా నగు

ఈ క్రిందివానిని జాగ్రత్తగా గమనించునది

విల్లు వింటిని వింటిచే వింటిఁబోలిక

కన్ను కంటియందు కంటివలన కంటియొక్క

* 8 పదము మొదటి హ్రస్వముమీ ది టి అను దానికి ముందు నిండుసున్న నిత్యముగా నగును

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

నోరు నోటిని టి) నోటిని [ఇ]

నోరిచే ఇ నోటియొక్క [టి]

* 9 నోరు లోనగు శబ్దంబులకు ఇ టి అనునవి పర్యాయంబున రెండు నగు

"టి"

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

అట్టు అట్టు + చేత

[1] అటు + టి + చేత లోపంబున కొక్కటికిలోపము.

[2] అటిట్‌చేత ఉత్వంబునకు ఇత్వంబు

కట్టు కట్టు+వలన

[1] కటుటి వలన లోపంబున కొక్కటికి లోపము

[2] కటిటివలన ఉత్వంబునకు ఇత్వంబు

ఇట్లే గొట్టు మొదలగువానికి రూపంబు లెఱుంగునది

* 10 [1] అట్టు లోనగువానికి తి అనునది ఆగమంబగు
(2 అగుచో శేషంబున కొక్కటికి లోపంబగు
(3 అ వర్ణంబుమీ ది ఉత్వమునకు ఇత్వంబగు

ఈ క్రింది రూపములను గమనించునది

రెండు – రెండిటికి	[ఉత్వమునకు ఇత్వము]
కట్టు – కటితియందు	[ ]

* 11 టి తి అనునవి పరంబగు నపుడు ఉత్వంబునకు ఇత్వంబగు

ఏక	బహు	ఏక	బహు
ప్ర గోయి–గోతులు	(ద్వి) గోతిని –	గోతులను	
స గోతియందు	గోతులయందు		

* 12 విభక్తి పరంబగునపుడు గోయి లోనగు శబ్దంబుల తుది యచ్చు రమునకు తి అనునది యగు

గమనిక 1 ఇంతకుముందు ఇ టి అనునవి ద్వితీయాద్యేకవచనం బులు పరంబగునపుడు వచ్చినవి

2 ఇచట ప్రథమా బహువచనము పరంబగునపుడును ద్వితీయాది బహువచనంబు పరంబగునపుడును తి అను నది వచ్చుట విశేషము

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

క్రిందు – క్రిందటికి	[ఉత్వమునకు అత్వము]
మీ దు – మీ దటికి	[ ]
ముందు – ముందటికి	[ ]
రేపు – రేపటికొఅకు	[ ]
మాపు – మాపటియందు	[ ]

* 13 టి అనునది పరంబగునపుడు క్రిందు లోనగు శబ్దముల ఉత్వంబునకు అత్వంబగు

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

ప్ర గోరు తృ గోరిచేతను – గోరన్ (తృ)

ఊరు స ఊరియందున్ – ఊరన్ (స

* 14 ఔపవిభక్తికముల తృతీయా సప్తమీ విభక్తుల యేకవచన మున అన్ ప్రత్యయము తఱుచుగా వచ్చును

పరామర్శ

1 ప్రశ్నలు

ఔపవిభక్తకము లన చేమి? అవి ఎన్ని? ఎవ్వి? ఇ అనునది చేనికి వచ్చును? టి అనునది ఆగమముగా చేని వచ్చును? ఆదేశముగా చేని వచ్చును? పర్యాయంబున రెండు విధములుగా చేని వచ్చును? తి అనునది చే వచ్చును? ఆది వచ్చినపుడు జరుగు విశేషమేమి? టి తి అనునవి పరంబగునపుడు జరుగు విశేషమేమి? అన్ అనునది చేని ఎపుడు ఆదేశముగా వచ్చును?

2 అభ్యాసము

ఈ క్రింది వానియందలి ఔపవిభక్తకములను గుర్తించి అవి పరంబగు నపుడు జరుగు మార్పులను విశేషములను తెలుపునది

1 రైతు నాగటితో పొలము దున్నుచున్నాడు 2. ఎద్దు నటితిపై కాడి గలదు 3 మాపటికి నీవు తప్పక రావలయును 4 ముందుకు పోయిన గోతిలో పెనుకకు పోయిన నూతిలో పడుటకు రాముడు సిద్ధముగా నున్నాడు 5 గొడ్డుటన్ కట్టెలు కొట్టుచున్నారు 6 నీవు నిన్న ఊరలేవా? 7 ఎటి యొడ్డున నీటి కొఱకు గుంటలు త్రవ్వుచున్నారు 8. గోవిందుని కాలియంది ఫుండు పుట్టినది 9 పండ్ల వన్నిటిని నీవే తింటివా? 0 ఈ డొంకనిండ గోతులు ప్రక్కన గోతులు గలవు జాగ్రత్తగా చూచుచు పొమ్ము

సాధకము

ఔపవిభక్తకపు ఇ టి తి అనువానిని ఉపయోగించుట ఆయావాక్యములు వ్రాసి జరిగిన మార్పు ను వివరించునది ఆన్ ఆదేశముగా ఏ యే విభక్తులయందు ఏ యే శబ్దములకు వచ్చునో దృష్టాంతము లిచ్చుచు వివరించునది

---

9 వ పా ఠ ము

కా ర క ము ( )

* 1 కర్తకును క్రియకును గల యన్వయ సంబంధమును దెలుపునది కారకము

ప్ర థ మ

ఈ క్రింది పదములను జూడుడు

రాముడు శంభుడు శంభువు వనము ఇవి ప్రథమా రూపములు

"రామ శంభు వన" అనునవి క్రమముగా పై పదముల ప్రాతిపదికలు ప్రాతిపదికయందు వీనికి ఏ యర్థము కలదో ఆ యర్థమునందే ప్రథమ వచ్చుచున్నది

గమనిక ధాతువుకంటె భిన్నమైనదియు ప్రత్యయముకంటె భిన్నమైనదియు ప్రత్యయాంతము కానిదియు అర్థవంతమైనదియు నగు శబ్దము ప్రాతిపదిక మనబడును నామ మనునది దీనికి నామాంతరము

* 2 ప్రాతిపదికార్థమున ప్రథమవచ్చును

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

రాముడు పారమును జదివెను

ఇందు చదివెను అనునది క్రియ దాని నుద్దేశించి ఎవడు చదివెను అని ప్రశ్నించుకొనగా "రాముడు" అనునది జవాబు అనగా ఇట క్రియ కర్తను చెప్పుచున్న దని భావము

* 3 క్రియాపదములచే జెప్పబడు కర్త ప్రథమయందుండును.

ఈ క్రిందివాక్యమును జాగ్రత్తగా గమనించునది

పారము రామునిచే జదువ బడియెను

ఇంకు చదువ బడియెను అను క్రియ నుద్దేశించి ఏది చదువ బడియెను అని ప్రశ్నించుకొనగా పారము అను నది జవాబు ఈ వాక్యమున క్రియ కర్మమును జెప్పుచున్నది

* 4 క్రియాపదముచే జెప్ప బడు కర్మ ప్రథమ యందుండును

ఓ రాము డ ఓ హరి ఓ సీత

* 5 సంబోధనమునం బ్రథమవచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనింపు డు

రాము డు నిన్ను వచ్చెను కాలము)

నేను మూ డు మైళ్ళు నడచితిని మార్గము

* 6 కాల మార్గ వాచకములకు ప్రథమ బహుళముగావచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

(1 రాము డు రథము ఎక్కెను రథమును-జడము ద్వితీయము)

2 సీత పూవు కోసెను పూవులను-జడము ద్వితీయము)

* 7 జడంబుల ద్వితీయకు ప్రథమ బహుళముగా నగు

ద్వి తీ య

ఈ క్రింది వాక్యమును జూడు డు

రాము డు పారమును చదివెను

ఇందు క్రియ కర్తను జెప్పుచున్నది కర్మవదమైన "పారమును" అనునది ద్వితీయ యందున్నది

* 8 క్రియచేఁ జెప్ప బడని కర్మకు ద్వితీయవచ్చును

ఈ క్రింది వానిని జూడుఁడు

రాముని గూర్చి రాముని గుఱించి రాముని గుఱిచి

2 ద్వితీయా విభక్తి తుదిని కూర్చి గుఱించి గుఱిచి అనునవి ఉద్దేశార్థమున వచ్చును

తృతీయ

ఈ క్రింది వాక్యమును గమనించునది

రామునిచే పారము చదువ బడియె

ఈ వాక్యమున క్రియచే కర్మపదమైన పారము అనునది చెప్ప బడు చున్నది కర్తృపదమైన "రామునిచే అనునది చెప్ప బడుట లేదుగదా

9 క్రియచే చెప్ప బడని కర్తకు చేతన్ వర్ణకంబగు

ఈ క్రింది వాక్యములను గమనించునది

రాము డు కత్తిచే గోసెను

రాముఁడు కత్తితోఁ గోసెను

ఇందు చేన్ తోన్ అను ప్రత్యయములు క్రియాసిద్ధికి ఉపయోగపడునట్లు వాడ బడినవి

గమనిక క్రియాసిద్ధికి ఉపకరించునవి "కరణ మన బడును

* 10 "చేతన్ – తోడన్" ప్రత్యయములు కరణంబున నగు

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగా గమనించునది

అయ్యవారు విద్యార్థులతో వచ్చిరి సహార్థము

మహాత్ము డు బుద్ధునితో సమాను డు (తుల్యార్థము)

మహాత్ము డు బుద్ధునకు సము డు ( )

* 11 తోడన్ ప్రత్యయము సహార్థ – తుల్యార్థయోగంబున నగు

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

భయము తోడుత – వినయము తోడుత

* 12 యుక్త్యర్థంబున తోడకు – తోడుత వచ్చును

గమనిక యుక్తి యన గా కూడిక

ఈ క్రింది రూపంబును గమనించునది

"మున్ ద్రోణాచార్యుచే విద్య నభ్యసించిరి"

* 13 ఉపయోగంబున ఆఖ్యాతకు చేన్ ప్రత్యయంబగు

గమనిక (1 ఉపయోగమనఁగా నియమములో విద్యగ్రహించుట
2) ఆఖ్యాత యన గా నియమములో విద్యనేర్పువా డు

చతుర్థి

ఈ క్రింది వాక్యమును గమనించునది

రాముని కొఱకు జనకు డుకన్యనిచ్చెను

ఈ వాక్యము త్యాగవిషయమును దెలుపుచున్నది

గమనిక త్యాగవిషయము సంప్రదాన మన బడును

* 14 సంప్రదానంబున చతుర్థి యగు

గమనిక ప్రకృతము సంప్రదానంబున షష్టియు వా డుకలో నున్నది రామునకు)

ఈ క్రింది వాక్యమును గమనించునది

రావణు డు మరణమునకై సీతను గోరెను

ఈ వాక్యము తాదర్థ్యమును దెలుపు చున్నది

గమనిక తాదర్థ్యమన గా తదర్థము అన గా "దానికొఱకు అనుట

* 15 తాదర్థ్యమున చతుర్థి యగు

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగా గమనించునది

1 రాముఁడు రాజ్యము వలన భ్రష్టు డయ్యె (అపాయము)
2 సీత రావణుని వలన భయపడియె (భయము)
3 మహాత్ము డు హింస వలన నేవగించె (జుగుప్స)
4 నేతాజి జైలు జీవితము వలన డస్సె (పరాజయము)
5 రావణు డు ధర్మము వలన ప్రమాదపడియె (ప్రమాదము)
6 ప్రభువు ప్రజలవలనఁ గప్పము గ్రహించె (గ్రహణము)
7 మోతీలాలు వలన జవహరిలాల్ ప్రభవించె (భవము)
8 రాము డు తాటకవలన యజ్ఞమ ను రక్షించె (త్రాణము)

9 మహాత్ముడు లోకంబువలన విరమించె విరామము
10 నంద నందను డు యశోదవలన డాగె (అంతర్థి
11 రాము డు దు ఖంబువలన వారించె వారణము)

* 16 అపాయ భయ జుగుప్సాదులు ఎద్దాన నగు దానికి "వలన" వర్ణకంబగు

ఈ క్రింది వాక్యములను గమనించునది

1 (2) సీత రావణునకు భయపడియె
2 3) మహాత్ముడు హింసకు నేవగించె
3 7 మోతీలాలునకు జవహరలాల్ ప్రభవించె

(4 పై పంచమికి గొండొకచో షష్టియు నగు

ఈ క్రింది వాక్యమును జూడుడు

చలిమలవల్ల నల్లసిలు చల్లదనంబు

(3 వలన అనుదానికి వల్ల" అనునదియు నగు

ఈ క్రింది వాక్యమును గమనించునది

ప్రభవ నుండి విభవకు ఒక సంవత్సరము
మద్రాసు నుండి విజయవాడకు రెండువందల యే బది మైళ్ళు

(4 అధ్వకాల నిర్మాణంబుల ఉండి యగు

ఈ క్రిందివానిని చూడుడు

ఆది నుండి అంతరము నుండి మొదటి నుండి వెలినుండి
5 ఆది లోనగు వానికి "ఉండి" అగు

గమనిక (1 ఇట ఉండి అనునది అవ్యయము
(2 కొన్నిటి "ఉంచి" వాడుదురు అది అసాధువు

* 17 కంటె వర్ణకంబు నిర్ధారణ కగు

గమనిక నిర్ధారణ అన గా భేదగుణము గలవానిని పోల్చుట

ఈ క్రింది వానిని గమనింపుఁడు

హరిశ్చంద్రునికంటెఅన్య డుసత్యవ్రతు డులే డు అన్యార్థము)
మనకు విజయవాడకంటె ఢిల్లీదూరము దూరార్థము)
మనకు ఢిల్లీకంటె విజయవాడ సమీపము అంతికార్థము
రామాయణము కంటె ఇతరము ప్రాచీన కావ్యము లేమ ఇతరార్థము)
కాశి కంటె హిమవంతము ఉత్తరము ఉత్తరాద్యర్థము

* 18 అన్య దూర సమీప పేత రోత్త రాద్యర్థయోగమునకంటె వర్ణకంబగు

గమనిక ఇట కు వర్ణకంబు నగు

ఈ క్రింది దానిని గమనింపు ము

"పరశురామునికన్న"

* 19 "కన్న" అనునది కంటె ప్రత్యయార్థమున వచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

విద్యనుబట్టి గౌరవము గుణము)
ప్రత్యక్షమగుటం బట్టి (క్రియ
నీవు కలుగంబట్టి (అన్నంతక్రియ

గమనిక అన్ అనునది చేరుక్రియ

వండు+అన్ = వండన్ కలుగు+అన్ = కలుగన్ మొదలగునవి అన్నంతక్రియలు

* 20 హేతువులగు గుణక్రియలకు అన్నంతక్రియలకు మీద "పట్టి" వర్ణకంబగు

గమనిక ఇచట "పట్టి" కి వలన ప్రత్యయము వాడుదురు

ఈ క్రిందివానిని గమనించునది

మాయొక్క యిష్టదైవము రాము డు
మాకు నిష్టదైవము రాము డు

నాయొక్క తమ్ముడు నాకుం దమ్ముడు
మీయొక్క నెచ్చెలి మీకున్ నెచ్చెలి

* 21 సంబంధమప్టికి "యొక్క - కు" కర్ణకంబులగు

గమనిక బాలురయొక్క చదువు - ఇట్టిచోట్ల యొక్కకు "కు" వర్ణకము రాదు

ఈ క్రిందివానిని జూడుడు

నీ వేడాదికి రమ్ము నీవు మాసమునకు రమ్ము

* 22 నామంబులకు కాలావధియందు "కి కు" వర్ణకంబులగు

ఈ క్రిందివానిని జూడుడు.

కవికిన్ స్త్రీకిన్ మైకిన్

* 23 1) ఇ కారమునకును ఈ కారమునకును ఐ కారమునకును కి ప్రత్యయము వచ్చును

ఈ క్రిందివానిని జూడుడు

నాకు మీకు

2 పైవిధి నీ మీ" లకు చెల్లదు

ఈ క్రిందివానిని జూడుడు

వీరులలోపల అర్జునుడు మేటి
గోవులలో కపిల బహుక్షీర

* 24 నిర్ధారణమప్టికి "లో-లోపల" వర్ణకంబులగు

గమనిక ఒకే విధమైన జాతి గుణము క్రియ గల సమూహము నుండి వేఱువఱచుట నిర్ధారణము

ఈ క్రిందివానిని జూడుడు

రాముడు గృహము లోపల నున్నాడు
పుస్తకములు పెట్టెలో నున్నవి

* 25 లో - లోపలన్ ప్రత్యయములు సప్తమ్యర్థమున

ఈ క్రింది వానిని జూడుడు

1 ఘటమందు జలమున్నది
ఔపశ్లేషికము అనగా ఒక దాని నొకటి)
2 మోక్షమునందిచ్ఛకలదు
వైషయికము అనగా విషయ సంబంధమైనది)
3 అన్నింటియందు ఈశ్వరుండు గలడు
అధివ్యాపకము [అనగా అంతటను వ్యాపించియుండునది)
4 ఆ గ్రంథము దూరమునందున్నది దూరము)
5 ఈ పుస్తకము సమీపమునందున్నది అంతికము)

గమనిక ఔపశ్లేషిక వైషయిక అధివ్యాపకములు అను మూటిని అధికరణమందురు

* 26 1) అధికరణ దూరాంతికార్థంబుల సప్తమి యగు

ఈ క్రింది వానిని జూడుడు

ఘటంబున జలముగలదు ఘటము-ఉకారాంత జడము
మోక్షమున నిచ్ఛగలదు మోక్షము-ఉకారాంత జడము

1) ఉకారాంత జడంబునకు నవర్ణకంబగు

పరామర్శ

1 ప్రశ్నలు

కారకమనగేమి? కర్తకు తృతీయయు కర్మకు ప్రథమయు ఎపుడు వచ్చును? "లోన్ లోపలన్" ప్రత్యయములు ఏ విభక్తి? చెందినవి? ఏ విభక్తియందు నాడంబడునున్నవి? "అందున్" ప్రత్యయము ఎప్పుడు వచ్చును?

అభ్యాసము

ఈ క్రిందివాని యందలి ప్రత్యయములను గుర్తించి ఉన్నచో విశేషములను దెలుపువది

(1 నీ కొఱకు నే నిటకు వచ్చితిని
2 ఎల్లయందును గాలి కలదు
(3 జలంబున జేపలు గలవు
4 మహాత్ముడు శాయకులలో వచ్చెను
(5 బ్రహ్మను గూర్చి తపంబొనరించెను
6) నొరవేర్చితివి
7 నేను రా బట్టి రక్షింప బడితివి
8 లక్ష్మణుడు రామునకుం దమ్ముడు

సాధకము

పోషక గుటించి అను వానిని ఉపయోగించుచు రెండు వాక్యములను వ్రాయుము

10వ పాఠము

కారకము (2)

1 కర్తకును క్రియకును గల యన్వయ సంబంధమును దెలుపునది కారకము

2 కర్తృకారకము కర్మకారకము కరణకారకము సంప్రదాన కారకము అపాదానకారకము అధికరణకారకము అని కారకము ఆఱు విధములు

గమనిక వీనిని పూర్వ పాఠమున గుర్తించి యుంటిమి

ఈ క్రింది వాక్యములను గమనించునది

గాలి చల్లగా వీచెను

ఇందలి పదములను క్రింది విధముగా మార్పుగ

1 చల్లగా గాలివీచెను
2 గాలి వీచెను జల్లగా
3 వీచెను గాలి చల్లగా
4 వీచెను జల్లగా గాలి
5 చల్లగా వీచెను గాలి

గమనిక వాక్యార్థమును ప్రజాశింప జేయుచు పదము లెట్టులైనఁ బ్రయోగింప బడవచ్చును

* 3 1 పూర్వపరవినష్టతలేక వాక్యమునం దెల్లపదములు వలసినట్లు వాక్యార్థమ ను ప్రకాశింప జేయుచు ప్రయోగింప బడ దగు

ఈ క్రింది వానిని గమనించునది

1 ఆమె ముఖము చంద్రునివలె నున్నది
2 సీత శిరోజములు త్రాచులట్లు మెఱయుచున్నవి
3 పుస్తకమేని కలమేని తెత్తునని రాము డు చెప్పెను

ఇందలి "వలె అట్లు ఏని అను వానిని ఇష్టము వచ్చినట్లు ప్రయోగింపరాదు

2 వలె లోనగు పదము లు తమ తమ యర్థం బేపదములతో సంబంధించియుండునో ఆ పదములయొద్దనే ప్రయోగింపఁ బడవలయును

ఈ క్రింది వాక్యములను జూడుడ

వీన గు గుఱ్ఱము నడచెను

దీనిని క్రిందిరీతిగా మార్చనగును

1 గుఱ్ఱము వీనఁగు నడచెను
2 నడచెను గుఱ్ఱము వీను గు

ఇట్లు మార్పనగును కాని
గుఱ్ఱము నడచెను ఏను గు - అను రీతిగా మార్పరాదు

* 4 1) * కర్తల మధ్య క్రియ ప్రయోగింపరాదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించుడి

కృష్ణు డు ఆలమందలను కాయుచున్నా డు
రామకృష్ణులు యమునాతీరమున ఆటలాడుచున్నారు.
సీత పారము చదువుచున్నది
సీతా రుక్మిణులు ఆడుచున్నారు

* 5 కర్తననుసరించి క్రియయు నాయావాచక పురుష వచనముల యందుండును

గమనిక ఇది కర్త్రర్థక ప్రయోగమున జరుగు సంగతి

ఈ క్రిందివాక్యమును గమనింపు డు

రాము డు తానును సీతయు ఱుక్మిణు దును అడవుల కేగెను

* 6 ఏకవచనకర్త లనేకము లున్నను తాను శబ్దమున్నచో క్రియ ఏకవచనమునందుండును

ఈ క్రింది వాక్యములను జూచుడి

గుఱ్ఱములు సారథులు రథములు వచ్చెను
గుఱ్ఱములు రథములు సారథులు వచ్చిరి
రథములు సారథులు గుఱ్ఱములు వచ్చెను

* 7 మహద్వాచ కాదులగు కర్తృపదములు రెక్కలున్నను తుది కర్తృపదము ననుసరించి క్రియ యుండును

వ్యవధానంచ సాధుస్యాత్ కారకాద్యంత భాగయో మధ్య భాగే తత్ప్రయోగోవ సాధు వ్యాదయుంగమ - అథర్వణకారిక

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగ గమనించుడు

1 వాడు నీవు నేను పోవుచున్నాము (ఉ వు బహువచనం)

2 వాడు నీవు వచ్చితిరి మ వు క్రియ బహు

3 రామలు రంగలు వచ్చిరి ప్ర వు క్రియ బహు

* 8 వాక్యమున ప్రథమ మధ్యమోత్తమ పురుషకర్తలు నిషేధము ప్రథమ పురుష కర్తకంటె మధ్యమపురుష కర్తయు మధ్యమ పురుష కర్తకంటె ఉత్తమపురుష కర్తయు బలీయముగా నుండును

ఈ క్రింది వానిని గమనించుడు

నీవు పండితుడవు – మీరు పండితులరు

నేను పండితుడను – మేము పండితులము

* 9 1) "నీ-నా" విశేషణంబులకు ఏకత్వంబున "వు ను" లును బహుత్వంబున "రు ము" లును అంతాగమంబులు ప్రాయికంబుగ నగు

2 ఈ ఆగమంబులు పరంబగునపుడు ఉకారమునకు అకారము వచ్చును

ఈ క్రింది వానిని జూడుడు

నీవు కవివి నేను కవిని

* 10 ఇకారంబు మీది "ను వు" అనునవి "ని వి" అగు

ఈ క్రింది వాక్యమును జూడుడు

రామునిచే రావణుడు చంప బడియె ద్రోహి

ఇందు రావణుడు ద్రోహి అనునవి అన్యోన్యాన్వయము కలవి వాని మధ్య చేంప బడియె" అనునది వచ్చినది కాన ఇందు అసత్తులేదు

1 అన్యోన్యాన్వయముగల పదార్థముల మధ్య ఇతర పదార్థములు లేకుండుటయే ఆసత్తి

ఈ క్రింది వాక్యమును జూడుము

రాముడు అగ్నిచే దడుపుచున్నాడు
అగ్నిచే "తడపుట" దుర్ఘటము
ఈ వాక్యమున పదార్థ పరస్పర సంబంధము తెలిసినది కాన ఇందు యోగ్యత లేదు
(2) పదార్థ పరస్పర సంబంధము యోగ్యత

ఈ క్రింది వానిని జూడుము

రాముడు దున్నుచుండ ( )
అను నపుడు తరువాత నేమి చేసెనను అపేక్ష కలుగును తరువాత మాట లట్టి ఆపేక్షను తీర్చునట్టివిగా నుండవలయును
"సీతను వెదకెను అనుచో అపేక్ష తీరును
3 అపేక్షా బంధమే ఆకాంక్ష

* 12 వాక్యమునందలి పదములు వాక్యార్థమును ప్రకాశింపఁ జేయుచు విషయగ్రహణమునకు భంగము కలుగ నీయక ఆసత్తి యోగ్యత ఆకాంక్ష అనునవి కలిసి శోభిల్లుచుండవలయును

వ రా మ ర్శ

1 ప్ర శ్న లు

కారక మెన్ని విధములు ? అవి యెవ్వి ?

వాక్యమున నేయే పదములను పూర్వపద విభక్తిలేక యుపయోగింపరాదు ? వాక్యమున క్రియాపదమును ఎచట నుపయోగింపరాదు ? ఏకవచన కర్తలలో నైన పదమున్నప్పుడు క్రియ ఎట్లుండవలయును ? ప్రథమ మధ్యమోత్తమ పురుష కర్తలందు బలీయంబు లెవ్వి ? అనంత యోగ్యత ఆకాంక్ష అవ నేమి ?

2 అ భ్యా స ము

ఈ క్రింది వాక్యముల యందలి క్రియలను గుర్తించి విశేషణములను తెలుపునది

ధర్మజు డు తానును ద్రౌపదియు అడవుల కేగెను
2 గొల్లలు మేకలు కాపరులు వచ్చిరి
3 గుఱ్ఱములు యోధులు వచ్చిరి
4 రాము డు నేను కృష్ణు డు వచ్చితిమి
5 రంగడు భీము డు నీవు వచ్చితి

3 సా ధ క ము

ఏకవచన కర్తలలో తాను శబ్దము నుపయోగించి ఒక వాక్యమును వ్రాయుము వది వలె ఏవి ఆట్లు అనువాని నుపయోగించుము మూడు వాక్యములు వ్రాసి వానిని ఆ పదములనుండి మార్చరాదనుటను విహాయించుము

---

11 వ పా ఠ ము

క్రియ – వివిధరూపములు – క్ష్యార్థకరూపములు

సకర్మకములు – అకర్మకములు

ఈ క్రింది పదములను జూడుడు

వచ్చు పోవు తిను కొను

ఈ పదములు పనులను తెలుపుచున్నవి గదా

ఇవన్నియు ఉకారాంతములు

* 1 పనినిబోధించు పదములు క్రియలు

* 2 తెలుగు భాషలోని ♦ ధాతువులెల్ల ఉకారాంతములై యుండును

♦ ధాతువులు క్రియలు అనువి పర్యాయపదములు అయినను వ్యవహారమున నించు భేదించుచున్నవి పదిని చెలుప ప్రకృతి మాత్రము ధాతువనియు క్రియావిభక్తి ప్రత్యయములు లోనగు వానితో గూడినది క్రియ యనియు వ్యవహారము

ఈ క్రింది వానిని గమనించుడు

వండు పోవు చదువు దేశ్యములు

* 3 వండు లోనగునవి దేశ్యధాతువులు

ఈ క్రిందివానిని జూడుడు

అప్పించు అర్పించు గడించు ఘటించు

* 4 అప్పించు లోనగునవి తద్భవధాతువులు

ఈ క్రిందివానిని జూచునది

రక్షించు భక్షించు పోషించు

* 5 రక్షించు లోనగునవి తత్సమధాతువులు

సకర్మకములు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనింపుడు

1 రాముఁడు అన్నము దినుచున్నాడు

2 భీముడు పారమును జదువుచున్నాడు

ఇందు తిను చదువు అను క్రియలు వాక్యాన్వయమును పూర్తి చేయుటకు "అన్నమును" పారమును అను కర్మలను గోరుచున్నవి

6 కర్మమును గోరు క్రియలు సకర్మకము లన బడును

ఈ క్రింది వాక్యములందలి క్రియలను గమనించునది

అకర్మకములు

1 రాముడు మదరాను పోయెను

2 నేను గృహమున నుంటిని

ఇందు "పోవు ఉండు అను క్రియలు కర్మములను అపేక్షింపకయె వాక్యాన్వయమును పూర్తిచేయుచున్నవి

* 7 కర్మమును గోరని క్రియలు అకర్మకములు

స మా ప క ము లు

ఈ క్రింది వాక్యములను గమనించునది

సీత పూవులు కోయుచున్నది
వంతులుగారు కథలు చెప్పుచున్నారు

ఇందు కోయుచున్నది చెప్పుచున్నారు క్రియలు పూర్తిగా ముగియనట్లు తెలుపుచున్నది

* 8 క్రియలు పూర్తిగా ముగియనట్లు తెలుపునవి సమాపక క్రియలనబడును

అసమాపకములు (క్రియాకాంక్షములు)

ఈ క్రింది వానిని గమనింపుడు

రాముడు భుజింపక బడికిపోయెను)

ఇందు రాముడు భుజింపక అనుటతోడనే ఏమి జరిగెను? అను ప్రశ్నమురాగా "పోయెను అనునది జవాబగుచున్నది కావున భుజింపక అనునది అసమాపక క్రియ వాక్యాన్వయమును పూర్తిచేయుటకు ఇది క్రియను గోరుచున్నది కాగానిది క్రియాకాంక్ష సమాపక మనబడును

* 9 వాక్యాన్వయమును పూర్తిచేయుటకు క్రియనుగోరు నసమాపక క్రియలు క్రియాకాంక్షాసమాపకము లన బడును

సమాపకము (నామాకాంక్షములు)

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనింపుడు

పరుగెత్తు (రాముడు పడియె)

ఇందు "పరుగెత్తు" అనుటతోడనే పరుగెత్తు వాడెవడు? అను ప్రశ్నమురాగా రాముడు అనునది జవాబగుచున్నది కావున పరుగెత్తు అనునది అసమాపకము వాక్యాన్వయమును పూర్తిచేయుటకు ఇది నామమును గోరుచున్నది ఇది నామాకాంక్ష సమాపకం బన బడును

* 10 అన్వయమును పూర్తిచేయుటకు నామమును గోరునది నామాంతో సమాపకమన బడును

గమనిక సమాపకక్రియలు ఈ క్రింది విధముగా రూపములనందు చుండును

ఈ క్రిందివాక్యముల గమనించునది
నీవు ఈ పుస్తకము చదువుము
మీరు ఆ లెక్క చేయుడు

* 11 (1) ఒక పనిని జేయుమని ప్రార్థించునట్లుగాని ఆజ్ఞాపించునట్లుగాని యర్థమిచ్చుక్రియలు ప్రార్థనాద్యర్థకము లన బడును

(2 ప్రార్థనాద్యర్థకమునందు ఏకవచనమున ము ప్రత్యయమును బహువచనమున డు ప్రత్యయమునగు

ఈ క్రింది వాక్యములను గమనించునది
మన మీ పారము చదువుదము
మనము మద్రాసు పోవుదము

ఇందు నీవు నేను గలసి పనిని చేయుద మనుట లో చున్నది

* 12 నీవు నేను గలసి పనిచేయుదమను నర్థమిచ్చు క్రియలు ఉభయ ప్రార్థకార్థక క్రియ లన బడును

ఈ క్రింది వానిని జూడుడు

దేవుడు మిమ్ము రక్షించు గాత (ఆశీస్సు)
మీకు నరకమయ్యెడున్ (శాపము)
దేవుడు మీకు ప్రత్యక్షమగు గాక (ప్రార్థనము)
నీవు పారమును చదువునది (విధి)

* 13 ఆశీర్వదించునట్లుగాని శపించునట్లుగాని ప్రార్థించునట్లుగాని విధించునట్లుగాని అర్థమిచ్చు క్రియలు ఆశీరాద్యర్థకము లన బడును

గమనిక అసమాపకక్రియలు ఈ క్రిందివిధముగా రూపము లందు చుండును

అసమాపకములు - నామవాచకాంశములు(వ్యయాలు)

ఈ క్రింది వాక్యముల యండలి క్రియారూపములను గమనించునది

వండుచున్న రాము డు

* 14 ధాతువునకు ఉన్న చేర్చినచో వర్తమాన ధాతుజ విశేషణము సిద్ధించును

ఈ క్రిందివానిని జూడు డు

వండినవా డు చదివినవా డు

* 15 "న చేర్చినచో భూతకాల ధాతుజవిశేషణము సిద్ధించును

గమనిక వండు + ఇన = వండిన

ఈ క్రింది రూపములను గమనించునది

వండ గలవా డు చదువ గలవా డు

* 16 గల చేర్చినచో భవిష్యదర్థక ధాతుజవిశేషణము సిద్ధించును.

ఈ క్రింది రూపములను గమనించునది

వండువా డు వండెడువా డు వండెడివా డు

* 17 1 తద్ధర్మార్థక ధాతుజ విశేషణము
ధాతురూపమునకే యుండును [వండ]

2 వెండియు ధాతువునకు "ఎడు" "ఎడి"
అనునవి చేర్చినను సిద్ధించును
వండ + ఎడు = వండెడు
వండు + ఎడి = వండెడి

క్రియాకాంక్షములు

1 ఈ క్రింది రూపములను జూడు డు
రాము డు అన్నము తిని ఒడికి పోయెను
నేను పాఠము చదివి లెక్కలు చేయుచున్నాను

ఈ వాక్యమున చదువుటయు చేయుటయు అను రెండు పనులు జరుగు చున్నవి ఈ రెండు పనుల లో "చదువుట అనునది ముందు జరిగినది చేయుట అనునది తరువాత జరిగినది కాన దానికి ఇ అనునది పరము కాగా, చదువు + ఇ = చదివి అను రూపము సిద్ధించు చున్నది ఈ రెండు పనులకును కర్త నేను అనునదియే

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

రాముడు చేసి కొట్ట బడి రావణు డు మడిసె

ఇందు రెండు క్రియలు గలవు కొట్ట బడుట మడియుట" అనునవి అందు కొట్ట బడుట ముందు జరిగినది కాబట్టి దానికి "ఇ అనునది పరముకా గా కొట్ట + బడు + ఇ = "కొట్ట బడి అను రూపము సిద్ధించును

ఇందు కొట్టు ధాతువునకు రాముడు చేసి కర్త

మడియు ధాతువునకు "రావణు డు కర్త

అయ్యును కొట్ట బడుటకును మడియుటకును రావణు డు ఆశ్రయము ఈ క్రియలకు కర్తలు వేఱుగా నున్నను ఆశ్రయ మొకటియే

* 18 1 ఏకాశ్రయంబులగు క్రియల లో పూర్వాకాలికం బగు దానికి ఇ వర్ణకంబగు

2 ఇదియె క్త్వార్థకంబు నా బడు

ఈ క్రింది వానిని గమనించునది

సీత పనిచేయక తిరుగుచున్నది

ఇందు "చేయక అనునది "చేసి అను దాని వ్యతిరేకార్థమును బోధించుచున్నది అందుచే ఇది వ్యతిరేకక్త్వార్థక మన బడు చున్నది

గమనిక చేయు + అక = చేయక

* 19 "అక అనునది చేరుటచే వ్యతిరేకక్త్వార్థకము సిద్ధించుచున్నది.

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

చేయు + చున్ చదువు + చున్

* 20 శత్రర్థకంబున చున్ అగు

ఈ క్రింది వానిని గమనించునది

వండన్ వండ గన్ వండ గాన్

వండు + అన్ = వండన్ వండు+అన్+కన్=వండగన్

వండు + అన్ + కాన్ = వండ గాన్

* 21 తుమున్నాద్యర్థకంబున "అన్ కన్ కాన్" అనునవి అగు

గమనిక తుమున్నాద్యర్థకము ఆనంతర్యార్థ బోధకంబు నగు

ఈ క్రింది వానిని జూడు డు

వండు + డున్ చేయు + డున్

* 22 ఆనంతర్యంబున డున్ అగు

గమనిక చేయుడున్ అనగా చేసిన యనంతరము అని అర్థము

ఈ క్రింది వానిని జూడు డు

వండు+ఇనన్=వండినన్ చదువు+ఇనన్=చదివినన్

* 23 చేదర్థంబున ఇనన్ అగు

గమనిక వండినన్ అన గా వండినచో అని అర్థము

ప రా మ ర్శ

1 ప్రశ్నలు

తెలుగు ధాతువులు ఉకారాంతములై యుండును" అనుదానిని దృష్టాంతము లిచ్చుము సమర్థించువది దేశ్య ధాతువులు నాల్గింటిని తత్సమ ధాతువులు నాల్గింటిని వ్రాయునది సకర్మకక్రియలవ నెవ్వి ? అకర్మక క్రియలవ నెవ్వి ? దృష్టాంతము లిచ్చుము వివరించువది నామ కాంతములవ చేమి ? రెండు దృష్టాంతము లిచ్చునది క్రియాకాంతము లవనేమి ? రెండు దృష్టాంతము లిచ్చువది ఆకారాద్యర్థక ప్రార్థనార్థక ములను వివరించుము ఒక్కొక్కదానికి దృష్టాంతము లిచ్చువది క్త్వార్థ

కము వ్యతిరేకక్రియార్థకములన నెవ్వి ? "అనంతరార్థకము తుమున్నార్థక కము" అను వానిని దృష్టాంతము లిచ్చుచు వివరించుటది.

2 అభ్యాసము

ఈ క్రింది వానియందలి సకర్మకములను అకర్మకములను నామాఖ్యాంత ములను క్రియాఖ్యాంతములను గుర్తించుటది

చదువుచున్న రాముడు పరుండెను

2 నేను చదివి విద్రించితిని

3 నీవు పాఠములను జదివితివా ?

4 రాముడు చదువ గా కృష్ణు డు సంతసించెను

5 సూర్యు డు ఉదయించుడు గమలములు వికశించును

3 సాధకము

కర్తను క్రియ లుపయోగించి రెండు వాక్యములను కర్మక్రియల నుపయో గించి రెండు వాక్యములను తద్భవ క్రియల నుపయోగించి రెండువాక్య ములను వ్రాయునది

---

12 వ పా ఠ ము

భూత భవిష్యద్వర్తమాన కాలములు

తద్ధర్మకాలము

గమనిక సమాపక క్రియలు కాలముచే రూపభేదము నందుచుండును

ఈ క్రింది వాక్యమును గమనించునది

1 రాము డు పాఠము చదువుచున్నా డు

2 గోవిందు డు లెక్కలు చేయుచున్నా డు

ఈ వాక్యములు చెప్ప బడు సమయమున చదువుట చేయుట అను పనులు జరుగుచున్నవనియు ఇంకను ముగియ లేదనియు భావము

* 1 (1) అప్పటికి ముగియకుండునది వర్తమానము
2) దీనిని లట్టందురు

ఈ క్రింది వాక్యను లను గమనించునది
రాము డు పారము చదివెను సీత వండెను

ఈ వాక్యములు చెప్పుటకు ముందే చదువుట వండుట" అను పనులు ముగిసినవనియు అప్పటికి జరుగుట లేదనియు భావము

* 2 (1 పూర్వముండి అప్పటికి లేకుండునది భూతకాలము
(2 దీనిని లిట్టందురు

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగ గమనించునది
(1 రాము డు పారము చదువ గల డు
2 సీత వండ గలదు

గమనిక చదువు + అన్ + గల డు = చదువ గల డు

ఈ వాక్యములు చెప్ప బడు సమయమునగాని చెప్పుటకు మందుగాని చదువుట వండుట అను పనులు జరిగి యుండుట లేదనియు ఇక మందు జరుగ గలవనియు భావము

* 3 (1 అప్పటికి బుట్టకుండునది భవిష్యత్తు
2 దీనిని లృట్టందురు

ఈ క్రింది వాక్యమును గమనించునది
భూమి తిరుగును

భూమి ఇంతకుముందు తిరుగుచుండెననియు ఇపుడు తిరుగు చున్నదనియు ఇకముందు తిరుగ గలదనియు భావము

* 4 1 పై మూడు కాలములకన్న వేఱయ్యు ఆ కాలముల ధర్మములయం దుపయోగింపఁ బడునది తద్ధర్మాద్యర్థక మన బడును

2 దీనిని లాట్టందురు

గమనిక పై సూత్రము నందలి ఆది శబ్దముచే ఈ క్రిందివి గ్రహింప నగు

ఈ క్రింది వాక్యమును జూచునది
కుమ్మరి కుండలు చేయును
(3 ఇయ్యది సందర్భోచితముగ భూత భవిష్యద్వర్తమగు ధర్మము కావున తద్ధర్మ మనఁబడును

ఈ క్రింది వాక్యమును జూచునది
నీరు పల్లమునకు ప్రవహించును
ఇది స్వభావమును దెలుపుచున్నది
(4 స్వభావమును దెలుపునది తచ్ఛీల మన బడును

ఈ క్రింది వాక్యమును జూడు డు
రాము డివు డిచటికి వచ్చును
ఇది ఊహను దెలియంజేయుచున్నది
(5) ఊహను దెలుపునది సంభావన

ఈ క్రింది వాక్యమును గ్రహించునది
నీవు వత్తువా ! రావా !

ఈ వాక్యము ప్రశ్నమును దెలుపుచున్నది
6 ప్రశ్నమును దెలుపునది సంప్రశ్నము

ఈ క్రింది వాక్యమును జూచునది
భూమి గుండ్రముగా నుండును
ఇట్లు సతతము (ఎల్లపుడు) ఉండును
(7) సతతముండుటను దెలుపునది సాతత్యము

ఈ క్రింది వాక్యమును జూడు డు
అయ్యవమానము ద్రుంగుడుపడదయ్యెడిని
ఇది అప్పటికి ముగియని పనిని దెలుపుచున్నది కావున వర్తమానము
(8) అప్పటికి ముగియని పనిని దెలుపునది వర్తమానము

ఈ క్రింది వాక్యమును జూచునది
రేపు బడి తెఱుతురు
తెఱుచుట అను పని అప్పటికి బుట్టలేదు
కావున ఇది ముందు రా గల పనిని తెలుపుచున్నది
(9) రా గల పనిని దెలుపునది భావి

ఈ క్రింది వాక్యమును జూచునది
భగవానుడు శుభముల నిచ్చు గాక
ఇది దీవనను దెలుపుచున్నది
(10) దీవనను దెలుపునది ఆశీర్ను

గమనిక తద్ధర్మార్థకమునందు ఈక్రిందివి ఉండునని గ్రహించితిమి
1 తద్ధర్మము 2 తచ్ఛీలము 3 సంభావన 4 సంప్రశ్నము
5 సాతత్యము 6 వర్తమానము 7 భావి 8 ఆశీరాదులు

పరామర్శ

1 ప్రశ్నలు

వర్తమానము భూతము భవిష్యత్తు అన వేమిటో దృష్టాంతము లిచ్చుము
వివరించునది తద్ధర్మార్థక మెన్నివిధములుగా నుండునో దృష్టాంతము
లిచ్చుచు వివరించునది

2 అభ్యాసము

ఈ క్రింది వాక్యములయందలి క్రియల కాలమును నిర్ణయించునది
వేను మద్రాసు పో గలను 2 నీవు హైదరాబాదునుండి ఎపుడు వచ్చితివి?
3 రాము డు దశా ప్రదర్శనములు చూచుటకై మైసూరుపోవుచున్నా డు
4 నీవు సి ంద్రాబాదు వత్తువా? రావా? 5 వేను సి ంద్రాబాదులోనే
యుండ గలను 6 నీవు పల్లమెఱు గు నిజము దేవు డెఱుగు 8 దేవు డు
మిమ్ము ం గరుణించు గాక 9 పరాభవము ముంగు డు పడదయ్యెడి
0 సూర్యు డు ప్రతి దినము ఉదయించును

3 సాధకము

తద్ధర్మార్థ క్రియ నుపయోగించుము, మూ డు వాక్యములుగ్రాయుము వర్తమాన
భూతముల నుపయోగించుము రెండు వాక్యములు గ్రాయుము భవిష్య
త్కాల క్రియ నుపయోగించుము రెండు వాక్యములు గ్రాయుము

13 వ పా ర ము

సముచ్చయము ము - సింహావలోకనము

ఈ క్రింది వాక్యములను జదువు డు

రాము డును సీతయు అడవులకుఁ బోయిరి

రాము డును – ఇందలి ను అనుదానిని

సీతయు – ఇందలి యున్ అను దానిని గమనించునది

ఇవి రాము డు సీత అను పదము లను గలుపుచున్నవి

1 1) పదములను పరస్పరము కలుపుటకు ఉపయోగించునవి సముచ్చయము లనబడును

(2 "ను యు అనునవి సముచ్చయములు

ఈ క్రింది వాక్యమును జూడు డు

రాము డును లక్ష్మణు డును భరతు డును ఆడవియంచు గలిసికొనిరి

2 ఉకారాంత శబ్దముల మీ ద ను అను సముచ్చయము వచ్చును

ఈ క్రింది వానిని జూడ డు

హరియు లక్ష్మీయు సీతయు ఆమెయు వచ్చుచున్నారు

3 "యు అనునది ఉకారాంతేతర శబ్దముల పై వచ్చును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

1 నీవు చక్కగా జదివితివి కావున పరీక్షలో జయమందితివి

2 నేను మాయూరు పోవుచున్నాన కా బట్టి రేపు బడికి రా జాలను

3 రాము డు ఉదారు డు కాన గాంధినిధికి గొప్ప విరాళమిచ్చినా డు

4 రాముడు బుద్ధిమంతుడు కనుక అందఱు అతనిని ప్రేమింతురు

మొదటి వాక్యము నందలి "కావున
రెండవ వాక్యమునందలి "కా బట్టి
మూడవ వాక్యము నందలి "కాన
నాల్గవ వాక్యమునందలి "కనుక

అనునవి రెండు వాక్యములను గలుపుచున్నవి కావున అవియు సముచ్చయములే యగును

* 4 వాక్యములను గలుపునట్టి కావున మొదలగునవియును సముచ్చయములే యగును

వ రా మ ర్శ

1 ప్రశ్నలు

సముచ్చయార్థ మనగ నేమి ?
పదమూలము గలుపు సముచ్చయము లెవ్వి ?
వాక్యములను గలుపు సముచ్చయములు రెండిని వ్రాయుము

2 అభ్యాసము

ఈ క్రింపానియందలి సముచ్చయమును గుర్తింపుము
ధర్మజుడును భీముడును ద్రౌపదియు అడవులలో నుండిరి
వా పలాయు బలపరాక్రమ మెచ్చటనున్నవి ?
నేను సిందరాబాదు పోవుచున్నాను కాన పది దినములు సెలవు పెట్టితిని

3 పూరణము

గీతలు గల చోట్ల సరియైన సముచ్చయములను వాడుడు
తట్ట – బుట్ట – సర్దుకొనుడు
2. పుస్తకము – అట్ట – వెల్చిపెట్టుము
3 పండ్లు తినుట ఆరోగ్యకరము, ప్రతి దినము పండ్లు తినుచుండును

4 సాధకము

యు మఱి" అను సముచ్చయము లుపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుడు కావున కా బట్టి అను వాని నుపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుడు

———

14 వ పా ర ము

స మా స ము లు

సాంస్కృతిక - ఆచ్ఛిక - మిశ్రములు - విగ్రహవిశేషములు

ఈ క్రింది పదములను జాగ్రత్తగ గమనించునది

రామాజ్ఞ 2 చోరభయము

రామాజ్ఞ అను దానిలో రెండు పదములు (రామ ఆజ్ఞ) కలవు అవిరెండును ప్రసిద్ధములైన వేర్వేఱు అర్థములు గలవి

2 చోరభయము అను దానిలో (చోర + భయము రెండు పదములుగలవు

రామాజ్ఞ అనునపుడు వేఱు వేఱుగా నున్న పదముల యర్థ మును అఖండముగా భావించితిమి

గమనిక చోరభయము ఇచ్చట భయము అనుటతోడనే ఎవరి వలన? అను ఆకాంక్ష గలిగి "చోరునివలన అనుటతోడనే ఆకాంక్ష తీఱిపోవుచున్నది

ఇట్లు వేఱువేఱుగా నున్న పదముల యర్థమును మేళవించి చోరభయము" అని అఖండముగా భా వి ం చు ట యే సామర్థ్యము

* 1 సమర్థంబులగు పదంబు లేక పదంబగుటయే సమాసము

ఈ క్రింది సమాసములను గమనించునది

రామాజ్ఞ చోరభయము

ఈ సమాసములు సంస్కృత లక్షణము ననుసరించి చేయఁ బడినవి ఇవి సిద్ధసమాసము లన బడును

* 2 సంస్కృత లక్షణము ననుసరించి చేయ బడు సమాసము సిద్ధ మన బడును

ఈ క్రింది సమాసములను గమనించునది

రామునాజ్ఞ లక్ష్మీభర్త

ఈ సమాసములు తత్పురుష పదములతో తెలుఁగు లక్షణముచే సిద్ధించుచున్నవి

* 3 తత్పురుషపదములతో నేర్పడిన సమాసము సాధ్యమనఁబడును

గమనిక సిద్ధ సాధ్యసమాసములు సాంస్కృతిక సమాసములు

ఈ క్రింది వానిని జూడుఁడు

చెట్టుకొమ్మ చక్కని పలక

మొదటి సమాసమున "చెట్టు కొమ్మ అను రెండు అచ్చ తెలుగు పదములు

రెండవ సమాసమున "చక్కని పలక"అను రెండును అచ్చ తెలుగు పదములు

* 4 అచ్చ తెలుగు పదములతో నేర్పడు సమాసము అచ్చికమన బడును

గమనిక అచ్చికమన గా అచ్చ తెలుగు అని భావము

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

1 చెఱువు నుదకము

2 వృఱుము కొమ్మ

ఈ సమాసముల యందలి పూర్వోత్తర పదములను జాగ్రత్తగ గమనించునది

మొదటి సమాసమున చెఱువు అను పూర్వపదము అచ్చ తెలుగు పదము ఉదకము అను ఉత్తరపదము తత్పురుషము

రెండవ సమాసమున పూర్వపదమైన వృఱుము తత్పురుషము ఉత్తరపదమైన కొమ్మ అనునది అచ్చ తెలుగు పదము

* 5 తత్సమ పదములతోడను అచ్చిక పదములతోడను నేర్పడు సమాసములు మిశ్రము లనఁబడును

గమనిక పై వివరములను బట్టి మన మీ క్రింది విషయములను గమనించితిమి

* 6 (1 సమాసములు మూడు విధములు

1 సాంస్కృతికము 2 అచ్చికము 3 మిశ్రము

(2 సాంస్కృతికము రెండియు రెండువిధములు

1 సిద్ధము 2 సాధ్యము

ఈ క్రింది వానిని జూడుడు

వృక్షము + కొమ్మ

ఈ రెండు శబ్దములు సమసింప గలవు "వృక్ష" అనునది కేవల సంస్కృతశబ్దము వృక్షము అనునది తెలుఁగు ప్రత్యయము చేరిన తత్సమరూపము తత్సమమునకును అచ్చికమునకును సమాసము కుదురును అంతియెకాని "వృక్ష అను కేవల సంస్కృత శబ్దమునకు "కొమ్మ అను అచ్చికశబ్దమునకు సమాసము కుదురదు అందుచే "వృక్షకొమ్మ అనరాదు ఇట్లే అనేక సారులు అల్పదండు అని అనరాదు అనేక అల్ప అనునవి కేవల సంస్కృత పదములు సారులు దండు అనునవి అచ్చిక పదములు

7 కేవల సంస్కృత పదములతో అచ్చిక పదము సమసింపదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

రాజపురుషుడు (సిద్ధసమాసము)

రాజపురుషుడు (సాధ్యసమాసము)

రాజపురుషుడు అనగా (రాజ్ఞ +పురుష) అని విగ్రహము

రాజు పురుషుడు అనగా రాజుయొక్క పురుషుడు అని విగ్రహము

* 8 సమాసమునందలి పదముల పూర్తి రూపమును దెలుపునది విగ్రహము

గమనిక సమాసములో విభక్తి మొదలగునవి లోపించును సమాసము యొక్క అర్థమును పూర్తిగా దెలుపు "రాజ్ఞ పురుష" రాజుయొక్క పురుషుడు" అనునవి విగ్రహవాక్యములు విగ్రహవాక్యగా ఆకారము

* 9 విగ్రహము చెప్పుట యనగా ఆయా సమాసములలోని పదముల పూర్తి ఆకారమును తెలుపుట అని భావము

ఈ క్రింది వానిని గమనింపుడు

సిద్ధసమాసమగు "రాజపురుష అను దానియొక్క విగ్రహము "రాజ్ఞ + పురుష అని యుండును తెలుగు విద్యార్థులు అట్లు చెప్పగల్గుట కష్టసాధ్యము

ఇందుచే వాని యర్థముగల రాజుయొక్క పురుషుడు అని విగ్రహము చెప్పనగు

* 10 సంస్కృత విభక్త్యంతములతోడనే విగ్రహమందుండెడి సిద్ధసమాసములకు తెలుగు విద్యార్థులు ఆ సిద్ధసమాసముల యర్థముగల దెలుగు పదములతో విగ్రహము చెప్పవచ్చును

పరామర్శ

1 ప్రశ్నలు

సమాస మన నేమి సమాసము లెన్ని విధములు? దృష్టాంతము లిచ్చుచు వివరింపుడు. విగ్రహమన నేమి? సిద్ధ సమాసముల విగ్రహ మెట్లు చెప్పబడును?

2 అభ్యాసము

ఈ క్రింది వానిలో సిద్ధ సాధ్య అచ్చిక మిశ్ర సమాసముల వేర్చి వాని విగ్రహమును దెలుపుడు

1 రాముని పుస్తకము పెద్దది
2 ఈ చెట్టు పువ్వు ఫలములతో నిండియున్నది
3 పాదరిండ్లు భూపుదేనియల ప్రవింమచున్నవి
4 సుగ్రీవాజ్ఞ పరిపాలించియె తీరవలయును
5 రాజపురుషు డు సత్కరింప బడును

3 సాధకము

"అల్పదండు అశీక మారులు అవి అసాధుపై లనటను విధూ
పించునది సిద్ధసమాసము నుపయోగించుము నొక వాక్యము వ్రాయునది
మిశ్ర సమాసము నుపయోగించుము నొక వాక్యము వ్రాయు డు

---

15 వ పా ర ము

తత్పురుష కర్మధారయ ద్విగు ద్వంద్వ బహువ్రీహిసమాసములు

త త్పు రు ష ము

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

సమాసము	విగ్రహము
1 నెలతాల్పు	నెలను ధరించినవాఁడు
2 రాముని గృహము	రామునియొక్క గృహము

ఈ సమాసముల యందలి పూర్వపదములకు విభక్త్యర్థము చెప్పుకొన వీలగుచున్నది

మొదటి సమాసమునందలి పూర్వపదము ద్వితీయా విభక్తికి సంబంధించినది రెండవ సమాసమందలి పూర్వపదము షష్ఠీ విభక్తికి సంబంధించినది

* 1 సమాసమున బూర్వపదమునకు విభక్త్యర్థము చెప్పుకొనుటకు వీలగునవి తత్పురుష సమాసములనఁబడును

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

	సమాసము	విగ్రహము	నామము
1	నెలతాల్పు	నెలను ధరించినవాడు	ద్వితీ తత్పు
2	బాణహతుడు	బాణముచే గొట్ట బడినవాడు	తృతీ తత్పు
3	దేవపూజ	దేవునికొఱకుపూజ	చతు తత్పు
4	చోరభయము	చోరునివలన భయము	పం తత్పు
5	రామని గృహము	రామునియొక్క గృహము	ష తత్పు
6	మాటనేర్పరి	మాటలయందు నేర్పరి	స తత్పు

* 2 సమాసమునందలి పూర్వ పదమునకు ఏ విభక్త్యర్థము చెప్పుకొందుమో ఆ సమాసము ఆ విభక్తికిఁ జెందిన తత్పురుష మన బడును

ఈ క్రిందివానిని జూడుడు

1 ఈ వ్రాంతముల చోరభయము జాస్తిగా నున్నది

2 మాటనేర్పరి ఎచటనేని జయమందును

చోరభయము – పంచమీ తత్పురుషము

మాటనేర్పరి – సప్తమీ తత్పురుషము

ఈ రెండు సమాసముల యందలి యుత్తర పదములైన "భయము నేర్పరి అనునవి ఆ యా వాక్యము లందలి క్రియలతో నన్వయించు చున్నవి

1 భయము – ఉన్నది
2 నేర్పరి – అంచును
} అని అన్వయము

* 3 (1) తత్పురుషము లందలి యుత్తర పదములు ఆ యా వాక్యములందలి క్రియలతో నన్వయించు చుండును అనఁగా తత్పురుషమునందు ఉత్తరపదములు ప్రధానములై యుండును

కర్మధారయము

ఈ క్రింది వానిని జూడుడు

తెల్లగుట్టము

"తెల్లగుట్టము" అనునపుడు తెల్లదనము గుట్టపు దనము అను రెండను గుట్టమునందే యుండును

ఇందు తెల్ల అనునది విశేషణము "గుట్టము అనునది విశేష్యము

* 1 విశేషణంబునకు విశేష్యముతోడిసమాసము కర్మధారయము
నల్లగుట్టము పఱుగెత్తు చున్నది
అనునపుడుం వరుగెత్తునది గుట్టము సమాసమున గుట్టము
ఉత్తరపదముగానున్నది

* 2 కర్మధారయంబునను ఉత్తరపదమె ప్రధానముగా నుండును

ఈ క్రింది వానిని జూడుడు

వేడినీరు పెద్దభవనము

ఇందు వేడి పెద్ద అనునవి విశేషణములు
ఇవి పూర్వపదములు గదా

* 3 కర్మధారయమునందు సాధారణముగా పూర్వపదము విశేషణముగాను ఉత్తరపదము విశేష్యముగాను ఉండును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

1 శీతోష్ణము 2 కనని వినని మహిమలు

మొదటి సమాసమున శీతము ఉష్ణము అను రెండును విశేషణములే

రెండవ సమాసమున కనని వినని అను రెండును విశేషణములే

* 4 పూర్వోత్తర పదంబులు రెండును విశేషణంబులుగా నుండు నవి విశేషణోభయ పదకర్మధారయము లన బడును

ద్విగు సమాసము

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

మూడు లోకములు నాలుగు పురుషార్థములు ఇందు మూడు నాలుగు అను నవియు విశేషణ కార్యమునే చేయుచున్నవి గదా అవి సంఖ్యావాచకములు

* 5 కర్మధారయంబునఁ బూర్వపదము సంఖ్యావాచకముగ నుండునో నది ద్విగుసమాస మన బడును

ద్వంద్వము

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

సీతా రామ లక్ష్మణులు అడవికి బోయిరి

విగ్రహమునందు సీతయు రాముడును లక్ష్మణుడును అని యుండును

ముగ్గురును అడవికి వెళ్లిరి కావున ఇందు గల పదము లన్నియు ప్రధానములుగా నున్నవి

* 6 1 ఉభయపద ప్రధానము ద్వంద్వము

(2 ఉభయపదము లనగా సమాసమునందలి పూర్వోత్తర పదము లన్నియు ననిభావము

* 7 ద్వంద్వము అనేక నుబంతములు సముచ్చయార్థములు సమసించినచో నగు

1 అనేకము అనగా ఒకటికి పై బడినవి

2 నుబంతము లనగా విభక్తి ప్రత్యయములతో గూడినవి

3) సముచ్చయార్థము అనగా యు గాని ను గాని చేర్చనగునవి

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తల్లిదండ్రులు అన్నదమ్ములు

ఇవి ఆచ్చిక ద్వంద్వములు ఇందలి పూర్వపదములైన తల్లి అన్న అనునవి స్త్రీ సమములుగా నున్నవి

* 8 ఆచ్చిక ద్వంద్వమున పూర్వపదంబు స్త్రీ సమంబగు

బహువ్రీహి

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

ముక్కంటి - కమలాక్షుడు

ముక్కంటి (విగ్రహము) మూడు కన్నులు గలవాడు
కమలాక్షుడు (విగ్రహము కమలముల వంటి నేత్రములు గలవాడు

ముక్కంటి అనునపుడు మూడు కన్నులు అనునవి సమాస పూర్వోత్తర పదములు పూర్వోత్తర పదంబులు బోధించు నర్థము ప్రధానముగాక అన్యమైన "శివుడు అను నర్థము ప్రధానముగా నున్నది ఇట్లే "కమలాక్షుడు అనునపుడు గూడ పూర్వోత్తర పదములు బోధించు నర్థములు ప్రధానముగాక అన్యమైన "కృష్ణుడు" అను నర్థము ప్రధానముగా నున్నది

* 9 అన్యపద ప్రధానము బహువ్రీహి

పరామర్శ

1 ప్రశ్నలు

తత్పురుష మన నేమి ? దృష్టాంతము లిచ్చుచు వివరించుము కర్మధారయ మన నేమి దృష్టాంతము లిచ్చుచు వివరించుము ద్విగుసమాసమునకు రెండు దృష్టాంతము లిచ్చుము ద్వంద్వము బహువ్రీహి అన నేమియో దృష్టాంతము లిచ్చుచు వివరించుము

2 అభ్యాసము

ఈ క్రింది వానియందలి సమాసములను గుర్తించి వాని నామములను దెలుపుమని కృష్ణరామ గోవిందులు పరీక్షలో జయమందిరి వేడినీరు కొందరు త్రాగుదురు కమలాతుషి భూషించు వస్త్రములే వస్త్రములు అడయారు నందు పెద్దమట్టిదృక్షము గలదు హైదరాబాదు నగరమున సుందరమందిరములు ప్రతివీధియందును గలవు మహోత్ముని యశస్సు నలు దిక్కుల వ్యాపించినది

3 సాధకము

తత్పురుషము కర్మధారయము ద్వంద్వము బహువ్రీహి అనువానిలో ఒక్కొక్క దానిని ఉపయోగించుచు రెండు రెండు వాక్యములు వ్రాయుడు

16వ పాఠము

సంధులు - సంస్కృతము

సవర్ణదీర్ఘ గుణ వృద్ధి సంధులు

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

1 విద్యా + అర్థి = విద్యార్థి
2 దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు
3 గంగా + ఉదకము = గంగోదకము

పై మూటియందును విద్యా దేవ గంగా" పూర్వ పదములు ఇవి కేవల సంస్కృత పదములు "అర్థి ఇంద్ర ఉదక" అనునవి ఉత్తరపదములు అవియు సంస్కృతపదములే

గమనిక వీనికి తెలుగు ప్రత్యయాదులు చేరిన తరువాత తత్సమము లగును

* 1 సంస్కృత పదములకు సంస్కృత పదములతో సంస్కృత లక్షణము ననుసరించి జరుగుసంధి సంస్కృతసంధి అనంబడును

అచ్చులు

2 సంస్కృతభాషయందు ప్రధానమైన అచ్చులు అయిదు
అ ఇ ఉ ఋ ఌ అనునవి

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

1) అ + అ = ఆ ఆ + అ = ఆ అ + ఆ = ఆ
ఆ + ఆ = ఆ

(2 ఇ + ఇ = ఈ ఈ + ఇ = ఈ ఇ + ఈ = ఈ
ఈ + ఈ = ఈ

3 ఉ + ఉ = ఊ ఊ + ఉ = ఊ ఉ + ఊ = ఊ
ఊ + ఊ = ఊ

4) ఋ + ఋ = ౠ ౠ + ఋ = ౠ ఋ + ౠ = ౠ
ౠ + ౠ = ౠ

(5) ఌ + ఌ = ౡ ౡ + ఌ = ౡ ఌ + ౡ = ౡ
ౡ + ౡ = ౡ

6 అ + ఇ = ఏ ఆ + ఈ = ఏ ఆ + ఇ = ఏ
ఆ + ఈ = ఏ

7) ఆ + ఉ = ఓ అ + ఊ = ఓ ఆ + ఉ = ఓ
ఆ + ఊ = ఓ

(8 అ + ఏ = ఐ ఆ + ఏ = ఐ
అ + ఓ = ఔ ఆ + ఓ = ఔ

* 3 అ ఇ ఉ ఋ ఌ అను వానినుండియే తక్కిన అచ్చులు పుట్టినవి

సవర్ణదీర్ఘసంధి

* 4 "అ ఆ లును "ఇ ఈ లును ఉ ఊ లును "ఋ ౠ లును "ఌ ౡ" లును సవర్ణంబులు

ఈ క్రింది సంధులను జాగ్రత్తగ గమనించునది

అ { రామ + అనుజుడు = రామానుజుడు (అ + అ = ఆ)
చంద్ర + అస్య = చంద్రాస్య (అ + ఆ = ఆ
సీతా + ఆజ్ఞ = సీతాజ్ఞ (అ + ఆ = ఆ)

ఇ { కవి + ఇంద్రుడు = కవీంద్రుడు (ఇ + ఇ = ఈ)
గౌరీ + ఇంద్రుడు = గౌరీంద్రుఁడు (ఈ + ఇ = ఈ)
గౌరీ + ఉన్నతము = గౌన్నతము (ఈ + ఈ = ఈ

ఉ { గురు + ఉన్నతి = గురూన్నతి (ఉ + ఉ = ఊ)
ధేను + ఊధస్యము = ధేనూధస్యము (ఉ + ఊ = ఊ)
వధూ + ఊహ = వధూహ (ఊ + ఊ = ఊ)

పితృ + ఋణము = పిత్రృణము (ఋ + ఋ = ౠ)

గమనిక ఌకారమునకు సంస్కృతములో వాడుక చాల తక్కువ)
అందుచే దృష్టాంతము లీఁబడవయ్యె

* 5 అ ఇ ఉ ఋ ఌ వర్ణంబులకు నవియే క్రమముగా పరంబగుచో నా పెంటికి మాఱుగా ఆ యచ్చులొక్క దీర్ఘరూపమాదేశముగా నగు

గమనిక 1 సవర్ణంబులు అన గా సమానమైన అక్షరములు
2 సవర్ణములకు సంబంధించిన సంధి కావున దీనిని సవర్ణదీర్ఘసంధి అందురు

గుణసంధి

ఈ క్రింది సంధులను జాగ్రత్తగా గమనించునది

దేవ + ఇంద్రుడు = దేవేంద్రుడు (అ + ఇ = ఏ)
రమా + ఈశుడు = రమేశుడు (ఆ + ఈ = ఏ)
పరమ + ఈశ్వరుడు = పరమేశ్వరుడు (అ+ఈ=ఏ)

* 6 1) "అ ఆ లకు "ఇ ఈ" వర్ణంబులు పరంబగుచో ఏకారం బేకాదేశంబగు

గమనిక ఏకాదేశ మనగా పూర్వపరవర్ణంబులకు అన్యవర్ణము ఆదేశముగా వచ్చుట ఇచట అ ఇ అను పూర్వ పరవర్ణంబులకు అన్యవర్ణమైన ఏ ఆదేశముగా వచ్చినదిగదా

ఈ క్రింది సంధులను జాగ్రత్తగ గమనించునది

చంద్ర + ఉదయము= చంద్రోదయము (అ+ఉ=ఓ)
గంగా + ఉదకము =గంగోదకము ఆ+ఉ=ఓ
పీన + ఊధస్సు = పీనోధస్సు (అ+ఊ=ఓ)

(2) అ ఆ లకు ఉ ఊ వర్ణంబులు పరంబగుచో ఓకారంబు ఏకాదేశంబగు

ఈ క్రింది సంధులను జాగ్రత్తగ గమనించునది

దేవ + ఋషి = దేవర్షి అ + ఋ = అర్
రమా + ఋద్ధి = రమర్ధి ఆ + ఋ = అర్
తవ + ఌకారము = తవల్కారము అ + ఌ = అల్)

3 "అ ఆ లకు "ఋ ౠ లు ఌ ౡ లు పరంబగుచో అర్ "అల్ అనునవి క్రమముగా ఏకాదేశంబగు

గమనిక 1 ఋకార ఌకారములు అంతగా వాడుకలో లేవు కావున కొలది ఉదాహరణములే ఈ బడినవి

2) పై వివరణమునుబట్టి గుణసంధి యొక్క నిండురూప మీ క్రింది విధముగా నుండునని తెలిసికొనగ గల్గుచున్నారము

అ ఆ లకు "ఇ ఈ వర్ణంబులు పరంబగుచో ఏకారంబును ఉ ఊ వర్ణంబులు పరంబగుచో ఓకారంబును ఋకారము పరమగుచో అర్ అనునదియు ఌకారము పరమగుచో అల్ అనునదియు నేకాదేశముగ నగు

గమనిక పై సంధులయందు ఏకాదేశముగావచ్చు "ఏ ఓ ఆర్ ఆల్ అనునవి గుణసంజ్ఞకములు కావున ఇంచువలననే ఈ సంధిని గుణసంధి యందురు

వృద్ధి సంధి

ఈ క్రింది సంధులను జాగ్రత్తగ గమనించునది

పరమ + ఏకాంతము = పరమైకాంతము అ + ఏ = ఐ)

సంఘ + ఐకమత్యము = సంఘైకమత్యము అ + ఐ = ఐ)

* 8 "అ ఆ లకు "ఏ ఐ"లు పరంబగుచో ఐకారము ఏకాదేశమగు

ఈ క్రింది సంధులను జాగ్రత్తగ గమనించునది

నాక+ఓకములు=నాకౌకములు అ+ఓ=ఔ)

రమా+ఓషధి=రమౌషధి ఆ+ఓ=ఔ)

దేశ+ఔన్నత్యము=దేశౌన్నత్యము అ+ఔ=ఔ

కృపా+ఔదార్యములు=కృపౌదార్యములు ఆ+ఔ=ఔ)

2 "అ ఆ" లకు "ఓ ఔ" లు పరంబగుచో ఔ కారము ఏకాదేశమగు

ఈ క్రింది సంధులను గమనించునది

నుఖ + ఋతము = నుఖార్తము అ+ఋ=ఆర్

ఋణ + ఋణము = ఋణార్ణము ( )

3 "అ ఆ లకు "ఋ ౠ" లు పరంబగుచో "ఆర్" అనునది ఏకాదేశంబగు

గమనిక ఌ ౡ లకు ఉదాహరణములు సులభమైనవి లేమిచే నీయ బడలేదు

పై వివరములనుబట్టి వృద్ధిసంధియొక్క నిండురూప మీ క్రింది విధముగా నుండును

* 9 అ ఆ" లకు ఏ ఐ" లు పరంబగుచో ఐ కారమును "ఓ ఔ" లు పరంబగుచో ఔ కారమును "ఋ ౠ" లు పరంబగుచో "ఆర్" అనునదియు ఌ ౡ లు పరంబగుచో "ఆల్" అనునదియు ఏకాదేశముగా నగు

గమనిక "ఐ ఔ ఆర్ ఆల్" అనునవి వృద్ధిసంజ్ఞకములు ఇంచువలననే ఈ సంధిని వృద్ధి సంధి అందురు

వ ర్ ణ సం ధి

ఈ క్రింది సంధులను గమనించునది

1 సార+అంగము=సారంగము

2 కుల+అట=కులట

3 మా ర్త+అండుడు=మా ర్తండు డు (మా ర్తాండు డ

4 బింబ+ఓష్ఠము=బింబోష్ఠము బింబౌష్ఠము)

పై సంధులయందు పూర్వాచ్చునకును పరాచ్చునకును పరాచ్చు ఏకాదేశముగా వచ్చుచున్నది (తెలు గు సంధివలె 3 4 రూపముల యందు మాత్రము పరరూపము వికల్పముగా వచ్చుచున్నది

* 10 సారంగాదుల యందు పరరూపము బహుళముగా నగు

ఈ క్రింది సంధులను గమనించునది

1 అక్ష + ఊహిని = అక్షౌహిణి స్వ + ఈరిణి = స్వైరిణి

ఇందు గుణసంధి రావలసియుండ గా వృద్ధిసంధి వచ్చినది

* 11 అక్షౌహిణి లోనగు వానియందు గుణాపవాదంబుగా వృద్ధి సంధి వచ్చును

ప రా మ ర్శ

1 ప్రశ్నలు

సంధి యన నేమి? సవర్ణదీర్ఘ సంధి కా ఏకాదేశ మ వచ్చినది? గుణసంజ్ఞ లెవ్వి? వృద్ధిసంజ్ఞ లెవ్వి? గుణవృద్ధి సంధుల కాదేశ మేలవచ్చినవి? గుణాపవాదంబుగా వృద్ధిసంధి కేవి వచ్చును?

2 అభ్యాసము

ఈ క్రిందివాని యందలి సవర్ణదీర్ఘ-గుణ-వృద్ధి సంధులను వేర్వేఱనది

1 లక్ష్మణాగ్రజుడు రామానుజుడు వసాంతమున సంచరించు చుండిరి

2 రామావనీంద్రుడును పీతానిరీక్షణయు వసాంతమున సంచరించు చుండిరి

3 దేశోన్నత్యమును సాధించుటకు ఎల్లవారును ప్రయత్నములు చేయవలయును

4 సిద్ధౌషధములు మంచిపని చేయును

3 సాధకము

సవర్ణదీర్ఘ సంధిగల రెండు వాక్యములు వ్రాయుడు
గుణసంధిగల నాలుగు వాక్యములు వ్రాయుము
వృద్ధిసంధిగల నాలుగు వాక్యములు వ్రాయుడు

17 వ పాఠము

సంధులు - తెలుగు

అకార ఇకార ఉకార సంధులు

తెలుగు సంధి

* 1 తెలుగు సంధి యనగా తత్సమ పదములు అచ్చిక పదములు తమలో దాము పొరయు సంధి

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

రాముఁడు + అతడు = రాముడతడు ఇది సంధియైన రూపము ఇందు పూర్వస్వరమైన అకారమునకును పరస్వరమైన ఉకారమునకును ఏకాదేశముగా పరస్వరము వచ్చినది

* 2 పూర్వ పరస్వరంబులకు బరస్వరము ఏకాదేశమగుట సంధి యనంబడును

గమనిక పై వివరమునుబట్టి సంధి అగుటకు పూర్వపరస్వరములుండ వలయునని తేలుచున్నది

ఎవడు + వెళ్లెను – ఇట సంధికాదు పరస్వరము లేదు గావున

వచ్చెన్ + అతడు = ఇటసంధికాదు పూర్వస్వరము లేదు గావున

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

మా+ఇల్లు ఇట పూర్వస్వరము ఆ అనునది పర స్వరము ఇ అనునది పూర్వపరస్వరము లున్నను ఇట సంధికాదు పూర్వాచ్చు దీర్ఘముగానున్నది గాన అందువలన "య్ అను నది ఆగమంబగు

మా + య్ + ఇల్లు = మా యిల్లు

* 3 సంధి కానిచో స్వరంబుకంటె పరంబైన స్వరంబునకు య్ అనునది ఆగమంబగు

అకార ఇకార ఉకార సంధులు

* 4 అకారసంధి యన గా పూర్వాచ్చు అకారముగా నుండు శబ్దము నకు జరుగుసంధి ఇకారసంధి యన గా పూర్వాచ్చు ఇకార ముగా నుండు దానికి జరుగు సంధి ఉకారసంధి యన గా పూర్వాచ్చు ఉ కారముగా నుండు దానికి జరుగుసంధి

మేన+అత్త = మేనత్త అకారసంధి

ఏమి + అనియె = ఏమనియె ఇకారసంధి

రాముడు + అతడు = రాముడతడు ఉకారసంధి

సర్వత్ర ఇట్లే ఎఱుంగనది

అ కా ర సం ధి

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

మేన + అత్త = మేనత్త సంధి రూపము)

= మేనయత్త (సంధికాని రూపము)

పుట్టిన + ఇల్లు = పుట్టినిల్లు (సంధి రూపము)
= పుట్టిన యిల్లు సంధికాని రూపము)
రాక + ఉండె = రాకుండె సంధిరూపము)
= రాక యుండె సంధికాని రూపము

* 5 మేన లోనగు శబ్దములకు సంధి వైకల్పికము

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

వనిత + ఏది = వనితయేది స్త్రీవాచకము
దూత + అడిగె = దూత యడిగె తత్సమము
రామ + ఏల = రామయేల సంబోధన)
రాముడ + ఏగె = రాముడయేగె అవధారణ)

గమనిక పై వన్నియు అకారసంధులు ఇందు సంధి జరుగలేదు కావున య్ అనునది ఆగమముగా వచ్చినది

* 6 స్త్రీవాచక తత్సమ సంబోధ నావధారణంబులకు సంధిలేదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

చింత + అక = చింతాకు
ఆవ + అంత = ఆవంత
గోప + అన్న = గోపన్న
రామ + అప్ప = రామప్ప

* 7 ఆకు అంత అప్ప మొదలగు పదంబులు పరం బగునపుడు సంధి నిత్యము

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

ఒక + ఒక = ఒకానొక

ఇందు ఇంతకుముందు చెప్పని యన్య విషయము జరిగినది
ఇ పూర్వపద స్వరంబులున్నవి కావున సంధియగుటయో య్ అనునది ఆగమముగా వచ్చుటయో జరుగవలసి

యున్నది అటుగాక ఒకానొక అను అన్యకార్యము జరిగినది

* 8 ఒక కు ఒక పరంబగునపుడు అన్యకార్యము జరుగును ఇపుడు అకారసంధి ఈ క్రింది విధముగా నుండ నని తెలిసి కొంటిమి

1 (5 సూ మేన లోపగువానియందు సంధి వైకల్పికము
2 (6 సూ పనిత మొదలగు వానియందు సంధిలేదు
3 7 సూ ఆకు మొదలగునవి పరంబగునపుడు సంధినిత్యము
4 (8 సూ ఒక + ఒక = అనునపుడు అన్యకార్యము

ఇన్ని విధములుగా జరుగుచున్నదిగాన ఇది బహుళసంధి అని అందురు

* 9 అకారమునకు సంధి బహుళము

గమనిక బహుళము అన గా
1 సంధి నిత్యముగా వచ్చుట
2 సంధి వైకల్పికముగా వచ్చుట
3 సంధి రాకుండుట
4 చెప్పినదానికంటె నన్యమువచ్చుట
కావున అకారములకు సంధి బహుళము అనుట మిక్కిలి సమంజసము

ఇ కా ర సం ధి

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది
ఏమి + అంటివి = ఏమంటివి సంధిరూపము)
ఏమి యంటివి (సంధికానిరూపము
అది + ఏమి = అదేమి సంధిరూపమ)
అదియేమి సంధికానిరూపము)
హరికిన్ + ఇచ్చె = హరికిచ్చె (సంధిరూపము)
హరికినిచ్చె (సంధికానిరూపము)

* 10 ఏమి లోనగు వానియందలి ఇకారమునకు సంధివైకల్పికము

గమనిక ఎమి మొదలగునవి అనగా ఏమి అది అవి ఇది ఇవి వేది ఎవి ఎది ఎవి కిన్ (షష్ఠి) లోనగునవి

గమనిక [ప్రాణికిన్ + ఇచ్చె అనునపుడు పూర్వాచ్చునకును పరాచ్చునకును మధ్య ప్రకృతిమగలదు ఇట సంధికార్య ప్రసక్తి ఎట్లు కలిగినది అని సందేహింపవచ్చును ఇట్టి చోట్ల సంధి ప్రసక్తి వచ్చినపుడు ప్రకృతము లోపించి పోవునని ఎఱుంగునది]*

ఈ క్రిందిరూపములను జాగ్రత్తగ గమనింపుడు

దాసరి + అన్న = దాసరన్న
లచ్మి + అక్క = లచ్మక్క
అమ్మాజి + అమ్మ = అమ్మాజమ్మ సంధిరూపము)
అమ్మాజియమ్మ (సంధికానిరూపము)

* 11 ఇకారాంత నామవాచకంబులకు అన్నాదులు పరంబగునపుడు సంధి తఱుచుగ నగు

ఈ క్రింది రూపములను గమనించునది

అనతి + ఇచ్చె = అనతిచ్చె సంధిరూపము
అనతియిచ్చె సంధికానిరూపము

* 12 ఇకారాంత నామవాచకంబులకు సంధి వైకల్పికముగ నగు

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

వచ్చితివి + ఇపుడు = వచ్చితి వివుడు (సంధి
వచ్చితి + ఇపుడు = వచ్చితివుడు (సంధి)

* 13 మధ్యమపురుషమునందలి ఇ కారమునకు సంధి నిత్యము

ఈ క్రింది రూపములను గమనించునది

వచ్చిరి + అమరులు = వచ్చిరమరులు సంధి
వచ్చిరి యమరులు సంధికానిరూపము)

---

* ప్రకృతి అనగా జాతుల ప్రకృతిని బోధించునది ప్రకృతము

వచ్చితిమి + ఇపుడు = వచ్చితి మిపుడు (సంధి)
= ఇచ్చితిమి యిపుడు (సంధికానిరూపము)

14 ప్రథమోత్తమ పురుషముల ఇ కారమునకు సంధి వైకల్పికము

ఈ క్రింది రూపములను గమనించునది

వచ్చి + ఇచ్చె = వచ్చియిచ్చె (సంధికానిరూపము
చేసి + అడిగె = చేసియడిగె (సంధికానిరూపము)

* 15. క్త్వార్థకము ఇ కారంబున్నకు సంధిలేదు.

ఉ కార సంధి

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

ఎవడు + అక్కడ = ఎవడక్కడ (సంధి
గోవిందు డు + ఏగె = గోవిందు డేగె (సంధి)
రాము డు + ఒక డు = రాము డొక డు సంధి

* 16 ఉకారమునకు సంధి నిత్యము

ఈ క్రింది రూపములను గమనించునది

ప్రథమపురుషలకు నిత్యము

1 ఎన్నున్ + అడిగె = నన్నడిగె (సంధి)
= నన్ను నడిగె (సంధికాని రూపము)

2 నినున్ + అనియె = నిన్ననియె సంధి
= నిన్ను ననియె (సంధికానిరూపము

3 నాకొఱకున్ + ఇచ్చె = నా కొఱకిచ్చె (సంధి
= నాకొఱకునిచ్చె సంధికానిరూపము)

4 నీకున్ + ఆదరువు = నీకాదరువు సంధి)
= నీకు నాదరువు (సంధికానిరూపము

5 నా యందున్ + అనుర క్తి = నాయం దనుర క్తి సంధి
= నాయందు ననుర క్తి (సంధికానిరూపము)

6 ఇందున్ + ఉంటివి = ఇందుంటివి (సంధి
= ఇందు నుంటివి సంధికానిరూపము)

7 ఎందున్ + ఆగె = ఎందాగె (సంధి)
= ఎందునాగె (సంధికానిరూపము

శత్రర్థకములు — 8 వచ్చుచున్ + ఆగె = వచ్చుచాగె సంధి)
= వచ్చుచునాగె సంధికానిరూపము)

9 చూచుచున్ + అడిగె = చూచుచడిగె (సంధి
= చూచుచునడిగె సంధికానిరూపము)

* 17 ప్రథమేతర విభక్తులయు శత్రర్థక చువర్ణకంబులయు ఉకార మునకు సంధి వైకల్పికముగా నగు

గమనిక మొదలు 5 వఱకు ప్రథమేతర విభక్తుల ఉకారసంధులు

8 + 9 శత్రర్థక చువర్ణక ఉకార సంధులు
6 + 7 సప్తమీ విభక్తి ప్రతిరూపకములగు
అందున్ ఎందున్ ఇందున్ అను వాని సంధులు
2 పై ఉదాహరణముల యందలి ద్రుతము సంధిసమయమున లోపించునని ఎఱుంగునది

ఈ క్రింది రూపములను గమనించునది

మా + ఇల్లు = మాయిల్లు
మీ + ఊరు = మీయూరు

18 దీర్ఘాచ్చులకు సంధిలేదు

ఈ క్రింది వాక్యములను గమనించునది

పడగనన్న హనుమ భయవిహ్వలు డు గాడు అరదమునకు సూతు డచ్యుతుండు
రాము డు మంచివాడు అందముకలవా డను

* 18 వాక్యావసానంబున సంధిలేమి దోషంబుగాదు

గమనిక నేడు పండిత ప్రకాండులు వాక్యమధ్యమునందును విసం
ధిని పాటించుచున్నారు

ప రా మ ర్శ

1 ప్రశ్నలు

తెలుగు సంధి అనగేమి ?

అకార ఇకార ఉకార సంధు లనగేమి ?

అకారమునకు సంధి ఎట్లు జరుగును ?

ఉకార సంధి ఎన్ని భాగములుగా చేయ బడినది ?

ఆ విభాగము లెవ్వి ? ఇట్టి ఇకారమునకు సంధి నిషేధింప బడినది ?

"య్" ఆనునది ఆగమముగా నెపుడు వచ్చును ?

2 అభ్యాసము

ఈ క్రిందివాని యందలి సంధులను గుర్తించి అవి యే సంధులో తెలుపుము

రామ డచట నున్నా డని యమ్మయనినది

2. రాము డు శా కొంకిపుడు వచ్చు చందున్నా డు

3 దాసరన్న యేమేమి వస్తువు లిటకు తెచ్చెను ?

4 రామప్ప యింకను నారికారంతయైన వర్ణము మాట్ల డెప్పలేదు

5 రామా యిటురమ్ము 6 దూత యేమనియె

3 సాధకము

అకారసంధి వైకల్పికముగా నగు దృష్టాంతములను రెంటి నుపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుము

ఇకారసంధి కాని దృష్టాంతములను రెంటి నుపయోగించుచు రెండు వాక్యములు వ్రాయుము

---

18 వ పా ర ము

త్రిక గ స ద ద వాదేశ సరళాదేశ సంధులు

త్రి క స ం ధి

ఆ ఈ ఏ అను మూడును త్రికము అన బడును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

1 ఆ + మనుజు డు = అమ్మనుజు డు

2 ఈ + పుస్తకము = ఇప్పుస్తకము

3 ఏ + పటి = ఎప్పటి

ఆ + మనుజు డు

అమ్మనుజు డు అని అగుచున్నది గదా

జరిగిన మార్పులను గమనించునది

1 త్రికదీర్ఘమునకు హ్రస్వము

2 పరమైన హల్లునకు ద్విత్వము

ఇట్లే ఇప్పుస్తకము ఎప్పటి అనువాని యందు గూడ రెండు మార్పులు జరుగుచున్నవి

1 (1 అసంయుక్తంబులగు రొన్నిహల్లులు పరంబగుచో త్రిక దీర్ఘంబునకు హ్రస్వంబును పరంబైన హల్లులకు ద్విత్వం బును నగ

ఈ క్రింది రూపములను గమనించునది

ఆ + రంగము	
ఈ + శకటము	రేఫము
ఏ + మండము	ఊష్మములు పరంబగు
ఆ + సరము	నవుడు ఎట్టి మార్పును జరుగదు
ఈ + హాయము	

2) త్రికంబునకు ఊష్మరేఫంబులు పరంబగుచో 1 హ్రస్వ 2 ద్విత్వకార్యంబులు జరుగవు

గ స డ ద వా దేశ సంధి

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

రాముఁడు + కనియె = { రాముఁడు కనియె / రాము డు గనియె

అతఁడు + చనియె = { అత డు చనియె / అత డు సనియె

నీవు + టక్కరివి = { నీవు టక్కరివి / నీవు డక్కరివి

వాఁడు + తోలఁగె = { వాఁడు తోలఁగె / వాఁడు దోలఁగె

చెట్టు + వడియె = { చెట్టు వడియె / చెట్టు వడియె

అవ్యయములు { అపుడు + చనియె = { అపుడు చనియె / అపుడు సనియె

ఇపుడు + కంటివి = { ఇపుడు కంటివి / ఇపుడు గంటివి

* 2 (1) ప్రథమము మీఁది పరుషములకు గ స డ ద వ లు బహుళముగా నగు

(2) ఈ కార్యము ప్రథమా ప్రతిరూపములగు అవ్యయముల మీఁ దను గానంబడియెడి

ఈ క్రింది రూపములను గమనించునది

రారు + కదా = { రారు కదా / రారు గదా

వత్తురు + పోదురు = { వత్తురు పోదురు / వత్తురు వోదురు

* 3 గ స డ ద వాదేశకార్యము కళలగు క్రియాపదముల మీఁ దను గానంబడియెడి

ఈ క్రింది రూపములను గమనించునది

తల్లి దండ్రులు అన్నదమ్ములు
ఊరు వల్లెలు అప్పసెల్లెండ్రు

* 4 ద్వంద్వంబున పదంబులమీ ది పరుషంబులకు క స ట ద వ లు యథాక్రమంబుగా నగు

ఈ క్రింది రూపములను గమనించునది

అత డు + కంసు డు = అత డు కంసు డు
వా డు + చక్రపాణి = వా డు చక్రపాణి
అది + టంకృతి = అది టంకృతి
ఇది + తథ్యము = ఇది తథ్యము
ఎది + పద్యము = ఎది పద్యము

గమనిక కంసు డు చక్రపాణి టంకృతి తథ్యము పథ్యము
ఇవి తెలు గు ప్రత్యయము చేరిన సంస్కృత శబ్దములు
ఈ శబ్దముల మొదట గల క చ ట త ప అనువవి
సాంస్కృతిక పరుషము లన బడును

* 5 తెలు గులమీ ది సాంస్కృతిక పరుషములకు క క, ట ద వ లు రావు

స ర్వా దేశ సం ధి

ఈ క్రింది రూపములను గమనించునది

వచ్చెను + కమలాక్షు డు = వచ్చెను గమలాక్షు డు
పెట్టెను + చరణము = పెట్టెను జరణము
అదికెను + టంకము = అదికెను డంకము
వచ్చెను + తస్కరు డు = వచ్చెను దస్కరు డు
పండెను + పంట = పండెనుబంట

* 6 (1 ప్రకృతము మీ ది పరుషములు సరళము లగు
(2) పైరీతిగా నిదించిన సరళములను ఆదేశసరళములందురు.

గమనిక ఇవి వరుసములకు ఆదేశములుగా వచ్చినవికాన వీనిని ఆదేశసరళములనుట ఎంతయుఁ దగియున్నది

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

వచ్చెను గమలాఁకు డు (స్వత్వరూపము

ఈ ద్రుతము క్రింది విధముగా మార్పుచెందును

1 వచ్చెం గమలాఁకు డు - పూర్ణబిందువు

2 వచ్చెఁ గమలాఁకు డు - అర్ధబిందువు

3 వచ్చె నగమలాఁకు డు - సంశ్లేషము

* 7 ఆదేశసరళములకు ముందున్న ద్రుతమునకు బిందు సంశ్లేషంబులు విభాషనగ

గమనిక 1 స్వత్వము అనగా ద్రుతము ను స్వరూపముతో నుండుట

2 సంశ్లేషమన గా మీది హల్లుతో గూడికొనియుండుట.

ద్రుత సరళ స్థిర సంధి

ఈ క్రింది రూపములను గమనించునది

సరళము
- వచ్చెను జలజాఁకు డు (స్వత్వము)
- వచ్చె నజలజాఁకు డు (సంశ్లేషము
- వచ్చె జలజాఁకు డు (లోపము)

స్థిరము
- వచ్చెను ఖరము (స్వత్వము
- వచ్చెన్ఖరము సంశ్లేషము)
- వచ్చె ఖరము (లోపము)

* 8 ద్రుతంబునకు సరళ స్థిరంబులు పరంబగునపుడు లోప సంశ్లేషంబులు విభాషనగు

పరామర్శ

1 ప్రశ్నలు

త్రిక మన నేమి ? త్రికసంధి యన నేమి ? దృష్టాంతము లిచ్చుచు వివరించుము

త్రికసంధి యందు జరుగు ముఖ్యమైన మార్పు లెవ్వి ?
1 "గ ఙ డ ద బ" లు 2 "గ స డ ద వ" లు
ఇందు మొదటివాని నేమందురు ? రెండవవాని నేమందురు ?
సాంస్కృతిక పరుషములన నెవ్వి ? గ స డ ద వాదేశము ఎపుడు విధింప బడినది ? ఆదేశసరళములకును సరళస్థిరములకును ముందున్న ద్రుతి మెట్టి మార్పునందును ? సరళములు ఆదేశసరళములు ఈ రెంటికి గల భేదమేమి ?

అభ్యాసము

ఈ క్రింది వాక్యముల యందలి త్రికసంధులను గస డద వాదేశ కార్యములను ఆదేశసరళ సరళ స్థిరముల ముందరి ద్రుతిముందు మార్పులను తెలుపుము

అమ్మావచేంద్రుని యశస్సు అవనంతము 2 అయ్యర్కు పెళ్లెంద్రు మిగుల మంచివారు 3 నీవు విజయవాడకు ఎపుడు పోయితివి ? 4 విచ్చెను గమలము 5 వచ్చెం గంసారి 6 పఱుగెత్తె గుఱ్ఱము 7 వచ్చె శకటము

సాధకము

త్రికసంధి నుపయోగించుచు మూడు వాక్యములు వ్రాయుము గస డద వాదేశము గల వాక్యములను అయిదింటిని వ్రాయుము.

ఆదేశసరళములకు ముందున్న ద్రుతము చెందు మార్పులను సూచించుచు మూడు వాక్యములు వ్రాయుము

19వ పాఠము

కర్తర్థిక కర్మార్థక ప్రయోగములు

ఈ క్రింది వాక్యమును గమనించునది

రాముడు పాఠమును చదువుచున్నాడు

ఈ వాక్యమున "చదువుచున్నాడు" అనునది క్రియ క్రియ నుద్దేశించి "ఎవఁడు చదువుచున్నాఁడు" అని ప్రశ్నించు కొనగా "రాముడు" అను జవాబు వచ్చుచున్నది కావున "రాముడు" అనునది కర్త

ఈ వాక్యమున క్రియ కర్తను చెప్పుచున్నది

ఈ క్రింది వాక్యములయందును క్రియచే కర్త చెప్ప బడుటను గుర్తించునది

మహాత్ముడు దేశమును ప్రేమించెను
నెహ్రూపండితుడు ప్రజాకోటిని ఆదరించును
సజ్జనులు పరోపకారము చేయుచున్నారు

* 1 (1) ఏ వాక్యమున క్రియచే కర్త చెప్ప బడు చుండునో అది కర్తర్థిక వాక్యమన బడును

2) కర్తర్థిక వాక్యమును కర్తరిప్రయోగమనియు నందురు

* 2 కర్తరి ప్రయోగమున కర్త ప్రథమావిభక్తి యందును కర్మ ద్వితీయావిభక్తి యందును నుండును

ఈ క్రింది వాక్యమును గమనించునది

మహాత్మునిచే దేశము ప్రేమింప బడియె
ఇందు "ప్రేమింప బడియె" అనునది క్రియ
ఏది "ప్రేమింప బడియె" అని ప్రశ్నించుకొనఁగా "దేశము"

ఈ వాక్యమున దేశము" అనునది కర్మ ఈవాక్యమున క్రియచే కర్మ చెప్పఁబడుచున్నది

ఈ క్రింది వాక్యమ ల యందును క్రియచే కర్మ చెప్పఁ బడుటను గమనించునది

1 నెహ్రూ పండితునిచేఁ బ్రజాకోటి ఆదరింపఁబడును

2 నన్నయభట్టుచే భారతము ఆంధ్రీకరింప బడియె

3 (1 ఏ వాక్యమునందు క్రియచే గర్మము చెప్ప బడు చుం డునో అది కర్మార్థక వాక్యమన బడును

(2 కర్మార్థక వాక్యమును కర్మణిప్రయోగమని యందురు

గమనిక ఇచట ఆంగ్లవిద్యాభ్యాసము చేయువిద్యార్థులు ముఖ్య ముగా నొక విషయమును గమనింపవలయును

"మహాత్మునిచే దేశము ప్రేమింప బడియె"

అను వాక్యమునందు "మహాత్మునిచే అనునది కర్త "దేశము అనునది కర్మ ఈ విషయమున ఎట్టిపొర బాటును కేయరాదు

ఆంగ్లభాషావ్యాకరణసంప్రదాయము ననుసరించి "దేశము అనునది కర్త యని భ్రమింపరాదు ఆంగ్లవ్యాకరణము ననుసరించి దేశము" అనునది కర్తయె యగును

సంస్కృతాంధ్రములయందు అట్లుకాదు ధాత్వర్థ వ్యాపా రమునకు ఆశ్రయమైనది "మహాత్మునిచే అనునది అటు గాన మహాత్మునిచే అనునదియే కర్త అది తృతీయ యందు ఉండును

ధాత్వర్థఫలాశ్రయము- "దేశము కావున అది కర్మ అది ప్రథమావి భక్తి యందుండును

కర్మణి ప్రయోగమునందు కర్త తృతీయా విభక్తియందును
కర్మ ప్రథమావిభక్తియందు నుండును

కర్త్రర్థక కర్మార్థక వాక్యములను పరస్పరము మార్చుట

ఈ క్రింది వాక్యములను గమనించుమది

కర్తరి మహాత్ముడు దేశమును ప్రేమించెను
కర్మణి మహాత్మునిచే దేశము ప్రేమింపఁ బడియె

ఇందు మనము కర్తరి వాక్యమును కర్మణి వాక్యముగా మార్చితిమి

జరిగిన మార్పులను గమనించుమది

కర్త 1 కర్తరి వాక్యమున ప్రథమావిభక్తిలో నున్న కర్తను కర్మణి వాక్యమున తృతీయా విభక్తిలోనికి మార్ప వలయును

కర్మ 2 కర్తరి వాక్యమున ద్వితీయావిభక్తి యందున్న కర్మ మును కర్మణివాక్యమున ప్రథమావిభక్తిలోనికి మార్ప వలయును

క్రియ 3 కర్తరి వాక్యమునందలి క్రియకు కర్మణివాక్యమున పడు అనుదానిని జేర్పవలయును

4 "పడు చేరునవుడు ధాతువునకు "అన్ చేరును

(ప్రేమించు + అన్ + పడు = ప్రేమింపంబడు)

కర్తరి వాక్యమును కర్మార్థక వాక్యముగా మార్పునగు మార్చుచో కర్తృ కర్మ క్రియలకు జఱుగు మార్పులను గమనింపవలయును)

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగా గమనింపుము

1 రాము డు హైదరాబాదు పోవుచున్నాఁడు
2 నేను సుఖముగా నిద్రించితిని

ఈ రెండును కర్తరి వాక్యములు

ఇందలి "పోవుచున్నాడు – నిద్రించితిని అను క్రియలు అకర్మక క్రియలు ఇందు కర్మ పదములుండవు కావున వీనికి కర్మార్థక వాక్యము లుండవు

* 6 అకర్మక క్రియలుగల కర్తరి వాక్యములు కర్మణి వాక్యము లుగా మాఱ జాలవు

ఈ క్రింది వానిని గమనించునది

ఆధిన్ గాధితనూజచే సగముచేయంబడ్డ మిన్నేరు

ఇట్టివి కవుల ప్రయోగములు కొలదిగా గలవు

* 7 తెలుగు భాషలో కర్మణి ప్రయోగముల వాడుక తక్కువ

పరామర్శ

1 ప్రశ్నలు

కర్తర్యర్థక వాక్యమనగేమి? కర్మార్థక వాక్యమనగేమి? కర్తర్యర్థకవాక్యమున కర్తృకర్మ లేవిధ్ంగా యందుండును? కర్మార్థక వాక్యమున కర్తృకర్మ లేవిధ్ంగా యందుండును? కర్తర్యర్థక వాక్యమును కర్మార్థక వాక్యముగా మార్చునపుడు కర్తృకర్మక్రియలకు ఎట్టిమార్పులుజరుగును? అకర్మక క్రియలకు కర్మార్థకముండునా? ఏల?

2 అభ్యాసము

ఈ క్రిందివానియందలి కర్తర్యర్థక వాక్యములను కర్మార్థక వాక్యములను అకర్మక వాక్యములను గమనించునది

1 రాముడు పాఠమును చదువుచున్నాడు

2. నేను విజయవాడలో నున్నాను

3 మిన్నేరు ఎవనిచే సగము చేయంబడినది?

4 రాముడు రంగడు పండ్లు తినుచున్నారు

5 గుఱ్ఱములు రథములు సారథులు వచ్చిరి

3 సాధకము

రెండు కర్తరి వాక్యములను వ్రాసి వానిని కర్మార్థకవాక్యములుగా మార్చి జరిగిన మార్పులను వివరించుచది

20 వ పా ఠ ము

నామవాచకములు క్రియయు వీని శబ్దలక్షణము

* 1 (1 వాక్యముల యందలి పదముల పరస్పర సంబంధమును దెలుపునది శబ్దలక్షణము

(2 శబ్దలక్షణమునే పూర్వపువారు "ఆ కాంక్ష యని చెప్పుచుండెడివారు

ఈ క్రింది వాక్యములను గమనించునది

రాము డు సీతతో అరణ్యముల కేగెను

దీని యందలి నామవాచకములను క్రియలను దెలుపునది

నామవాచకములు రాము డు సీతతో అరణ్యములకు–అనునవి

క్రియ ఏగెను – అనునది

నామవాచక శబ్దలక్షణము ఈ క్రింది విధముగా నుండును

1 రాము డు సంజ్ఞానామవాచకము ప్రథమపురుషము మహద్వాచకము ఏకవచనము ప్రథమావిభక్తి ఏగెను" అను క్రియకు కర్త

2 సీతతోన్ సంజ్ఞానామవాచకము మహతీ వాచకము ప్రథమపురుషము తృతీయావిభక్తి ఏకవచనము "రాముఁడు అన్ను పదముతో సహార్థముననుండి ఏగెను అను క్రియతో నన్వయించుచున్నది

3 అరణ్యములకు జాతినామవాచకము అమహద్వాచకము ప్రథమపురుషము షష్ఠీ విభక్తి బహువచనము "ఏగెను అను క్రియతో నన్వయించుచున్నది

* 2 నామవాచకమునకు శబ్దలక్షణము చెప్పునపుడు ఈ క్రింది విషయములను గుర్తించుకొనవలయును

1 నామవాచకము తెగ 2 వాచకము
3 పురుషము 4 వచనము
5 విభక్తి 6 క్రియాన్వయము

క్రియ శబ్దలక్షణము ఈ క్రింది విధముగా నుండును

ఏగెను క్రియ సమాపకము సకర్మకము కర్తృర్థకము భూతకాలము ప్రథమ పురుషము ఏకవచనము మహాద్వాచకము రాము డు అను కర్తతో నన్వయించుచున్నది

* 3 1 క్రియకు శబ్దలక్షణము చెప్పునపుడు ఈ క్రింది విషయములను గుర్తించుకొనవలయును

1 సమాపకమా అసమాపకమా
2 సకర్మకమా అకర్మకమా
3 కర్తృర్థకమా కర్మార్థకమా
4 ఏ కాలము 5 ఏ పురుషము 6 ఏ వచనము
7 ఏ వాచకము 8 ఏ పదముతో నన్వయించుచున్నది

ఈ క్రింది వాక్యమును గమనించునది

రంగ డు కావ్యము పఠించుచున్నా డు ఇది కర్తరి వాక్యము క్రియ కర్తతో నన్వయించుచున్నది

* 4 కర్తరి వాక్యమున క్రియ కర్తతో నన్వయించుచుండును

ఈ క్రింది వాక్యమును జదువునది

కావ్యము రంగనిచే పఠింప బడుచున్నది ఇందలిక్రియ కర్మతో నన్వయించుచున్నది గదా

* 5 కర్మార్థక వాక్యమున క్రియ కర్మతో నన్వయించుచుండును.

ఈ క్రింది వాక్యములను గమనించునది

1 నేను హైదరాబాదు చూచితిని 2 నీవు నిద్రించితివి

ఇందలి "నేను నీవు అను సర్వనామములైన కర్తృ పదములకు వాచక ముండదు. అందువలన వానితో సన్వయించు క్రియలకును వాచకము చెప్పరాదు

* 6 ఉత్తమ మధ్యమ పురుషములకు చెందిన కర్తలకును క్రియలకును వాచకముండదు

గమనిక కర్తరి కర్మణి వాక్యములయందలి కర్తృ కర్మ క్రియల సంబంధమును జాగ్రత్తగ 4 5 సూత్ర విషయములను గమనించి చెప్పవలయును

పరామర్శ

1 ప్రశ్నలు

శబ్దలక్షణ మన నేమి ? నామవాచకములకు శబ్దలక్షణము చెప్పనపుడు గమనించవలసిన యంశము లెవ్వి ? క్రియలకు శబ్దలక్షణము చెప్పనపుడు గమనించవలసిన యంశము లెవ్వి ?

2 సాధకము

ఈ క్రింది వాక్యముల యందలి నామవాచకములకును క్రియలకును శబ్దలక్షణము వ్రాయుము

రంగడు నాకు మంచి సలహా యిచ్చెను
2 నీవు మదరాసు ఎపుడు పోవుదువు ?
3 నీరు పల్లమునకు ప్రవహించుట
: నేను చక్కగా విద్రించితిని
: రామునిచే కార్యము చక్కగ బడియె

21 వ పా ర ము

అలంకారములు

శబ్దాలంకారము – అనుప్రాసము

ఈ క్రింది వాక్యమును గమనించునది

పిండి యూర బోసినట్లు వెన్నెల కాయుచున్నది వెన్నెల చక్క- గా కాయుచున్నదని వాక్యముయొక్కభావము అది ప్రసిద్ధమైన పోలికచే మనస్సునకు తట్టునట్లు "పిండి యూర బోసినట్లు అని చెప్ప బడినది

ఇట్లు వెన్నెలయొక్క స్వరూప స్వభావములను చమత్క- రించి చెప్పటచే రసస్ఫూర్తి కలుగుచున్నది

ఇట్టి వాక్యములను అలంకారిక వాక్యము లందురు

* 1 చమత్కార కారకములను రసోపస్కారములు నగు శబ్దార్థ ధర్మములు అలంకారము లన బడును

గమనిక భాష యనెడి సుందరికి అలంకారములు ఆభరణముల వంటివి శరీరశోభను నగలు పెంపొందింప జేయును భాషా శోభను అలంకారము పెంపొందింప జేయును

* 2 అలంకారములు భాషాయోషకు ఆభరణముల వంటివి

గమనిక కొన్ని యలంకారములు శబ్దములవలన సిద్ధించుచుండును కొన్ని అలంకారములు అర్థములద్వారా సిద్ధించుచుండును

ఈ క్రిందిదానిని జూడుడు

చరణానత శరణాగత భరణాతత కరుణాలయ – ఇందలి శబ్ద ములద్వారా అలంకారము సిద్ధించుచున్నదిగదా ఇది శబ్దా లంకార మన బడును పైని ఉదహరించిన "పిండి యూరఁ బోసినట్లు వెన్నెల కాయుచున్నది" అను దాని యందు అర్థముద్వారా అలంకారము సిద్ధించుచున్నది దీనిని అర్థా లంకార మందురు

* 3 శబ్దాలంకారములనియు అర్థాలంకారములనియు అలంకారములు రెండు విధములు

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ జూడుఁడు

చరణాగత శరణాగత భరణాగత కరుణాలయ – ఇందు మున్నుగొన్న హల్లువకుఁ బలుమాఱు ఆ వృత్తి గలుగు చున్నది గదా

* 4 మున్నుగొన్న హల్లునకు బలుమాఱు ఆ వృత్తి గలుగుటచే అనుప్రాస మను అలంకారము సిద్ధించును

ఈ క్రిందిదానిని జాగ్రత్తగ గమనించునది

మనసైన మనసైనిక నికాయములో గాయంబు గాయంబులు గాని వాఁడు లేడయ్యె ఇందు అచ్చులయొక్కయు హల్లుల యొక్కయు సముదాయము క్రమముగా ఆ వృత్తి నందు చున్నది

* 5 అచ్చులయు హల్లులయు సముదాయము క్రమముగా ఆ వృత్తి నొందుట "యమక" మన బడును

ప రా మ ర్శ

ప్ర శ్న లు

అలంకారములవ నేమి? అలంకారము లెన్ని విధములు? అవి యెవ్వి? అనుప్రాస మన నేమి? యమక మన నేమి?

సా ధ క ము

అలంకారిక వాక్యములను రెంటిని వ్రాసి ఆ యలంకారము లెట్లు చమత్కార ముగా రసోపస్కారముగా నున్నవో వివరించునది అనుప్రాసాలంకార ముపయోగించుచ రెండు వాక్యములు వ్రాసి అనుప్రాసాలంకార లక్షణమును అందు సమన్వయించునది యమకము గల రెండు వాక్యములను వ్రాసి యమకలక్షణమును అందు సమన్వయించునది

22 వ పా ఠ ము

అ ర్థా లం కా ర ము లు

ఉ ప మ (Sim e

* 1 అర్థముద్వారా సిద్ధించునవి అర్థాలంకారములు

గమనిక ఈ విషయమును వెనుకటి పాఠమున గుర్తించియేయుంటిమి

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగా గమనించునది

సీతముఖము చంద్రునివలె సుందరముగా నున్నది ఇందు సీతముఖము అనునది చంద్రుడు అను మఱియొక ప్రసిద్ధ పదముతో పోల్ప బడినది

ముఖము – దీనిని ఉపమేయమందురు వర్ణించుపదార్థము)

చంద్రుడు – ఉపమానమందురు పోలిక

సుందరముగా నుండుట – సమానధర్మము (రెంటియందు గల సమానగుణము)

వలె – ఉపమావాచకము సమానధర్మము సూచించుశబ్దము

* 2 ఒక పదార్థమును మఱియొక ప్రసిద్ధపదార్థముతో పోల్చి చెప్పుట ఉపమ"

ఈ క్రింది వివరణమును గమనించునది

1 మనము వర్ణించు పదార్థమును ఉపమేయ మందుము

గమనిక ఉపమేయమును వర్ణ్యము ప్రస్తుతము ప్రకృతము అందురు

2 ఉపమేయముతో దేనిని పోల్చుచున్నామో దానిని ఉపమాన మందురు

గమనిక ఉపమానమును అవర్ణ్యము అప్రస్తుతము అప్రకృతము అందురు

3 రెంటియందు గల యే సమానగుణములను బట్టి ఉపమానోపమేయములను పోల్చుచున్నామో దానిని "సమాన ధర్మ" మందుము

4 ఏ శబ్దము సమాన ధర్మమును సూచించుచుండునో
దానిని ఉపమావాచక మందురు

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

రాజా నీ కీర్తి హంసవలె ఆకాశగంగలో క్రుంకులిడుచున్నది

1 కీర్తి – ఉపమేయము

2 హంస – ఉపమానము

3 వలె – ఉపమావాచకము

4 క్రుంకులిడుట – సమానధర్మము

* 4 ఉపమ ఉపమేయము సమానధర్మము ఉపమావాచకము
అను నాలుగింటితో నొప్పుచుండునది పూర్ణోపమ

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగా జూడుడు

సీత ముఖము చంద్రునివలె నున్నది

1 ముఖము – ఉపమేయము

2 చంద్రుడు – ఉపమానము

3 వలె – ఉపమావాచకము

4 (సమానధర్మము లోపించినది)

ఇందు సమానధర్మము లోపించినది

ఈ క్రింది వానిని గమనించుడు

రాముడు మిగానాంక విగ్రహుడు

1 రాముడు – ఉపమేయము

2 మిగానాంక విగ్రహుడు – ఉపమానము

3 4 ఉపమావాచకము సమానధర్మము లోపించినవి

* 5 నాల్గునవయవములలో గొన్నిలోపించి యుండునది లుప్తోపమ యన బడును

పరామర్శ

1 ప్రశ్నలు

అర్థాలంకారము లన నేమి? ఉపమ యనగానేమి? అందెన్ని యవయవము లుండును? అవి యెవ్వి? ఉపమేయ మన నేమి? దానికి గల

నామాంతరము లెవ్వి? ఉపమాన మన నేమి? దానికి గల నామాంతరము లెవ్వి? పూర్ణోపమ అన నేమి? దృష్టాంతము లిచ్చుట వివరించునది లుప్తోపమ యన నేమి? దృష్టాంతము లిచ్చుట వివరించునది

2 అభ్యాసము

ఈ క్రింది వాక్యముల యందలి ఉపమాలంకారములను గమనించి అవి పూర్ణోపమాలో లుప్తోపమాలో తెలుపుము

రామని నేత్రములు పద్మములవలె విశాలముగ నున్నవి

2 మహాత్ముడు వారిశ్చంద్రునివలె సత్యవ్రతుడు

3 వన్నెయ కవితాధార గంగాప్రవాహమువలె గంభీరముగా నుండును

3 సాధకము

పూర్ణోపము నుపయోగించుచు నొక వాక్యమును లుప్తోపమ నుపయోగించుచు రెండు వాక్యములను వ్రాయుడు

---

23 వ పా ఠ ము

అర్థాలంకారములు

రూపక ఉత్ప్రేక్షలు

రూపకము Me aphor

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగ గమనించుము

1 నీ వచనామృతమును వర్షించి నా దుఃఖ సంతాపము తీర్చుము

1 వచనము – ఉపమేయము

2 అమృతము – ఉపమానము

ఇందు ఉపమేయమునందు ఉపమాన ధర్మము ఆరోపింప బడుచున్నది అనగా ఉపమేయమైన "వచనము" నందు ఉపమానమైన "అమృత" ధర్మము ఆరోపింప బడినది.

ఉపమానమైన అమృత ధర్మము సంతాపమును తీర్చుట ఈ ధర్మము ఉపమేయమైన వచనము నందు ఆరోపింప బడుచున్నది అట్లు ఆరోపించుటలో ఉపమేయము కప్పిపుచ్చ బడలేదు ఇందు ఉపమానోపమేయములకు భేదమున్నను లేనట్లు వర్ణింప బడినది

ఈ క్రింది వాక్యమును జూడుడు

విద్యాధనము తన్కరింపరానిది

విద్య – ఉపమేయము

ధనము – ఉపమానము

ఇందు ఉపమానమైన ధనముయొక్క ధర్మము ఉపమేయమైన విద్యయందు ఆరోపింప బడినది అట్లు ఆరోపించుటలో ఉపమేయము కప్పిపుచ్చ బడలేదు ఉపమానోపమేయములకు నిజముగ భేదమున్నను భేదములేనట్లే వర్ణింప బడినది

* 1 ఉపమేయమును కప్పిపుచ్చక దానియందు ఉపమాన ధర్మమును హృదయరంజకముగా ఆరోపించుటయే రూపకము

ఉత్ప్రేక్ష Poe c Concep on)

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

ఈ చీకటిని చక్రవాకి యొక్క విరహాగ్ని నుండి పుట్టిన పొగ యని తలంచెదను

చీకటి = ఉపమేయము లేక ప్రస్తుతము

పొగ = ఉపమానము లేక అప్రస్తుతము

నీలత్వము దృష్టి ప్రతిరోధకత్వము అను రెండును అప్రస్తుతము యొక్క ధర్మములు ఈ ధర్మములు ప్రస్తుతమగు చీకటియందు సంభావింప బడినవి ఇందు ప్రస్తుతము అప్రస్తుతముగ సంభావింప బడినది అనగా ఉపమేయము ఉపమానముగా సంభావింప బడినది ఉత్ప్రేక్ష యందలి ఉప

మానములు కవిసమయసిద్ధములై ప్రసిద్ధములై యుండవు ఉపమయందలి ఉపమానములు కవిసమయసిద్ధములై ప్రసిద్ధములై యుండును రెంటికిని ఇదియే భేదము

2 అప్రకృతగతములైన గుణక్రియాదుల సంబంధముచే ప్రకృతమును అప్రకృతముగ సంభావించుటయే ఉత్ప్రేక్ష

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

ఈ చీకటిని చక్రవాకియొక్క విరహాగ్నినుండి పుట్టిన పొగ యని తలంచెద

ఈ వాక్యమునకు పైని చేయ బడిన వివరణమును బట్టి ఇందు ప్రకృతమే అప్రకృతముగ సంభావింప బడినది యని మనము గుర్తించితిమి ఇట్టి దానిని "స్వరూపోత్ప్రేక్ష అందురు

3 (1 ప్రకృతమే అప్రకృతముగ సంభావింప బడుటయె "స్వరూపోత్ప్రేక్ష

(2 వస్తూత్ప్రేక్ష అనునది స్వరూపోత్ప్రేక్షయొక్క నామాంతరము

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

కమలినీ సంతాపముచే చంద్రుడు తుఱియించుచున్నాడు చంద్రుడు సహజముగనే తుఱియించుచు వృద్ధిచెందుచునుండును

ఇందు తుఱియించుటకు హేతువు కమలినీ సంతాప మని సంభావింప బడినది

4 హేతువుకాని దానిని హేతువుగ సంభావించుట హేతూత్ప్రేక్ష

ఈ క్రింది వాక్యమును జాగ్రత్తగ గమనించునది

1 తన రథముయొక్క వృద్ధాశ్వములను మార్చుటకాయేమి సూర్యుడు అశ్వజన్మస్థానమగు పడమటి దిక్కునకు బోవుచున్నాడు

సూర్యుడు తూర్పున ఉదయించుట పడమట అస్తమించుట సహజములు ఇందు పడమటి దిక్కునకుఁ బోవుటకు ఫలము వేఱుగా సంభావింపఁబడినది

* 5 ఫలము కానిదానిని ఫలముగాఁ జెప్పుట ఫలోత్ప్రేక్ష యనఁబడును

వ రా మ ర్శ

1 ప్ర శ్న లు

రూపక మన నేమి? ఉత్ప్రేక్ష యన నేమి? ఉత్ప్రేక్ష ఎన్నివిధములు? అవి యెవ్వి?

2 అభ్యాసము

ఈ క్రింది వాక్యముల యందలి రూపకములను ఉత్ప్రేక్షలను గుర్తించునది మహాత్ముని వచనామృతమున మా యాశలిదప్పలు తీఱినవి 2 కావణు డు సీత నపహరించునపుడు శృంగములు ఎత్తిన వాస్తములుగా ప్రకృతియే డు ఖించినదా అన్నటుల నుండెను 3 మహాత్ముడు విశ్వరూప ప్రదర్శనమున రా యేమి జాతీయమహాసభైకైక ప్రతినిధిగా ఇంగ్లండు గుండ్రబ్ల ఁభకు బోవుచున్నా డు

3 సాధకము

రూపకాలంకారమును ఉత్ప్రేక్షాలంకారమును ఉపయోగించుచు మూ డు వాక్యములు వ్రాయు డు

---

24 వ పా ఠ ము

వ్యాసరచనమునకు సంబంధించిన దోషములు

అక్షర పద దోషములు

గమనిక వ్యాసమెంత మనోహరముగ నున్నను వ్రా త సరిలేనిచో ర క్తి గట్ట జాలదు అందువలన విద్యార్థులు ముఖ్యముగా వ్రా త విషయమున అత్యంత శ్రద్ధ వహింపవలయును

నేడు పబ్లిక్ పరీక్షలకు వచ్చు విద్యార్థులు సైతము వ్రాత సరిలేని కారణమునఁ గొన్ని గుణములను వృథాగాఁ గోలు పోవుచున్నారనుట సత్యదూరము కాదు అక్షరములు అణి ముత్తెము లట్లుండి వ్రాత మనోహరముగా నుండవలయు ననిన అక్షరాభ్యాస సమయమునుండియు జాగ్రత్త వహింప వలయును అది అభ్యాసవశమున సిద్ధించునదిగాని మన కవసరమైనపుడు సరిచేసికొనవలయు ననిన సాధ్యపడు విషయముకాదు

ఒక వేళ అక్షరములు అందముగా వ్రాయుట పడకపోయినను వానిని స్పష్టముగా నైనను వ్రాయుట అలవఱచుకొనవలయును అందుచే కొంతమేలు చేకూరును

వ్రాత విషయమున ఈ క్రింది సలహాలు గమనించుట మంచిది

1 పదములలో అక్షరములనడుమ నెక్కువ ఖాళీయించరాదు

2 పంక్తులు ఎడముగా నుండునట్లు వ్రాయవలయును

3 పంక్తులు వంకరగా నుండునట్లు వ్రాయరాదు

4 వ్రాయునపుడు కొన్ని అక్షరములనుగాని పదములనుగాని మఱిచినచో దిగున "హంసపాది నుంచి వైభాగమున వ్రాయవలయును

5 కొట్టివేత కార్యములను జాగ్రత్తగ చేయవలయును రోతగా నుండునట్లు చేయరాదు

5 పంక్తి మొదట ఁ ం పొల్లులు వ్రాయరాదు సంబంధించిన యక్షరముల ప్రక్కనే వాని నుంచవలయును

వర్ణములు దీర్ఘములు తలకట్లు మొదలగు వానిని ఒకే పరిమాణముగ నుండునట్లు చూడవలయును కొన్ని అక్షరములకు తలకట్లు ఉండవు అట్టి వానికి తలకట్లు తగిలింపరాదు జ ఐ ఐ మొదలగు వానికి కొందఱు తలకట్లు కూడ వ్రాయుదురు అది అసహ్యమైన కార్యము

గుణితము నేటి విద్యార్థులు పెక్కురు గణితము విషయమున శ్రద్ధయే వహింపరు ప త మొదలగు అక్షరములకు ఉత్వ మెచట కేర్పవలయునో ఎఱుగరు ఎఱుగుటకు ప్రయత్నింపరు యోగము మోక్షము లోనగువాని యందలి ఓత్వ చిహ్నమెచట గూర్పవలయునో ఎఱు గక అవస్థ పడు చుందురు

ఐత్వము తావత్తు అను వానిని తలచు తాఱుమాఱు చేయు చుందురు

వ ర్ణ క్ర మ ము

వర్ణక్రమ సందర్భమున విద్యార్థులు చూపు అజ్ఞానము ఇంతని మితియిడ రానిది

కొన్ని దోషములు ఈ క్రింద చూప బడుచున్నవి వాని సరియైన రూపములను అత్యంత శ్రద్ధతో గమనించి విద్యార్థులు బాగుపడ ప్రయత్నింతురు గాక

గమనిక యస్ యస్ యల్ సి బోర్డువారు ప్రకటించిన నివేదికను గమనించినచో పై విషయముల యాథార్థ్యము తేటతెల్లము కా గలదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించుడు

తప్పు	ఒప్పు		తప్పు	ఒప్పు
అమ్మ్మ	అమ్మ		నుంన్నము	నున్నము
అన్న	అన్న		కంన్నము	కన్నము

పై వానియందు నున్నలుండ రాదు తెలుగు పదముల యందు బిందువు పరుషసరళములకు ముందే యుండును

* 1 తెలుగున పరుషసరళేతరములకు ముందు బిందువుండదు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు		ఒప్పు
రుజువు	–	ఋజువు
రుణము	–	ఋణము
రుతువు	–	ఋతువు

* 2 రు ఋ లను తాఱుమాఱు చేయరాదు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

వయిద్యుడు – వైద్యుడు
అవుషధము – ఔషధము
జయిత్రము – జైత్రము

ఐ అయి అనునవి ఔ అవు అనునవి పరస్పరమాఱుట లేలు గుపదముల యందు గలదు కాని సంస్కృత పదములయం దుండదు

* 3 సంస్కృత పదముల యందలి ఐ ఔ లను అయి అవులుగా మార్చరాదు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించుచుండుము

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
శీత	– సీత	‡ శైలవు	– సెలవు
* మధ్యాన్నము	– మధ్యాహ్నము	‡ ఐశ్వర్యము	– ఐశ్వర్యము
అభ్యశించు	– అభ్యసించు	శైన్యము	– సైన్యము
* అస్వత్తామ	– అశ్వత్థామ	‡ సిష్యులు	– శిష్యులు
కష్టము	– కష్టము	‡ వశిష్ఠము	– వసంతము
* సుభ్రము	– శుభ్రము	‡ సృంగారము	– శృంగారము

* 4 శ ష ఢ" అను నక్షరములను తాఱు మాఱు చేసి కొందఱు విద్యార్థులు వ్రాయుదురు అట్లు చేయరాదు

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
భేధము	– భేదము	పారశాల	– పాఠశాల	శ్రేష్టము	– శ్రేష్ఠము
‡ అబద్దము	–అబద్ధము	‡ సుంధరి	–సుందరి	‡ సౌఖర్యము	– సౌకర్యము
భాద	– బాధ	‡ భోద	– బోధ		
		కష్టము	– కష్ఠము		

* 5 ఒత్తులున్నచోట వదలుటయు లేనిచోట నుంచుటయు తప్పు

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
దృష్టి	– దృష్టి	సృష్టి	– సృష్టి
కృష్ణుడు	–కృష్ణుడు	ప్రకృతి	– ప్రకృతి

* 6 వట్టువమడి వాడవలసినచోట కొమ్మ వాడరాదు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
అనేకమాటలు	– అనేకపుమాటలు	అల్పపని	– అల్పపుపని
శుద్ధతప్పు	– శుద్ధపుతప్పు	కఠినపలుపు	– కఠినపువలుకు
		స్వదేశబట్టలు	– స్వదేశవస్త్రములు

* 9 కేవల సంస్కృత పదములతో అచ్చిక పదములు సమసింపవు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
యతడు	– అతడు	యెవఁడు	–ఎవఁడు	వొకటి	– ఒకటి
యిత డు	– ఇతడు	యేమి	– ఏమి	వోడ	– ఓడ
వూరు	– ఊరు	వుండెను	–ఉండెను	వొకఁడు	–ఒకడు

* 10 యకారంబును ఉ ఊ ఒ ఓ లతో గూడిన వకారంబును అచ్చిక పదముల మొదట నుండవు

ఈ చిహ్నములు గలవి ప్లీడర్ పరీక్షా విద్యార్థులు క్రొసివని

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు
* వా డెళ్లెను –	వా డువెళ్లెను
* వీడొచ్చెను –	వీ డువచ్చెను

9 వెళ్లు వచ్చు మొదలగు శబ్దముల వకారమును లోపింప చేయరాదు అటుగాన ఇట సంధిప్రసక్తియే యుండదు

గమనిక ఇట్టి తప్పులు విద్యార్థులు వాక్యరచనమునందు ఎక్కువగా చేయుచుందురు వీనిని సవరించు కొనవలయును

ఈ క్రిందివానిని గమనింపుడు

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
అతను –	అతడు	వాటిని –	వానిని
ఇతను –	ఇతడు	వీటిని –	వీనిని
ఎతను –	ఎవడు	వేటిని –	వేనిని
వాడిని –	వానిని	వీడిని –	వీనిని

ఇవన్నియు విభక్తి సంబంధములైనదోషములు జాగ్రత్తగా సవరించుకొనవలయును

* 10 "డు" బములు "ను" మొదలగు వానిని వాడరాదు వాటిని లోనగు రూపములు అసాధువులు "వాడిని వీడిని లోనగు రూపములు దుష్టములు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు	తప్పు	ఒప్పు
దాన్ని	– దానిని	వాట్లో	– వానిలో	వేట్లో	– వేనిలో
దీన్ని	– దీనిని	వీట్లో	– వీనిలో	దేంట్లో	– దేనిలో
దీంట్లో	– దీనిలో	వేట్లో	– వేనిలో	ఇంట్లో	– ఇంటిలో
దాంట్లో	– దానిలో	వీంట్లో	– వీనిలో		

1 ఈ రీతిగా విభక్త్యంత రూపములను తాము మాటు చేయ వాడరాదు

ఈ క్రింది రూపములను జాగ్రత్తగా గమనించునది

తప్పు		ఒప్పు
కొట్టుతున్నాడు	–	కొట్టుచున్నాడు
కొట్టుతుంది	–	కొట్టుచున్నది
చేస్తున్నారు	–	చేయుచున్నారు
వ్రాస్తున్నారు	–	వ్రాయుచున్నారు
వింటుంన్నాము	–	వినుచున్నాము
అంటుంన్నారు	–	అనుచున్నారు
తింటున్నది	–	తినుచున్నది

11 వర్తమానకాలమందు ట్టు వర్ణాంతములగు కొట్టు మొదలగు ధాతువులును యు వర్ణాంతములగు చేయు మొదలగు ధాతువులును ను వర్ణాంతములగు తిను మొదలగు ధాతువులును వాడుకలో పెక్కు విధములుగా మాఱి యున్నవి వాని సాధురూపములే వాక్యరచనమునం దుపయోగింపవలయును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

తప్పు		ఒప్పు
కొడితిని	–	కొట్టితిని
కొడితివి	–	కొట్టితివి
తెస్తిని	–	తెచ్చితిని
ఇస్తివి	–	ఇచ్చితివి
వచ్చాను	–	వచ్చినాను
తిన్నాను	–	తినినాను

13. వాడుకలో భూతకాల ధాతువులు పెక్కు విధములుగా మార్పునందియున్నవి జాగ్రత్తగా పరిశీలించి వాని సాధు రూపములనే వాక్యరచనమునందు వాడుచుండవలయును

తప్పు	ఒప్పు
కొడతావు	– కొట్టుదువు
తిడతావు	– తిట్టుదువు
వస్తుంది	– వచ్చును
ఇస్తాము	– ఇచ్చును
వస్తాను	– వత్తును

* 14 వాడుకలో తద్ధర్మకాల క్రియలు పెక్కువిధములుగా మాఱి యున్నవి వానిసాధురూపములనుజాగ్రత్తగగమనింపవలయును పరికించి వాక్యరచనమునందు వాడవలయును

ఈ క్రింది రూపములను జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు	
కొడతూ	– కొట్టుచు	శత్రర్థక రూపములు
చేస్తూ	– చేయుచు	
వింటూ	– వినుచు	
చేసి	చేసి	క్త్వార్థక రూపములు
వేసి	వేసి	
కొడితే	– కొట్టినన్	చేదర్థక రూపమును
తిడితే	– తిట్టినన్	
వ్రాస్తే	– వ్రాసినన్	
అంటె	– అనినన్	

15 అసమాపక క్రియలరూపములు వాడుకలో పెక్కువిధము లైన మార్పునంది యున్నవి వాని సాధు రూపములను జాగ్రత్తగ గమనించి వాక్యరచనమున వాడవలయును

ఈ క్రింది రూపములను గూడ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు
ఇయ్యి	– ఇమ్ము
చెయ్యి-చేయు	– చేయుము
కోయి-కొయ్యి	– కోయుము
వ్రాయి	– వ్రాయుము

* 16 ప్రార్థనార్థక రూపములు వాడుకలో పెక్కు విధములుగా తారుమారై యున్నవి జాగ్రత్తగ పరిశీలించి సాధురూపము లను మాత్రమే వాక్యరచనమున నుపయోగింపవలయును

ప రా మ ర్శ

అభ్యాసము

ఈ క్రిందివాని యందలి దోషములను సవరించునది

1 మా అమ్మగారు నాన్నగారును ఈ దినమున హైదరాబాదు పోవు చున్నారు
2 మా బడి రేపటినుండియూ శెలవు నిత్తురు
3 "బుద్ధుని బోధలు అను పాఠము చదివితిరా ?
4 మా వూరిలో అనేక గుడులు గలవు
5 మీయింట్లో నున్నము గలదా ?
6 మా తమ్ముడు గుంటూరెళ్లినాడు
7 నీ వెప్పుడు వస్తివి ? రాము డెప్పుడొచ్చెను ?
8 మీ తండ్రిగారు ఔషధము సేవించు చున్నారా ?
9 ఆతను ఎందుకొచ్చెను ?

—

25 వ పా ర ము

వ్యాసరచనమునకు సంబంధించిన దోషములు

వా క్య ము లు

గమనిక వాక్యములకు కర్తృ క్రియలు ప్రధానములైన యంగ ములు వాక్యరచనమున కర్తృక్రియల సంబంధము వెయ్యి కన్నులతోఁ గనిపెట్టుచుండవలయును సాధారణముగా విద్యార్థులు దీర్ఘవాక్యములు వ్రాయుచుందురు అందుచే దఱచుగా కర్తృక్రియల యొక్క లింగవచన వాచకాదుల సంబంధము తారుమారగుచుండును చిన్న వాక్యములు వ్రాయుటచే అట్టి పొరబాటునకు అవకాశము తగ్గిపో గలదు

వాక్యరచనము నిర్దుష్టముగ నుండనిచో విషయమునకు గౌరవము రా జాలదు అందువలన వాక్యరచనము పై అత్యంత శ్రద్ధయుంచవలయును వాక్యములు నిర్దుష్టములై యుండవలయును అల తి యల తి పదములతో నిండి పదార్థ ముల పరస్పర సంబంధము చెడకుండ అన్వయభంగము కలుగ కుండ వాక్యరచనము సాగుచుండవలయును

ఈ క్రింది వానిని జాగ్రత్తగా గమనించునది

తప్పు = రామకృష్ణులు బడికి వెళ్ళెను
ఒప్పు = రామకృష్ణులు బడికి వెళ్ళిరి

* తప్పు సీతయు రాము డను అడవి మృగములను జూచెను
ఒప్పు సీతయు రాము డును అడవి మృగము లను జూచిరి

1 కర్తలు పెక్కు లున్నచో క్రియ బహు వచనమునందే యుండును

ఈ క్రింది వాక్యములను జాగ్రత్తగ గమనించునది

తప్పు రాము డు తానును సీతయు అడవులకు వెళ్ళిరి
ఒప్పు రాము డు తానును సీతయు అడవులకు వెళ్లెను

తప్పు ధర్మజు డు తానును భీము డును ద్రౌపదియు సంభా షించుచుండిరి

ఒప్పు ధర్మజు డు తానును భీము డును ద్రౌపదియు సంభా షించుచుండెను

2 ఏకవచన కర్త లనేకము లున్నను తాను శబ్దమున్నచో క్రియ ఏకవచనమున నుండవలయును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనింపు డు

తప్పు గుఱ్ఱములు రథము సారథులు వచ్చెను
ఒప్పు గుఱ్ఱములు రథములు సారథులు వచ్చిరి

తప్పు సారథులు గుఱ్ఱములు రథములు వచ్చిరి
ఒప్పు సారథులు గుఱ్ఱములు రథములు వచ్చెను

* 3 వాక్యమున బెక్కు కర్తృపదము లున్నప్పుడు తుది కర్తృపదము ననుసరించి క్రియ యుండవలయును

తప్పు ఏను గు నడచెను గుఱ్ఱము
ఒప్పు ఏనుగు గుఱ్ఱము నడచెను

తప్పు రాము డు వచ్చిరి రంగ డు
ఒప్పు రాము డు రంగ డు వచ్చిరి

* 4 కర్తలమధ్య క్రియ నుపయోగింపరాదు

తప్పు నీవును నేనును రాము డును వచ్చిరి
ఒప్పు నీవును నేనును రాము డును వచ్చితిమి

తప్పు రంగ డు నీవు గోవిందు డు పోయిరి
ఒప్పు రంగ డు నీవు గోవిందుడు పోతిరి

* 5 వాక్యమున ప్రథమ మధ్యమోత్తమ పురుష కర్త లున్నపుడు ప్రథమపురుష కర్తకంటె మధ్యమపురుషకర్తయు మధ్యమ పురుష కర్తకంటె ఉత్తమ పురుష కర్తయు బలీయంబులుగా నుండును

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు
కృష్ణు డు యిట్టివా డు	కృష్ణు డిట్టివా డు
రాము డు యెచటికి వచ్చెను	రాము డెచటికి వచ్చెను
నీవు యెందుకు వచ్చితివి ?	నీ వెందులకు వచ్చితివి

* 6 ఉ కారసంధి నిత్యము ఉ కార సంధి జఱుగవలయు చోట "య్" అను దానిని ఆగమము చేసి సంధి జఱుగని యట్లు వ్రాయుట పెద్ద తప్పు

ఈ క్రిందివానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు	ఒప్పు
నీవు ఏల నడిగినావు	నీ వేల యడిగినావు
రాము డిపుడునెచటనున్నా డు	రాముడి పుడెచట నున్నా డు
రాము డు వచ్చె యిపుడు	రాముఁడు వచ్చె నిపుడు
రామ ము చూచుచు యేగెను	రాముడుచూచుచు నేగెను
వా డు రాగా యామెపోయెను	వా డురాగా నామెపోయెను

* 7 ఏల ఇపుడు మొదలగు కళలపై ద్రుతము నుంచుట సరి గాదు వచ్చె చూచుచు లోనగు ద్రుతాంత శబ్దములపై య్ అను ఆగమ ముండరాదు

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు కృష్ణు డు దొంగిల యశోద వెన్నను రోల గట్టెను
ఒప్పు కృష్ణు డు వెన్నను దొంగిల యశోద రోల గట్టెను
తప్పు రాము డు సీత నపహరించెను ద్రోహి
ఒప్పు ద్రోహి రావణు డు సీత నపహరించెను

* 8 వాక్యమున అన్వయ సంబంధముగల పదములుచేరి యుండ వలయును వాని నడుమ సంబంధము లేని పదములు వాడ రాదు (ఆకాంక్ష)

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనించునది

తప్పు దేవదత్తు డు నీటిచే గాల్చుచున్నాఁడు
ఒప్పు దేవదత్తు డు అగ్నిచే గాల్చుచున్నా డు
తప్పు రాము డు అగ్నిచే తడుపుచున్నా డు
ఒప్పు రాము డు నీటిచే తడుపుచున్నా డు

8 వాక్యమున పదార్థములకు పరస్పర సంబంధము చెడ నీయ రాదు (యోగ్యత)

ఈ క్రింది వానిని జాగ్రత్తగ గమనింపు డు

తప్పు బాగుగా చదివిరి
ఒప్పు విద్యార్థులు బాగుగా చదివిరి
తప్పు గోలొ్కండ పోయిరి
ఒప్పు రామ లక్ష్మణులు గోలొ్కండ పోయిరి

10 వాక్యమున ఆకాంక్షకు భంగము కలుగరాదు

ఏ పదము లేనిచో మఱియొక పదమునకు అన్వయ జ్ఞానము కలుగదో అట్టి పదముతో మఱియొక పదమునకు గల యపేక్షా సంబంధమే ఆకాంక్ష

ప రా మ ర్శ

ఈ క్రింది వాక్యముల యందలి దోషములను పరిహరించు ది

1 రామకృష్ణులు గుహకులవాసము చేసి విద్య నభ్యసించెను
2 రాము డు లక్ష్మణు గోవిందు డును రంగ డును బడి పోయిరి
3 ఏనుగులు గుఱ్ఱములు సారథులు వచ్చెను
4 సారథులు ఏనుగులు గుఱ్ఱములు వచ్చిరి
5 నేను నీవు చదివితిరి రంగడు
6 నీవు నేను వచ్చుచుండిరి
7 నీవు వా డు వచ్చిరి
8 నీవు వచ్చుచు యూగితిచేల ?
9 రాము డు నీటిచే తడుపుచున్నా డు
0 పార్వతీ పరమేశ్వరులు ప్రత్యక్షమై వరములు ఇచ్చు)

72242